


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 65 | గురువారం 05 - 03 -2026 | పేజీలు : 12 | వెల-3


## అమెరికాలోని మోంటానా వర్సిటీలో గాంధీ ప్రతిమ ఆవిష్కరణ






# 4 దశల్లో ఆరోగ్యశాఖ కార్యక్రమాలు

- కూటమి వచ్చాకనే పెట్టుబడుల రాక
- ఉద్యోగాలు, మౌలిక సదుపాయాల కల్పన
- విద్యాశాఖలో ఐటితో పాటు ఎఐ వినియోగం
- మధ్య తరగతి, పేదవారికి
- యూనివర్సల్ హెల్త్ స్కీమ్
- పేదల వైద్యం కోసం ఒక్కొక్కరికి
- 20లక్షల వరకు ఖర్చు
- పిపిపి మోడల్‌లో కాలేజీల నిర్మాణం
- ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రులు
- చిన్న పరిశ్రమలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం
- 20లక్షల ఉద్యోగాల
- కల్పన హామీ దిశగా ప్రణాళిక
- 30,500కు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం
- ఇప్పటివరకూ 6,28,327మందికి ఉద్యోగాలు
- టూరిజం అభివృద్ధితో ఉద్యోగాల కల్పనకు కృషి
- రూ.9,03,562 కోట్ల పెట్టుబడులు వచ్చాయి
- ఇప్పటికే 72 ప్రాజెక్టులకు శంకుస్థాపన
- విశాఖలో ఐటి కంపెనీలు
- స్థాపన జరుగుతున్నాయి
- అసెంబ్లీలో పలు అంశాలపై
- సుదీర్ఘంగా మాట్లాడిన చంద్రబాబు

2లో

# ఫ్యాక్షన్ రాజకీయాలకు అడ్డుకట్ట వేయాలన్నదే లక్ష్యం

### పబ్లిక్ సర్వీసు నియామకాల బిల్లు సవరణపై లోకేశ్



2లో

ఫ్యాక్షన్ రాజకీయాలకు అడ్డుకట్ట వేయాలన్నదే తమ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. ఫ్యాక్షన్‌కు అడ్డుకట్ట వేసి బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు చర్యలు చేపట్టామని స్పష్టం చేశారు. అసెంబ్లీలో ఏపీ పబ్లిక్ సర్వీసు నియామకాల బిల్లు సవరణకు సంబంధించిన బిల్లును మంత్రి లోకేశ్ బుధవారం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2025 సెప్టెంబర్ 27వ తేదీన అసెంబ్లీలో ఈ బిల్లు ఆమోదించి శాసనమండలికి పంపించామని ప్రస్తావించారు. అక్కడ బిల్లు ప్రవేశపెట్టలేదని... వంద రోజులు దాటడంతో మళ్లీ బిల్లు అసెంబ్లీకి వచ్చిందని చెప్పుకొచ్చారు. 1996లో చంద్రబాబు సీఎం అయ్యాక ఫ్యాక్షన్ రాజకీయాలపై యుద్ధం ప్రకటించారని గుర్తుచేశారు. 2004 తర్వాత దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 164మంది తెలుగుదేశం కార్యకర్తలను దారుణంగా చంపేశారని మంత్రి నారా లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తలను పరామర్శించి వెళ్లే లోపే మరో హత్య జరిగిన పరిస్థితి ఉండేదని తెలిపారు.

# శ్రీలంక తీరంలో ఇరాన్ యుద్ధనౌకపై దాడి...?



101 మంది గల్లంతు...?

- శ్రీలంక తీరంలో మునిగిపోయిన
- ఇరాన్ నేవీ ఫ్రిగేట్ 'ఐరిస్ డెనా'
- వెంటనే స్పందించి 30 మందిని
- రక్షించిన శ్రీలంక నావికాదళం
- జలాంతర్గామి దాడి వల్లే నౌక
- మునిగిందని అనుమానాలు
- 101 మంది సిబ్బంది ఆచూకీ
- గల్లంతైందన్న వార్తలపై గందరగోళం

2లో

# హోంమంత్రి అమిత్ షాతో సిఎం రేవంత్ భేటీ



- ఇటీవల నక్సల్స్
- లొంగుబాటు తదితర
- విషయాల ప్రస్తావన
- సిఎంను, డిజిపి
- బృందాన్ని
- అభినందించిన
- అమిత్ షా

2లో

# రాహుల్ గాంధీకి మంద కృష్ణ మాదిగ లేఖ



- మాదిగ సామాజిక వర్గాన్ని కాంగ్రెస్
- అణచివేస్తోందన్న మంద కృష్ణ
- మాదిగలకు రాజ్యసభ సీటు
- కేటాయించాలని డిమాండ్
- సీడబ్ల్యూసీలో ఒక్క మాదిగ కూడా లేరని విమర్శ

2లో

# చిత్తూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం



- పలమనేరు వద్ద లారీని
- ఢీకొన్న కారు
- అక్కడికక్కడే ప్రాణాలు
- కోల్పోయిన ఐదుగురు
- మృతుల్లో ముగ్గురు
- మహిళలు
- మృతులు కర్ణాటకకు
- చెందిన వారిగా గుర్తింపు

2లో

చిత్తూరు జిల్లా పలమనేరు సమీపంలో ఈ ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. జాతీయ రహదారిపై అతివేగంగా వెళ్తున్న కారు, ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి బలంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ భీకర సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతులలో ఇద్దరు పురుషులు, ముగ్గురు మహిళలు ఉన్నట్లు పోలీసులు ధ్రువీకరించారు.

## అమెరికా వద్ద క్షిపణి నిల్వలు

# తగ్గిపోతున్నాయా?

- దాడులు మరో 10 రోజులు కొనసాగితే
- కీలక క్షిపణుల నిల్వలు
- తగ్గిపోవచ్చని హెచ్చరిక
- ఇంటర్ సెప్టర్ క్షిపణులు, గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ల నిల్వలు
- గణనీయంగా తగ్గినట్లు వెల్లడి
- ఆయుధ సంపత్తిని తిరిగి పెంచుకునేందుకు
- అధిక ఖర్చులు భరించాల్సి ఉంటుందన్న నివేదిక

2లో



అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం రోజురోజుకూ ముదురుతోంది. యుద్ధం కొనసాగుతున్న ఈ పరిస్థితుల్లో పెంటగాన్ నుంచి వచ్చిన హెచ్చరిక చర్చనీయాంశంగా మారింది. అమెరికా వద్ద రోజురోజుకూ క్షిపణి నిల్వలు తగ్గిపోతున్నట్లు పెంటగాన్ నివేదిక లీక్ అయింది. మరో 10 రోజులు ఇలాగే దాడులు కొనసాగిస్తే కీలకమైన క్షిపణుల నిల్వలు తగ్గిపోవచ్చని ఈ నివేదిక హెచ్చరించింది. ముఖ్యంగా ఇంటర్ సెప్టర్ క్షిపణులు, గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ల నిల్వలు గణనీయంగా తగ్గినట్లు తెలుస్తోంది. ఇరాన్ డ్రోన్లు, క్షిపణులను ఎదుర్కోవడంలో ప్రస్తుతం ఇవి కీలక పాత్రను పోషిస్తున్నాయి. ఈ క్రమంలో పది రోజులు దాడులు కొనసాగితే పూర్తిగా తగ్గిపోయే ప్రమాదం ఉందని నివేదికలు చెబుతున్నాయి.ఆయుధ, క్షిపణి సంపత్తిని తిరిగి పెంచుకునేందుకు అధిక ఖర్చులు భరించాల్సి ఉంటుందని ఈ నివేదిక పేర్కొంది. కీలకమైన ఆయుధాల కొరత వల్ల ఇరాన్ దాడులను తిప్పికొట్టడం అసాధ్యంగా మారే అవకాశం ఉందని హెచ్చరించింది. గత కొన్నేళ్లుగా మిత్రదేశాలైన ఇజ్రాయెల్,

## చక్రం తిప్పిన రెవెన్యూ అధికారి

# రూ.10కోట్ల స్థలం హాంఫట్



- కుమ్మక్కైన అధికారులు, నాయకులు?
- మండిగిరి సర్వే నంబర్ 630లో ప్రభుత్వ భూమి స్వాహా

ఆదోనిలో భూబకాసురుల ఆకలి మాత్రం తీరడం లేదు. రాజకీయ నాయకులు, కొందరు అవినీతి అధికారులు కుమ్మక్కై రూ.10కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని పంచుకున్నారు. మండిగిరి గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 630లో సాగుతున్న ఈ అక్రమ దందా ఇప్పుడు పట్టణంలో హాట్ టాపిక్‌గా మారింది.





2లో

## విశాఖ, అరకు ప్రజాప్రతినిధుల కుటుంబాలతో లోకేశ్ ఆత్మీయ సమ్మేళనం...



- ఉండవల్లి నివాసంలో ఉల్లాసంగా సాగిన
- విందు కార్యక్రమంఅతిథులకు స్వయంగా
- వడ్డించిన మంత్రి నారా లోకేశ్
- విశాఖకు గూగుల్ తెచ్చినందుకు
- వినూత్నంగా అభినందనలు
- నేతలకు గ్రీవెన్స్ రిపోర్టులు..
- మహిళలకు పట్టుచీరల బహుకరణ

2లో

నంది పత్రిక

గురువారం 05 - 03 -2026

# అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలి -సిపిఐ





**నంద్యాల ప్రతినిధి. మార్చి 04 . (నంది పత్రిక ):**జిల్లాలో ప్రతి పేదవాడికి పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని భవిష్యత్తులో చేపట్టబోయే ప్రజా పోరాటాల బలోపేతం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా నంద్యాల పట్టణంలో బుధవారం నిధుల సేకరణ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్ నేతృత్వంలో పార్టీ శ్రేణులు పట్టణంలో నాలుగు దళాలుగా విడిపోయి వర్తక, వ్యాపార సంస్థల నుండి, ప్రజల నుండి విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జి. నాగరాముడు, సీపీఐ జిల్లా నాయకులు మురళీధర్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు జి. లక్ష్మీదేవి, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి. శ్రీనివాసులు, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి భూమని శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి. హరినాథ్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి బి. సుశీలమ్మ, పట్టణ అధ్యక్షురాలు పద్మావతి, మహిళా నాయకురాలు సరోజమ్మ, రమీజాబి, నర్సమ్మ తదితరులు పాల్గొని నిధుల సేకరణను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ భారతదేశ చరిత్రపుటల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించిన "సైద్ధాంతిక పోరాట పటిమ గలిగిన" ఏకైక రాజకీయపార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ). 1925-2026 వరకు 101 ఏళ్ల ఉద్యమ ప్రస్థానంలో దేశంలో అనేక ముళ్లదారులను దాటుకుని, ఎర్రపూల వనాలను ఆవిష్కరించిందని .బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి, బానిసత్వాలకు వ్యతిరేకంగా భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం సంగ్రామం నడిపింది భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జమిందారీ, జాగీర్దారీ సంస్థానాలను: రజాకార్ల దురాగతాలను దునుమాడిందని స్వాతంత్ర్యానంతరం పార్లమెంటులో పధాన ప్రతిపక్ష పాత్ర పోషించిన సిపిఐ నాటి నుండి నేటి వరకు అధికారం ఉన్నా. లేకున్నా నిరంతరం ప్రజల పక్షాన నిలిచిందని . దేశ ప్రజల సామాజిక, రాజకీయ, ఆర్థిక హక్కుల కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం దేశవ్యాపితంగా మహత్తర ఉద్యమాలు నడిపింది. కాన్పూర్, మీరట్, పెషావర్ తదితర కుట్ర కేసులు పెట్టి నాయకులను జైళ్ళల్లో నిర్బంధించినప్పటికీ వెరువక ఎర్రబావుటా రెపరెపలాడించింది. వెట్టిచాకిరీ విముక్తికొరకు, కార్మికులు, కర్షకులను దోపిడీ నుండి విముక్తిచేయడానికి రాజీలేని పోరాటాలు సి.పి.ఐ నిర్వహించింది. ఈ శతాబ్దకాలంలో అనేక పోరాటాలు, ఎన్నో త్యాగాలు ఎంతో మంది అమరవీరుల రక్త తర్పణతో ఎన్నెన్నో విజయాలు సాధించి భారతదేశ రాజకీయ చరిత్రలో సి.పి.ఐ తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకుందని అన్నారు. ఈ వందేళ్ల ఉద్యమ కాలంలో ఎన్నో ఆటుపోట్లు ఎదురైనప్పటికీ ఆదరక, బెదరక ముందుకు సాగింది భారత కమ్యూనిస్టు పార్టీ, భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, నిజాం నిరంకుశ పాలనను అంతమొందించడానికి మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిపింది. 3.500 మంది ఉమ్మడి ఆంధ్ర ప్రాంత వీరుల ప్రాణ త్యాగాలతో 4000 గ్రామాలను విముక్తిగావించి, 10 లక్షల ఎకరాల భూమిని పంచిన ఘనచరిత్ర భారత కమ్యూనిస్టుపార్టీది. కేరళలో పున్నప్రవాయిలార్, బెంగాల్లో తెభాగా లాంటి వీరోచిత పోరాటాలు నెరపిందని ఫలితంగానే పాలకులు అనేక సంస్కరణలను చేపట్టారని రైల్వేలు, బ్యాంకుల జాతీయాకరణ, రాజభరణాల రద్దు. భూసంస్కరణల అమలు. గరీభీహఠావో.

ప్రభుత్వరంగ సంస్థల ఏర్పాటు కోసం. 18 సంవత్సరాలకు ఓటు హక్కు కోసం ప్రభుత్వాలపై ఒత్తిడితెచ్చి సాధించిన ఘనత తక్కుతుందనికార్మిక హక్కుల సాధన. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఎనలేని కృషిసల్పి. 'దున్నేవానిదే భూమి' అనే నినాదంతో సిపిఐ భూ పోరాటాలు చేపట్టి లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంపిణీ చేసిందని యు.పి.ఎ-1 ప్రభుత్వంలో చారిత్రాత్మక సమాచార హక్కుచట్టం, ఉపాధి హామీ పథకం, అటవీహక్కుల చట్టం తీసుకురావడానికి సి.పి.ఐ విశేష కృషి చేసి. అటవీ హక్కుల చట్టం ద్వారా దేశంలో గిరిజన, బలహీన వర్గాలకు చెందిన 50 లక్షలకు పైగా కుటుంబాలు కోటి ఎకరాలభూమిపై హక్కు పొందేందుకు సి.పి.ఐ అండగా నిలిచిందని అన్నారు. నంద్యాల జిల్లాలో రైతాంగ సమస్యలు ప్రజా సమస్యలు. సాగునీటి త్రాగునీటి సమస్యలు. ప్రతి పేదవాడికి ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణం చేపడతామని ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుపెట్టే విధంగా పోరాటాలు నిర్వహించేందుకు దాతలు సహకరించాలని పై నాయకులు విజ్ఞప్తి చేశారు.

# జాతీయస్థాయి పారా బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన నంద్యాల జిల్లా క్రీడాకారుడు హిమ గణేష్

**హైదరాబాదులో జరగనున్న ఏడవ జాతీయస్థాయి పారా బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొననున్న గణేష్.**

**దివ్యాంగులను క్రీడలలో ప్రోత్సహిస్తాం: డాక్టర్ రవి కృష్ణ**



**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 4 ( నంది పత్రిక )** నంద్యాల జిల్లా బనగానపల్లె లో వెటర్నరీ అసిస్టెంట్ గా పనిచేస్తున్న దివ్యాంగ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు హిమ గణేష్ విజయనగరంలో జరిగిన రాష్ట్రస్థాయి పారా బ్యాడ్మింటన్ పోటీలలో నంద్యాల జిల్లా తరపున పాల్గొని విజేతగా నిలిచి, హైదరాబాదులో ఆరవ తేదీ నుండి జరగనున్న ఏడవ జాతీయస్థాయి పారా బ్యాడ్మింటన్ పోటీలలో రాష్ట్ర జట్టు తరపున పాల్గొనడానికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన అభినందన కార్యక్రమంలో నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, కార్యదర్శి ఎం.పి.వి. రమణయ్య హిమ గణేష్ ను శాలువా జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ గణేష్ జాతీయ స్థాయి పోటీలలో కూడా విజేతగా నిలిచి రాష్ట్రానికి, నంద్యాల జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. దివ్యాంగులు క్రీడలలో పాల్గొనాలని ఆసక్తి ఉన్నవారు పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ను సంప్రదించాలని కోరారు. క్రీడలలో దివ్యాంగులను ప్రోత్సహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పారా స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎంపీ వి రమణయ్య, కళారాధన కార్యనిర్వాహక కార్యదర్శి, సినీ, టీవీ నటులు ఎస్.ఆర్.ఎస్.ప్రసాద్, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, రిటైర్డ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అశోక్ కుమార్ యాదవ్, కళారాదన కార్యవర్గ సభ్యుడు శివరామిరెడ్డి, కార్యాలయ కార్యదర్శి ఆలా మధు పాల్గొన్నారు.

# క్రేన్ యజమాని, డ్రైవర్ అరెస్ట్

**రిమాండ్‌కు తరలింపు**

**జగదుర్తి రోడ్డు ప్రమాదం కేసులో పోలీసుల వేగవంతమైన చర్యలు**



**నందిపత్రిక -డోన్** డోన్ మండలం జగదుర్తి గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం కేసులో నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ముగ్గురి మరణానికి కారణమైన క్రేన్ డ్రైవర్‌తో పాటు, సరైన పత్రాలు లేకుండా వాహనాన్ని నడిపించిన యజమానిని కూడా అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. ఫిబ్రవరి 27న జగదుర్తి వద్ద రాంగ్ రూట్‌లో వచ్చిన క్రేన్(ఏపీ 31-ఏపీ -4338) కారును ఢీకొట్టిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో శాంత, ఆమె పిల్లలు భార్గవి, సిద్ధార్థ్ మరణించగా, ప్రమోద్ తీవ్రంగా గాయపడ్డారు. నంద్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డోన్ డీఎస్పీ పర్యవేక్షణలో డోన్ రూరల్ పోలీసులు కేసును లోతుగా దర్యాప్తు చేశారు. ప్రమాదానికి ప్రధాన కారకుడైన బళ్లారికి చెందిన క్రేన్ డ్రైవర్ ఎం. నాగరాజు (35) ను పోలీసులు అరెస్ట్ చేశారు. రాంగ్ రూట్‌లో నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్లే ఈ ఘోరం జరిగిందని నిర్ధారించారు. అదేవిధంగా, వాహనానికి సంబంధించి సరైన పత్రాలు లేనందున డోన్ పట్టణానికి చెందిన క్రేన్ యజమాని వడ్డె తెలుగు నాగరాజు (45) ను కూడా ఈ కేసులో ముద్దాయిగా చేర్చి అరెస్ట్ చేశారు. నిందితులపై సెక్షన్ 105 దీఛీ తో పాటు మోటార్ వాహనాల చట్టంలోని వివిధ నిబంధనల కింద ( సెక్షన్ 192, 196, 190(2), 177, 119, 184 ఎం .వి . యాక్ట్ ) కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితులను కోర్టులో హాజరుపరిచి, రిమాండ్‌కు తరలించినట్లు అధికారులు వెల్లడించారు.

# ఆత్మవిశ్వాసమే విజయానికి తొలి అడుగు ..





**చైతన్య స్కూల్ విద్యార్థులకు హితోపదేశం చేసిన...**

**కర్నూల్ అదనపు ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా**

**ఏకాగ్రత, పట్టుదలతో ముందుకు సాగండి.**

**విద్యార్థినుల భద్రత, ఆత్మరక్షణపై అవగాహన.**

**కర్నూలు నంది పత్రిక.....** అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాల సందర్భంగా కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు బుధవారం కర్నూలు పట్టణం , కప్పల్ నగర్ లోని చైతన్య స్కూల్ విద్యార్థినులకు భద్రత, ఆత్మరక్షణ పై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే ఆత్మవిశ్వాసం (ావశ్రీట జశీఅటఱఎవఅషవ) అత్యంత ముఖ్యమన్నారు. కాన్ఫిడెన్స్ లెవెల్ పెంచుకోవాలంటే నిరంతర సాధన అవసరమని, ఏకాగ్రతతో కృషి చేస్తే లక్ష్యాలను సులభంగా సాధించవచ్చున్నారు. మనసును దృఢంగా ఉంచుకుని, పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు తమపై నమ్మకం పెంచుకుంటూ ప్రతిరోజూ సాధన చేస్తే ఆత్మవిశ్వాసం మరింత పెరుగుతుందన్నారు. బాధ్యతగల పౌరులుగా ఎదగాలని, విద్యతో పాటు మంచి నైతిక విలువలను అలవర్చుకోవాలన్నారు. బాలికలు అన్ని రంగాల్లో రాణించగల సామర్థ్యం కలవారని, ధైర్యంగా ముందుకు సాగాలన్నారు. ఆత్మరక్షణ విద్య ప్రతి విద్యార్థిని తప్పనిసరిగా నేర్చుకోవాలని కరాటే మాస్టర్లు సూచించారు. ఒంటరిగా ఉన్నప్పుడు లేదా ఎక్కడికైనా వెళు _న్నప్పుడు ఆత్మరక్షణ పద్ధతులపై ప్రత్యక్ష ప్రదర్శన (డెమో) నిర్వహించిఆత్మరక్షణ నిమిత్తం పాటించాల్సిన ముఖ్యమైన టెక్నిక్స్ విద్యార్థులకు చూపించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్, కర్నూలు మహిళా పియస్ సిఐ రామయ్యనాయుడు, కర్నూలు టు టౌన్ సిఐ నాగరాజా రావు, టూ టౌన్ ఎస్సై శివాంజల్, చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ మంజుల, చైతన్య స్కూల్ ఎఓ పరమేశ్వర్ రెడ్డి, కరాటే మాస్టర్స్ శ్రీనివాసులు, ఫాతిమా, చైతన్య స్కూల్ ఉపాధ్యాయులు, 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎంపీ బస్తిపాటి నాగరాజు ను మర్యాద పూర్వకంగా కలిసిన నూతన డీ.ఈ.ఓ



**కర్నూలు నంది పత్రిక.....** ఎంపీ బస్తిపాటి నాగరాజు ను జిల్లా విద్యాశాఖ అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు.. నగరంలోని ఎంపీ కార్యాలయంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు...ఈ సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, ఉపాధ్యాయుల కొరత మరియు విద్యా నాణ్యతను మెరుగుపరచడం వంటి అంశాల పై ఎంపీ నాగరాజుతో జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ చర్చించారు...

# రీసర్వే పనులను చురుగ్గా చేపట్టాలి..!

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**కడప, బ్యూరో చీఫ్ మార్చి 4 : నంది పత్రిక** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న భూ రికార్డుల స్వచ్ఛీకరణ, రీ సర్వే పనులను.. జిల్లాలో ప్రణాళిక ప్రకారం చురుగ్గా చేపట్టాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర రాజధాని నుండి రాష్ట్ర రెవెన్యూ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సాయిప్రసాద్, రాష్ట్ర భూ పరిపాలనా శాఖ (సీసీఎల్ఏ) ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మితో కలిసి.. భూముల రీ సర్వే ప్రక్రియలో భాగంగా రెవెన్యూ క్లినిక్స్, పిజిఆర్ఎస్, మ్యుటేషన్స్ (ఉత్పరివర్తనలు), రీసర్వే, పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జేసీ లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు.

ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరితో పాటు.. జేసీ డా. నిధి మీనా హాజరయ్యారు. విసి ముగిసిన అనంతరం జిల్లాలోని అన్ని మండలాల రెవెన్యూ అధికారులతో విసి ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ ముఖ్య కార్యదర్శి వారి సూచనల మేరకు.. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న రీసర్వే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మ్యూటేషన్ లో భాగంగా సేల్, సబ్ డివిజన్, జాయింట్ ఎల్పిఎం తదితర వ్యక్తిగత వివరాలలో ఎటువంటి తప్పిదాలు లేకుండా పూర్తి చేసి పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. రీసర్వే కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సాంకేతిక సమస్యల పరిష్కారానికి ఎలాంటి ఆటంకాలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వివాదాలు లేని భూ రికార్డుల రూపకల్పన కోసమే ఈ రీసర్వే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక పరిజ్ఞానంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. అలాగే.. భూ సమస్యలపై పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్స్ ద్వారా అందే అర్జీల పట్ల.. సదరు అర్జీ ప్రాథమిక పరిశీలన దశలో ఉన్నట్టు సమాచారం అర్జీదారులకు అందించడం బాధ్యతగా చేపట్టాలన్నారు. ఈ విసి కార్యక్రమంలో కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి ల్యాండ్ సర్వే శాఖ ఈడి శాంతరాజు, సంబందిత సెక్షన్ సూపరింటెండెంట్లు, రెవెన్యూ అధికారులు సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జమ్మి నగర్ తండాలో ఘనంగా హోలీ వేడుకలు

**వెలుగోడు, మార్చి 04 (నంది పత్రిక):** వెలుగోడు మండల పరిధిలోని స్థానిక జమ్మి నగర్ తండాలో హోలీ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే తండా ప్రజలు పరస్పరం రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాలతో హోలీ సంబరాలు జరుపుకున్నారు. పిల్లలు, యువత, పెద్దలు అనే తేడా లేకుండా అందరూ కలసి సంప్రదాయబద్ధంగా హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. హోలీ సందర్భంగా ప్రత్యేక విందు ఏర్పాటు చేసి, తాండవాసులంతా కలసి భోజనం చేశారు. అనంతరం నృత్యాలు, ఆటపాటలతో తండా ప్రాంతం కళకళలాడింది. బంజారా సంప్రదాయ నృత్యాలతో ఉత్సవాలు మరింత వైభవంగా సాగాయి. ఈ కార్యక్రమంలో స్థానిక బంజారా నాయకులు కె. నాగేష్ నాయక్, బద్దె నాయక్, దేశ్వాత్ నాగరాజు నాయక్, స్వామి నాయక్, కొడవత్ రామునాయక్, కుశ నాయక్, లలిత్ నాయక్, శంకర్ నాయక్, సచిన్ నాయక్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పండుగ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని, ఇటువంటి వేడుకలు సమాజంలో స్నేహభావాన్ని పెంపొందిస్తున్నాయని పేర్కొన్నారు.

# ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం




**కర్నూలు నంది పత్రిక.....** ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా కర్నూలులోని జిల్లా సత్వర చికిత్స కేంద్రం ఓపీ నెం.43 మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గిరిజన బాలికల రెసిడెన్షియల్ హై స్కూల్ లలో వినికిడి లోపం ఉన్న పిల్లలు మరియు వారి తల్లిదండ్రుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని జిల్లా రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం మరియు అసంక్రమిత వ్యాధుల కార్యనిర్వహణ అధికారి డాక్టర్ ఎన్. మహేశ్వర ప్రసాద్ బుధవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిమితికి మించిన శబ్దాలు, ధ్వనులు వినడం వల్ల వినికిడి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు.మన నిత్యజీవన విధానంలో వినికిడి జ్ఞానం ద్వారా మనం మాట్లాడటం, నేర్చుకోవడం, వినడం, ఆలోచనలు ఇతరులతో పంచుకోవడం, ప్రమాదాలను ముందుగానే గుర్తించడం వంటి అనేక విషయాలు సాధ్యమవుతాయని అన్నారు. అందువల్ల మన జ్ఞానేంద్రియాల్లో ముఖ్యమైన చెవి ఆరోగ్యం మరియు దాని పనితీరును కాపాడుకోవడం ఎంతో అవసరమని సూచించారు.

నేటి సమాజంలో పరిమితికి మించిన శబ్దాలకు ప్రజలు అలవాటు పడుతున్నారని, హెడ్‌సెట్స్, ఇయర్ బడ్స్, డీజే సౌండ్స్ మరియు శృతి మించిన ధ్వనుల కారణంగా వినికిడి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని తెలిపారు. శబ్ద స్థాయి 80 డెసిబెల్స్ ను మించకుండా ఉండటం చెవికి సురక్షితమని చెప్పారు.తరచూ "మరోసారి చెప్పండి" అని అడగడం, గొంతు పెంచి మాట్లాడడం, ఫోన్ వాడిన తర్వాత చెవిలో మోగుతున్నట్లు అనిపించడం, టీవీ లేదా మొబైల్ వాల్యూమ్‌ను ఎక్కువగా పెంచడం వంటి లక్షణాలు వినికిడి సమస్యలకు సంకేతాలని పేర్కొన్నారు.అసంక్రమిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమాల్లో భాగమైన ప్రపంచ వినికిడి దినోత్సవం ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందించి, శబ్ద కాలుష్య నియంత్రణలో భాగస్వాములు కావాలని కోరారు. ముఖ్యంగా పిల్లల విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకోవాలని, వినికిడి లోపం వల్ల నేర్చుకోవడం మరియు మాట్లాడే సామర్థ్యంపై ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా సత్వర చికిత్సకేంద్రం శిశువైద్యురాలు డాక్టర్ సృజన మాట్లాడుతూ ప్రపంచ వినికిడి దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. వినికిడి లోపానికి కారణాలు, నివారణ చర్యలు, ఆడియాలజిస్ట్ పాత్ర, వినికిడి లోపాన్ని తొలిదశలో గుర్తించి సమయానికి చికిత్స పొందడం ఎంత ముఖ్యమో వివరించారు. అదేవిధంగా వినికిడి లోపం ఉన్న పిల్లలకు కోక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్స ద్వారా కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.అలాగే వినికిడి లోపం ఉన్న పిల్లల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు భారత ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ప్రభుత్వ పథకాల గురించి తల్లిదండ్రులకు సమాచారం అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ డాక్టర్ జి. సుధాకర్, ఆర్‌కెఎస్‌కె కన్సల్టెంట్ డాక్టర్ మల్లికార్జున, జిల్లా సత్వర చికిత్స కేంద్రం మేనేజర్ ఇర్ఫాన్ షేక్, ఆడియాలజిస్ట్ రాజేశ్వరి మరియు జిల్లా సత్వర చికిత్స కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.




# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డిఇఐసి కేంద్రం ప్రారంభం..!!




**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 4 ( నంది పత్రిక )** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రి ప్రాంగణంలో డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకట రమణ తెలిపారు జిల్లాలో చిన్నారుల్లో జన్మతహ లోపాలు,శారీరక వైకల్యాలు,ఎదుగుదల లోపాలు,మానసిక సమస్యలు,వినికిడిమాట లోపాలు వంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించడమే లక్ష్యంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా అధికారి పేర్కొన్నారు.ఈ ఐజు×జ కేంద్రంలో 0 నుంచి 18 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు,అవసరమైన చికిత్సలు,ఫిజియోథెరపీ,స్పీచ్ థెరపీ,కౌన్సెలింగ్ వంటి సేవలు అందించ నున్నట్లు అధికారులు తెలిపారు.ప్రత్యేక నిపుణుల బృందం ద్వారా పిల్లల ఆరోగ్య పరిస్థితిని సమగ్రంగా పరిశీలించి,అవసరమైన చికిత్సా ప్రణాళిక రూపొందించనున్నామని తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు,పాఠశాలలు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా గుర్తించిన పిల్లలను ఈ ఐజు×జ కేంద్రానికి రిఫర్ చేసి మెరుగైన వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు.ఈ కేంద్రం ద్వారా పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని జిల్లా వైద్య శాఖ అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ఇది ఒక కీలక ముందడుగని,తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకట రమణ విజ్ఞప్తి చేశారు.




# వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలి

## టీనేజ్ ప్రెగ్నెన్సీ లను అరికట్టాలి
## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, నంది పత్రిక.....**వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి వైద్య అధికారులను ఆదేశించారు. బుధవారం కృష్ణగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.. అనంతరం బాల్య వివాహాల నిర్మూలన, టీనేజ్ ప్రెగ్నెన్సీ అరికట్టడం పై అంగన్వాడీ సిబ్బందితో, ఆశా వర్కర్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వైద్యాధికారులు నిర్వహిస్తున్న రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ డెంగ్యూ, మలేరియా లాంటి సీజనల్ వ్యాధులు ఈ మండలం లో ఎక్కువగా నమోదు అవుతున్నందున ఈ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.. ప్రతి శు క్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్ సి డి సర్వేలో ప్రతి ఒక్కరికి స్క్రీనింగ్ చేయాలని, తద్వారా గుర్తించిన సస్పెక్టెడ్ కేసులకు ట్రీట్మెంట్ ఇవ్వాలన్నారు. ఈ పిహెచ్సి లో ప్రసవ శాతం తక్కువగా ఉందని, ప్రసవాలను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా మండలంలో టీనేజ్ ప్రెగ్నెన్సీ లు ఎక్కువగా జరుగుతున్నాయని, వీటిని అరికట్టేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు.. ఇందుకు మూల కారణం బాల్య వివాహాలని, వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కర్నూలు, పత్తికొండ, ఆదోని ఆర్డీఓలు, డిఎమ్హెచ్ఓ, ఐసిడిఎస్ పిడి లను ఆదేశించారు. ముమ్మరంగా అవగాహన సదస్సులను నిర్వహించి ప్రజలకు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాల మీద అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు సంబంధించి షెడ్యూల్ తయారు చేయాలని కలెక్టర్ కర్నూలు, ఆదోని, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు. 8, 9, 10 వ తరగతులు చదువుతున్న విద్యార్థులకు బాల్యవివాహాలు మరియు టీనేజ్ గర్భధారణల వల్ల కలిగే అనర్థాలను అర్థమయ్యే విధంగా వివరించాలన్నారు. ఆర్డీఓ లు పిహెచ్సిలు, అంగన్వాడీ కేంద్రాలను, వసతి గృహాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలన్నారు. టీనేజ్ గర్భధారణలకు పేదరికం, నిరక్షరాస్యత, గ్రామీణ ప్రాంతాల్లో సరైన సదుపాయాల లోపం, జీవన నైపుణ్యాలు (స్కిల్స్) లేకపోవడం వంటి అనేక సామాజిక-ఆర్థిక కారణాలు ప్రధానంగా ఉన్నాయని గ్రౌండ్ లెవెల్ నివేదికలు సూచిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేసి టీనేజ్ ప్రెగ్నెన్సీ లను అరికట్టేందుకు కృషి చేయాలన్నారు.అనంతరం గ్రామాల్లో ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, రెవెన్యూ అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. గత నెలలో ఎన్ని బాల్య వివాహాలు ఆపారని కలెక్టర్ ఐసిడిఎస్ అధికారులను ఆరా తీశారు. క్షేత్ర స్థాయిలో ఏ పరిస్థితుల్లో బాల్య వివాహాలు జరుగుతున్నాయి, వాటిని ఏ నిర్మూలించడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలని యాక్షన్ ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ ఐసీడీఎస్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.భాస్కర్ రాజు, పత్తికొండ ఇంచార్జి ఆర్డీఓ కొండయ్య, విసి ద్వారా ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, ఐసిడిఎస్ పిడి విజయ తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయండి




**కర్నూలు నంది పత్రిక.....** మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నగర సమితి ఆధ్వర్యంలో జరిగే ర్యాలీని జయప్రదం చేయాలని సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ఏపీ మహిళా సమాఖ్య నగర కార్యదర్శి వి భారతి లు పిలుపునిచ్చారు.బుధవారం నాడు సిఆర్ భవన్ లో ఏపీ మహిళా సమాఖ్య నగర ముఖ్య నాయకురాల సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామకృష్ణారెడ్డి భారతీ లు మాట్లాడుతూ నేడు మహిళలు ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా భారతదేశంలో అనుభవిస్తున్న అనేక హక్కులు ఊరికినే రాలేదని ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకోవడం జరిగిందని వారు గుర్తు చేశారు మహిళలకు ఓటు హక్కు రాజకీయ ఆర్థిక సమానత్వం తో పాటు లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా మహిళలు అనేక ఉద్యమాలు చేసి సాధించుకోవడం జరిగిందని దానికి గుర్తింపుగానే మార్చి 8న ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుందని వారు తెలిపారు అయితే నేడు బిజెపి ప్రభుత్వం మను ధర్మ శాస్త్రాన్ని అనుసరిస్తూ మహిళల హక్కులను కాలరాసే విధంగా వ్యవహరిస్తుందని మహిళల పైన అత్యాచారాలు హత్యలు పెట్టరేకిపోతున్నాయని వీటికి వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలపై హింసకు వ్యతిరేకంగా, న్యాయమైన శాంతియుత సమాజం కోసం ఐక్యంగా పోరాడుతుందని ఈ పోరాటంలో ప్రతి ఒక్క మహిళ భాగస్వామి కావాలని వారి పిలుపునిచ్చారు మహిళా దినోత్సవ సందర్భంగా మార్చి 8వ తేదీన ఉదయం 9 గంటలకి కలెక్టర్ కార్యాలయం నుండి సిఆర్ భవన్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం సదస్సు నిర్వహించడం జరుగుతుందని కావున ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏపీ మహిళా సమాఖ్య నగరనాయకురాలు కోటమ్మ, వెంకటేశ్వరమ్మ, సులోచనమ్మ, ప్రభావతి పాల్గొన్నారు.

# రాయలసీమ యూనివర్సిటీ కాసులను కాజేస్తున్న రిజిస్ట్రార్ ను తొలగించాలి.





## కోట్లలో కాసులు కాజేసిన వైనం
## రిజిస్ట్రార్ తొలగించాలంటూ నినాదాలతో
## దద్దరిల్లిన పరిపాలన భవనం.
## దశల వారి ఆందోళన కార్యక్రమాల్లో
## భాగంగా పరిపాలన భవనం ముట్టడి
## రిజిస్ట్రార్ ను తొలగించకపోతే
## ఉద్యమాలు ఉధృతం చేస్తాం.
## ఏఐఎస్ఎఫ్, ఏఐఎస్ఎ,పిడిఎస్ యు,ఆర్
## పిఎస్ఎఫ్ సంఘాల నాయకుల డిమాండ్.

**కర్నూలు నంది పత్రిక.....**రాయలసీమ యూనివర్సిటీ కాసులను కాజేస్తున్న రిజిస్ట్రార్ ను తక్షణమే తొలగించి, యూనివర్సిటీని కాపాడాలని పీడీఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు కె.భాస్కర్, ఏఐఎస్ఎ రాష్ట్ర కార్యదర్శి ఎస్.నాగార్జున, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్, ఆర్పీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగరాజు లు డిమాండ్ చేశారు. బుధవారం ఏఐఎస్ఎఫ్,ఏఐఎస్ఎ పిడిఎస్ యు, ఆర్పీఎస్ఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో పరిపాలన భవనాన్ని ముట్టడించి, రిజిస్టర్ ను తొలగించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ యూనివర్సిటీ తరచూ అవినీతి అక్రమాలకు అధికారులు అడ్డాగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనివర్సిటీ అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కేటాయించిన నిధులను పూర్తిగా సొంత ఖాతాల్లోకి మళ్లించుకుని విద్యార్థులను, ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని ఆరోపించారు. యూనివర్సిటీ పరిధిలో ఉండే ఫీజులను పెంచి, వసూలు చేసి వాటిని సొమ్ము చేసుకుంటున్నారని అసహనం వ్యక్తం చేశారు. టెండర్ల కేటాయింపులో రిజిస్ట్రార్ అన్నీ తానై నడిపించి, అనుకూలంగా ఉన్నవారికి, కాసులు ముట్ట చెప్పిన వారికే కాంట్రాక్టులు ఇస్తున్నారని దుయ్యబట్టారు. కమిటీలు అన్నీ కూడా రిజిస్ట్రార్ సిఫారసు చేసే వ్యక్తులే, కమిటీ సభ్యులుగా ఉంటున్నారని, కీలక విషయాల్లో వారికి అనుకూలంగా వ్యవహరించాలని ఒత్తిడి చేయడం జరుగుతుందని అన్నారు. రిజిస్ట్రార్ వ్యవహారంపై వీసీకి పలుమార్లు ఫిర్యాదు చేసిన ఏమాత్రం కూడా పట్టించుకోవడంలేదని, గతంలో కాన్వకేషన్ నిర్వహణ కారణంగా కొనసాగిస్తున్నామని, కాన్వకేషన్ అనంతరమే నూతన రిజిస్ట్రార్ ను నియమిస్తామని హామీ ఇచ్చి, నేటికీ కూడా ప్రస్తుత రిజిస్ట్రార్ నే కొనసాగించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రస్తుత రిజిస్ట్రార్ బాధ్యతలు చేపట్టిన అప్పటినుండి కూడా నిత్యం వివాదాలకు కేంద్ర బిందువుగా ఉంటున్నారని అన్నారు.ఈ వ్యవహారమంతా తీసుకెళ్లిన, చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ఉన్నత విద్యా మండలి, మరియు వీసీ స్పందించి తక్షణమే రిజిస్ట్రార్ ను తొలగించాలని, లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, అనేక ప్రత్యక్ష ఉద్యమాలకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు రమణ, ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ నాయకులు హరీష్, రాజు,ఈశ్వర్, ఏఐఎస్ఏ నాయకులు రాము,ఆర్పిఎస్ఎఫ్ నాయకులు బాలాజీ, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.



# కర్నూలులో డిఐజీ కోయ ప్రవీణ్

## ని (క్యాంప్ ఆఫీస్) నందు మర్యాదపూర్వకంగా కలిసిన
## గుడిసె ఆది కృష్ణమ్మ

**కర్నూలు నంది పత్రిక....** కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు.
జిల్లాలో శాంతి భద్రతల పరిస్థితులు, ప్రజలకు సంబంధించిన సమస్యలు మరియు పార్టీ కార్యక్రమాల సందర్భంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై ఆమె డిఐజీ తో చర్చించారు. ప్రజల భద్రతే ప్రథమ కర్తవ్యమని పేర్కొంటూ, పోలీస్ శాఖతో సమన్వయంగా పనిచేస్తామని తెలిపారు.



## శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాలలో మహిళల భద్రత వాక్‌థాన్



నంద్యాల ప్రతినిధి. మార్చి 04 . (నంది పత్రిక ):శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాలలో కళాశాల ప్రాంగణంలో "మహిళల భద్రత సురక్షిత రేపటి కోసం అవగాహన నడక" అనే థీమ్‌తో ఘనంగా వాక్‌థాన్ కార్యక్రమం నిర్వహించారు. మహిళల భద్రత, ఆత్మరక్షణ మరియు సమాజంలో మహిళలకు గౌరవం కల్పించాల్సిన అవసరంపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తన ప్రసంగంలో మహిళలు ఆత్మరక్షణ విద్యను తప్పనిసరిగా నేర్చుకోవాలని, ధైర్యంగా ముందుకు సాగాలని, సమాజంలో ప్రతి ఒక్కరు మహిళల భద్రతకు బాధ్యత వహించాలని తెలిపారు.ఆత్మరక్షణ శిక్షణ మహిళలకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని ఆయన అన్నారు.మహిళా సాధికారత కమిటీ సమన్వయకర్త వి. నాగమణి కూడా కార్యక్రమానికి హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడటంలో ఆమె కీలక పాత్ర పోషించారు.వాక్‌థాన్‌లో విద్యార్థులు శక్తివంతమైన ప్లకార్డులు, నినాదాలతో అవగాహన కల్పించారు. మహిళల భద్రత గణాంకాల ప్రదర్శన, క్విక్ సెల్ఫ్ డిఫెన్స్ ఫ్లాష్ డెమో, వంటి కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. "నీ భద్రత నీ హక్కు", "మహిళలకు గౌరవం మానవత్వానికి గౌరవం", "బలమైన మహిళలు సురక్షిత ప్రపంచం" వంటి నినాదాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ప్రత్యేకంగా విద్యార్థినులు ప్రదర్శించిన కరాటే (ఆత్మరక్షణ) ప్రదర్శన కార్యక్రమానికి హైలైట్‌గా నిలిచింది. చైర్ మిస్ పి. స్వేత నాయకత్వంలో ఈ మహిళల భద్రత కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. విద్యార్థులకు కరాటే శిక్షణ అందిస్తూ, కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి ఈ ఈవెంట్‌ను ఘనవిజయంగా మార్చారు.ఈ వాక్‌థాన్ ద్వారా మహిళల భద్రతపై సమాజానికి బలమైన సందేశం అందించబడింది. కళాశాల మహిళా సాధికారతకు తన కట్టుబాటును మరోసారి నిరూపించింది.

## భారత - అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం పై ప్రధాని మోదీ సంతకం చేయొద్దని రాష్ట్ర పతికి విన్నపాలు

**సంతకాలు చేసి రిజిస్టర్ పోస్ట్ ద్వారా రాష్ట్రపతికి తెలియ జేసిన రైతులు.**

**సంయుక్త కిసాన్ మోర్చా - ఏపి కమిటీ.**

**బేతంచెర్ల లో సమావేశం నిర్వహించిన డోన్ మాజీ ఎంఎల్ఏ.కోట్ల సుజాతమ్మ.**



బేతంచెర్ల మార్చి 4 ( నంది పత్రిక ) మార్చి 9వ తేదీ సోమవారం డోన్ మండలం కొత్తబుర్జు గ్రామంలో నిర్వహించనున్న నూతన పట్టాదారుల పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేయనున్న సందర్భంగా,బేతంచర్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు,మండల స్థాయి టిడిపి నాయకులతో మరియు కార్యకర్తలతో డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ బుధవారం సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి మన నియోజక వర్గం వచ్చు చున్నందు వల్ల మనమందరమూ కలిసి ముఖ్యమంత్రికి స్వాగతం పలికి ఆ కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఈ సమావేశంలో సుజాతమ్మ పిలుపు నిచ్చారు.



## హనీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం



కర్నూలు నంది పత్రిక...... బుధవారం తాండ్రపాడు నందు పేద నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది అని హాని ఫౌండేషన్ చైర్మన్ హాని వర్షరెడ్డి తెలిపారు ఈ సందర్బంగా మాట్లాడుతూ సమాజం లో ఎంతో మంది పేదలకు సేవచేయడం ధన్యదా భావిస్తున్నాను అని ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయడానికి దాతలు సహకారం కూడా చాలా ప్రాముఖ్యం అంటూ సేవగుణం అందరూ అలవార్చుకోవాలని గుర్తు చేశారు అంతే కాకుండా పేద పిల్లలకు చిన్నపాటి సహాయం కూడాచేయడంజరిగిందన్నారు ఈ సమావేశంలో రాజు. మహేష్. మధు పాల్గొన్నారు.



## శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



శ్రీశైలం మార్చి 04(నంది పత్రిక) లోక కల్యాణం కోసం దేవస్థానం ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది.కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి.ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## నూతన స్వచ్ఛ రథం ను ప్రారంభించిన డోన్ ఎంఎల్ఏ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి.




బేతంచెర్ల మార్చి 4 ( నంది పత్రిక ) బేతంచర్ల పట్టణంలో ప్లాస్టిక్ వ్యర్థాల సమర్థ నిర్వహణకు కీలకమైన చర్య ప్రారంభమైంది. ప్రతి ఇంటి నుంచి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించేందుకు ఏర్పాటు చేసిన నూతన "స్వచ్ఛ రథం" వాహనాన్ని డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "తుక్కు ఇవ్వండి-- సరకులు తీసుకోండి" అనే నినాదంతో ఈ స్వచ్ఛ రథం ఇంటింటికీ వెళ్లి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరిస్తుంది. ప్రజలు తమ ఇంట్లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను అందిస్తే, వాటి బదులుగా నిత్యావసర సరుకులను, రథం సిబ్బంది అందజేస్తారు. సేకరించిన వ్యర్థాలను రీసైక్లింగ్‌కు పంపడం ద్వారా పర్యావరణ సంరక్షణకు ఈ కార్యక్రమం దోహదపడనుంది అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి కలిగే దుష్ప్రభావాలను తగ్గించాలంటే, ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవ హరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రజల చురుకైన భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలంటే వ్యర్థాల సరైన నిర్వహణ తప్పనిసరిగా అమలు చేయాలని ఎమ్మెల్యే తెలిపారు .ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో శుభ్రత మరింత మెరుగు పడటమే కాకుండా,పర్యావరణ పరిరక్షణకు కూడా గణనీయమైన తోడ్పాటు లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.




## విధుల్లో అలసత్వం తగదు

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**విధినిర్వహణలో క్రమశిక్షణ, బాధ్యత మరవద్దు**

కర్నూలు నంది పత్రిక...... ఉద్యోగులు విధుల్లో అలసత్వం ప్రదర్శించడం అస్సలు సహించబోమని, విధినిర్వహణలో క్రమశిక్షణ, బాధ్యతను విస్మరిస్తే కఠిన చర్యలు తప్పవని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన రామలింగేశ్వర్ నగర్ 115వ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనుమతి లేకుండా అడ్మిన్ సెలవు పెట్టడంపై కమిషనర్ అసహనం వ్యక్తం చేశారు. సచివాలయంలో హాజరు రిజిస్టర్, మూమెంట్ రిజిస్టర్, టీకాల నమోదు పత్రాలు, పింఛన్ల పంపిణీ రికార్డులను పరిశీలించారు. విధుల నిమిత్తం కార్యాలయం బయటకు వెళ్లే సమయంలో తప్పనిసరిగా మూమెంట్ రిజిస్టర్‌లో నమోదు చేసి, సంబంధిత వాట్సాప్ గ్రూపులో లొకేషన్‌తో పాటు ఫోటోలు అప్లోడ్ చేయాలని సూచించారు. విధుల్లో ఉన్న ప్రతి ఉద్యోగి క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. పింఛన్ల పంపిణీ పూర్తయ్యిన వెంటనే మిగిలిన నగదును ప్రభుత్వ ఖాతాకు జమ చేయాలని, వ్యక్తిగత ఖాతాల ద్వారా ఎలాంటి లావాదేవీలు చేయరాదని ఆదేశించారు.సచివాలయంలో పియూపి పనులు పూర్తి చేయించుకోవాలని, శాశ్వత భవనంలో బాత్రూంలు సహా అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలను సకాలంలో పూర్తి చేయాలని, ప్రతి సేవను నిర్దిష్ట గడువులోగా అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించి పరిష్కరించాలని, కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అధికారులు, సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేస్తేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని కమిషనర్ తెలిపారు.కార్యక్రమంలో అమినిటీస్ కార్యదర్శి బి.ఉదయ్ కుమార్, డబ్లూపిఓ కె.సుబ్రద, ఎఎన్ఎం షాహా, తదితరులు పాల్గొన్నారు.




## బిఎస్ఎన్ఎల్ మొబైల్ సేవలు మరియు ఎఫ్ టి టి హెచ్ సేవల లో అద్భుత ఆఫర్లు

కర్నూలు నంది పత్రిక.... టి20 ప్రపంచ కప్ జరుగుతున్న సందర్భంగా బిఎస్ఎన్ఎల్ స్పెషల్ ఆఫర్ కింద రూ 16 రీఛార్జ్ చేసుకునే వారికి అదనంగా 2 జిబి డేటా పెంచుతూ 4 జిబి డేటాను ఒక రోజుకు అందిస్తుంది. **బోనస్ ఆఫర్లు:** మార్చి నెలలో రీఛార్జ్ చేసుకునే వారికి బిఎస్ఎన్ఎల్ బోనస్ ఆఫర్లు ప్రకటించింది. వ్యాలిడిటీ బోనస్ ఆఫర్ కింద రూ 997 రీఛార్జి చేసుకునే వారికి అదనంగా 14 రోజులపాటు వ్యాలిడిటీ పెరుగుతుంది. మరియు డేటా బోనస్ ఆఫర్ కింద రూ 485 మరియు రూ 2399 రీఛార్జి చేసుకునే వారికి రోజుకు 2 జిబి నుండి 2.5 జిబి వరకు డేటా పెరుగుతుందని కర్నూలు ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ జి. రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఎఫ్ టి టి హెచ్ సేవలలో బిఎస్ఎన్ఎల్ స్పార్క్ ప్లాన్ కింద కేవలం రూ .399 లకే 50 ఎంబిపిఎస్ స్పీడుతో అపరిమితమైన ఇంటర్నెట్ (3300జిబి వరకు) , అపరిమితమైన కాలింగ్ అందిస్తుందని తెలిపారు. ఈ అవకాశాలను వినియోగదారులందరూ వినియోగించుకోవాలని పిజిఎం కర్నూలు జీ రమేష్ కోరారు.

## అక్షరాంధ్ర ద్వారా అక్షరాస్యులు కండి

**మార్చి 15 వ తేదీన నిర్వహించబోయే 'అక్షరాంధ్ర' ఫైనల్ పరీక్షకు పరీక్షా కేంద్రాలను త్వరితగతిన గుర్తించండి**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



కర్నూలు, నంది పత్రిక....అక్షరాంధ్ర ద్వారా అక్షరాస్యులు కావాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పిలుపునిచ్చారు. బుధవారం వయోజన విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'అక్షరాంధ్ర' కార్యక్రమంలో భాగంగా కృష్ణగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అక్షరాభ్యాస శిబిరాన్ని కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ బుధవారం నిర్వహించిన అక్షరాంధ్ర ప్రీ ఫైనల్ పరీక్షల్లో అభ్యాసకులు ఏ విధంగా రాశారని అడిగి తెలుసుకున్నారు. సాధన పుస్తకము ద్వారా అభ్యాసకులు రాసిన సమాధానాలను తెలుసుకుని, పరీక్షలు చాలా బాగా రాసారని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రీ ఫైనల్ పరీక్షల్లో వచ్చిన ఫలితాలను అన్నిటిని రేపు సాయంత్రానికి సమర్పించాలని కలెక్టర్ ఫోన్ ద్వారా డిడి అడల్ట్ ఎడ్యుకేషన్ ను ఆదేశించారు... మార్చి 15వ తేదీన నిర్వహించే ఫైనల్ పరీక్ష కూడా బాగా రాయాలని కలెక్టర్ అభ్యాసకులను కోరారు.అక్షరాంధ్ర' కార్యక్రమంలో రిజిస్టర్ అయిన అభ్యాసకులు అందరూ తప్పకుండా మార్చి 15వ తేదీ పరీక్షకు హాజరయ్యేలా చూడాలన్నారు. మార్చి 15 వ తేదీన నిర్వహించబోయే ఫైనల్ 'అక్షరాంధ్ర' పరీక్షకు ప్రతి గ్రామంలోని కమ్యూనిటీ హాల్, అంగన్‌వాడీ కేంద్రం లేదా పాఠశాలలను పరీక్షా కేంద్రాలుగా త్వరితగతిన గుర్తించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలోని కమ్యూనిటీ హాల్, అంగన్‌వాడీ కేంద్రం లేదా పాఠశాలలను పరీక్షా కేంద్రాలుగా గుర్తించి, ఇన్విజిలేటర్లుగా పాఠశాల ఉపాధ్యాయులను లేదా అంగన్‌వాడీ టీచర్లను నియమించాలని కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.భాస్కర్ రాజు, పత్తికొండ ఇంచార్జి ఆర్డీఓ కొండయ్య, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 50 వ సారి బి నెగిటివ్ రక్తదానం చేసిన రైతుబిడ్డ



నంద్యాల ప్రతినిధి. మార్చి 04 . (నంది పత్రిక ):గోవింద్ దీన్నే గ్రామానికి చెందిన కర్నాటి ప్రతాప్ రెడ్డి గత పది సంవత్సరముల నుంచి అత్యవసర సమయాలలో గర్భిణీలకు తల సేమియా పిల్లలకు ప్రమాదాలు జరిగినప్పుడు బ్లడ్ గ్రూప్ బి నెగటివ్ రక్తదానం చేసి 50 మంది ప్రాణాలను కాపాడడ. రైతు కుటుంబంలో జన్మించి తన పనులు తాను చేసుకుంటూ తనకు ఉన్న దాంట్లో పదిమందికి సహాయం చేయాలని ముఖ్య ఉద్దేశం అంతేకాకుండా కలగొట్ల గ్రామం నుంచి గోవింద్ నిన్నే గ్రామం వరకు ఇరువైపులా మొక్కలను నాటాడు. గ్రామంలోని లాక్ డౌన్ సమయంలో 50 మంది నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. అత్యవసర సమయాలలో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత. కర్నాటి ప్రతాప్ రెడ్డి ని మనమందరం ఆదర్శంగా తీసుకొని మన వంతుగా ఆపద సమయాలలో రక్తదానం చేయడానికి మీ వంతుగా ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలని కోరుకుంటున్నా. ఈ కార్యక్రమంలో మదర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బ్లడ్ మురళి మదర్ యూత్ అసోసియేషన్ సభ్యుడు హుస్సేన్ వలి పేర్కొన్నారు.

## పెండింగ్ ఉన్న 6000 కోట్ల పీజు రీయింబర్స్ మెంట్ ఏకకాలంలో వెంటనే విడుదల చేయండి.

**-జె. ఎ .సి రాష్ట అధ్యక్షులు హేమాద్రి యాదవ్.**

నంద్యాల ప్రతినిధి. మార్చి 04 . (నంది పత్రిక ):నంద్యాల లోని ఎపి స్టూడెంట్స్ జె. ఎ సి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు వేణు రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కు రాష్ట్ర అధ్యక్షులు హేమాద్రి యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ముక్తర్ భాషా హజరు అవ్వడం జరిగింది. ఈ సందర్బంగా రాష్ట్ర అధ్యక్షులు హేమాద్రి యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రం లో విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ లో ఉన్న దాదాపు 6000 కోట్లు ఫీజు రీయింబర్స్ మెంట్, ఏక కాలంలో వెంటనే విడుదల చేసి విద్యార్థులు సంక్షేమనికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలని డిమాండ్ చేసారు. అంతే కాకుండ విద్యార్థులు పరీక్ష లు, రాస్తున్న ఈ సమయంలో కూడా సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లలో విద్యార్థులు కు, సరైన సమయానికి వారికి భోజనాలు అందించని పరిస్థితి ఉందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్స్ లలో సరిపడా కుకింగ్ స్టాఫ్ మరియు హెల్పర్స్ పూరిస్తాయిలో లేదు అని వెంటనే ప్రభుత్వం ఈ పోస్ట్ లు భర్తీ చేయాలనీ డిమాండ్ చేసారు. ఉపాధ్యక్షులు ముక్తర్ బాషా మాట్లాడుతూ రాష్ట్రము లో అన్నీ యూనివర్సిటీ లలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్స్ పోస్ట్స్ వెంటనే భర్తీ చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు వేణు రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు యొక్క కాస్మోటిక్ ఛార్జిలు పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలని కోరడం జరిగింది, లేని పక్షంలో విద్యార్థుల పక్షనా నిలబడి పోరాటం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రమేష్, కిరణ్ కుమార్, ప్రసాద్ పాల్గోన్నారు.



# రెవెన్యూ సమస్యలను వేగవంతంగా, నాణ్యతతో పరిష్కరించాలి.

### పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి.

**కర్నూలు నంది పత్రిక.....** జిల్లాలో ప్రజలకు సంబంధించిన రెవెన్యూ సమస్యలను వేగవంతంగా మరియు నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులకు ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలను ఆలస్యం చేయకుండా నిర్దిష్ట సమయంలో పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. బుధవారం కృష్ణగిరి మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించి రికార్డుల నిర్వహణపై ఆరా తీశారు. కార్యాలయ ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ...పీజీఆర్ఎస్ (గ్రా+వా) సంబంధిత అర్జీల స్థితిగతులపై తహసీల్దార్ లాగిన్ ద్వారా వివరాలు తెలుసుకున్నారు. ఇప్పటివరకు వచ్చిన అర్జీల సంఖ్య, వాటి పరిష్కార స్థితిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 43 అర్జీలు వచ్చినట్లు అధికారులు వివరించగా, వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ సంబంధిత ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకత ఉండాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా భూ వివాదాలు, సర్వే సంబంధిత సమస్యల పరిష్కారంలో అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లే ముందు సంబంధిత రైతులకు ముందస్తుగా నోటీసులు అందజేయాలని సూచించారు. సర్వే పూర్తయిన అనంతరం సంబంధిత రైతులకు సర్వే రిపోర్టు అందజేయడం తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. అలాగే తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కారం జరిగిన తర్వాత దాని వివరాలను అర్జీదారులకు తెలియజేయాలని ఆదేశించారు. ఒకవేళ ఏదైనా కారణాల వల్ల సమస్యను పరిష్కరించడం సాధ్యంకాకపోతే, అందుకు సంబంధించిన కారణాలను స్పష్టంగా పేర్కొంటూ ఎండార్స్‌మెంట్ జారీ చేసి అర్జీదారునికి అందజేయాలని సూచించారు. అర్జీదారు కార్యాలయానికి రాలేని పరిస్థితుల్లో వాట్సాప్ ద్వారా కూడా సమాచారం పంపే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా లో పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖపై ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెంపొందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీవో కొండయ్య, డిఎంహెచ్వో భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



# అక్షరాంధ్ర ద్వారా నిరక్షరాస్యులకు విద్య



**కొత్తపల్లి - నంది పత్రిక:** అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులకు విద్యను నేర్పించడం జరుగుతుందని ఎంపీడీఓ మేరి సూచించారు. బుధవారం మండలంలోని ఎం.లింగాపురం, కొక్కెరంచ, గువ్వలకుంట్ల, కొత్తపల్లి గ్రామాలలో నిరక్షరాస్యులకు అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా ప్రీ ఫైనల్ పరీక్షలను ఏపీఓ విమలమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు అక్షరాలు నేర్చుకొని అవసరమైన పదాలను చదవడం నేర్చుకోవాలన్నారు. ఈ నిరక్షరాస్యులకు అక్షరాలు నేర్పించి వారి సంతకం వారు చేసుకొనేలా, ఏమైన నోటీసులు, పత్రికాపేపర్లు చదివించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఉపాధి శ్రామికులకు మస్టర్లలో సంతకాలు ఏలా చేయాలని అన్న విషయాలను కూడా ఇందులో నేర్పిస్తామన్నారు. ఎవ్వరు నిరక్షరాస్యులుగా ఉండకూడదని చెప్పారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# భూములు ఇచ్చేదాకా పోరాటం.





### -భూములు ఇచ్చి పేదలకు జీవన ఉపాది కల్పించాలి.

### - ఏపీ రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు

**కొత్తపల్లి - నంది పత్రిక :** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేదలకు భూములు ఇచ్చేదాకా పోరాటం ఆగదని భూములు ఇచ్చి పేదలకు జీవన ఉపాధి కల్పించాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఏ రాజశేఖర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్. స్వాములు డిఎఫ్ ఓకు తెలిపారు. బుధవారం కొత్తపల్లి మండలంలోని శివపురం గ్రామంలో ఉన్న ఫారెస్ట్ భవనం పక్కన పారెస్ట్ అధికారులు రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆత్మకూర్ ఎన్టి విగ్నేష్, అప్పన్ కు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రైతుల భూముల సమస్యపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేదలకు భూములు ఇచ్చేదాకా పోరాటం చేస్తామన్నారు. భూములు ఇచ్చి పేదలకు జీవన ప్రమాణాలు మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. శివపురం గ్రామంలో గతంలో పేదల అనుభవించిన రిజర్వు భూముల్లో పారెస్ట్ ఆవకారులు ఇచ్చిన మాట ప్రకారం వలసాయఅందించే మొక్కలు నాటి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేదలకు జీవనోపాధి కల్పించాలన్నారు. 1052కు పూర్వం నుంచి దాదాపు 500 ఎకరాల భూమిని శివపురం గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ భూమి, లేని నిరుపేదలు సాగు చేసుకుని జీవించేవారు అన్నారు. అయితే 2012 లో అప్పటి ఎస్ ఆర్ వో ఈ భూములు పారెస్ట్ భూములు అంటూ రైతులు సాగు చేసుకుంటున్నటు వంటి భూములకు ప్రత్యేక కంచెను ఏర్పాటు చేసి మొక్కలు నాటించడం జరిగింది అన్నారు. 2006 లో ఆ భూముల్లో జెండాలు పాతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్ట్ ప్రజలకు తిరిగి స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తే అప్పటి ఫారెస్ట్ అధికారులు కేసులు అన్యాయంగా పెట్టడం జరిగింది. అన్నారు. ఆ సందర్భంగా పంసాయం ఇచ్చే మొక్కలు నాటి మీకు జీవనోపాధి కలి సామని ఆనాటి డిఎఫ్ ఓ హామీ ఇవ్వడంతో రైతులు వెనక్కి తగ్గారు. అయితే అధికారులు బదిలీ అయన తర్వాత అది అమలు జరగకపోవడం వల్ల రైతులు నేటికీ భూములు లేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు ఇప్పటికైనా ఫాలెస్ట్ అధికారులు ఆ భూములలో పల సాయం ఇచ్చే మొక్కలు నాటి పేదలకు జీవనోపాధి కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారి జ్యోతి స్వరూప్, ఫారెస్ట్ బీట్ అధికారి కృష్ణ కాంత్ రాంబాబు, రైతు సంఘం నాయకులు ఎస్. సంజీవ రాయుడు, వీరన్న, జి. దాను, వెంకటేశ్వర్లు, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# బి టి ఏ ఒప్పందం చిన్న రైతులను నాశనం చేస్తుంది

### ఏపీ సంయుక్త కిసాన్ మోర్చా కమిటీ పిలుపుకు

### సంతకాలు చేసిన బనగానపల్లె రైతు సంఘాలు




**బనగానపల్లె మార్చి 4నందిపత్రిక** ఏపీ సంయుక్త మోర్చా కమిటీ పిలుపులో భాగంగా భారత రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము కి, అనేక విన్నపాలతో, ఎపి. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బ రాయుడు, రైతు సంఘం బనగాన పల్లె రైతు సంఘం నాయకులు బి. బాల శేఖర్ సిఐటియు జిల్లా నాయకులు జవి. సుబ్బయ్యల ఆధ్వర్యంలో బనగాన పల్లె రైతులు సంతాకాలు చేసి రిజిస్టర్ పోస్టు ద్వారా రాష్ట్ర పతికి పంపడం జరిగింది. ఈ సందర్భంగా వారు రైతులతో కలిసిమాట్లాడుతూ, భారత - అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం ( బిటిఎ ) పై సంతకం చేయడం వల్ల కలిగే విపరీత మైన నష్టాలపై రైతులకు తెలియ జేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. వాణిజ్య ఒప్పందంపై మన దేశ ప్రధాని నరేంద్ర మోదీని సంతకం చేయ వద్దని, రాష్ట్ర పతికికి రైతుల సంతాకాలతో కూడిన ప్రతులను పోస్టు చేయడ మైనదని తెలిపారు. భారతదేశ వ్యవసాయం మరియు చిన్న ఉత్పత్తి దారులను నాశనం చేసేదిగా ఉంటుందని అన్నారు. బహుళ జాతి సంస్థల దోపిడీకి వ్యవసాయ రంగాన్ని ద్వారాలు తెరవడం ద్వారా దేశ స్వావలంబన, సార్వ భౌమాధి కారాన్ని ప్రమాదంలోకి నెట్టి నందుకు, కేంద్ర మంత్రి పీయుష్ గోయల్ ను పదవి నుండి తొలగించాలన్నారు. ఈ కోరికలతో బనగాన పల్లె రైతులు సంతాకాలు చేసిన ప్రతులను, రిజిస్టర్ పోస్టు ద్వారా రాష్ట్ర పతికి బుధవారం నాడు పంపడమైనది. ఈ కార్యక్రమంలో కేశవయ్య,, సుబ్బారాయుడు, మద్దిలేటీ, బషీర్, సూర్య బాబు,, రవికుమార్, హనుమంత నాయక్, ప్రకాష్ రమేష్, తదితర రైతులు పాల్గొన్నారు.

# సామ్రాజ్యవాదం నశించాలి- ప్రజాస్వామ్యవాదం వర్ధిల్లాలి:- సిపిఎం




### అంగన్వాడీలను, ఆశా లను అరెస్టులతో ఆపాలని అనుకోవడం తగదు .

### ఉద్యమాలను అరెస్టులో ఆపితే పతనమే.

**నంద్యాల ప్రతినిధి. మార్చి 04 . (నంది పత్రిక ):** ఇరాన్ దేశం పైన అమెరికా ఇజ్రాయిల్ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని అక్కడ దాడుల వలన పిల్లలు సాధారణ ప్రజలు వేలాదిమంది చనిపోవడం జరుగుతుందని యుద్ధాన్ని వెంటనే నిలిపివేసి శాంతి చర్చలతో ముగించి దేశాల రక్షణకు భంగం వాటిల్లకుండా ప్రపంచ శాంతి వర్ధిల్లాలి చూడాలని సామ్రాజ్యవాదం నశించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ అన్నారు స్థానిక సిపిఎం కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి ఏసురత్నం అధ్యక్షత వహించగా జిల్లా నాయకులు ఏ నాగరాజు, నాగేశ్వరరావు, నరసింహా నాయక్ , సుధాకర్, రణధీర్, దర్శనం. లక్ష్మణ్, పుల్లా. నరసింహ, ఎం. సుధాకర్, రత్నమయ్య, పి. సుధాకర్, స్వామన్న, నక్కి శ్రీకాంత్, రమేష్ నాయక్, పాల్గొన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి టీ. రమేష్ కుమార్ మాట్లాడుతూ ఇరాన్ దేశం లోని సాధారణ ప్రజలు తీవ్రంగా నష్ట పోతున్నారని, అమెరికా, ఇజ్రాయేలు దేశాల సామ్రాజ్య వాదం ధోరణి మార్చుకుని ప్రపంచ శాంతి నెలకొల్పాలని, దేశాలలో యుద్ధం జరగడం వలన సామాన్య ప్రజలు దేశం వదిలి వెళ్ళిపోతో పోవడం జరుగుతుందని అక్కడ ఉన్న వివిధ దేశాల ప్రజలు స్థితిగతులు ఏమైపోతున్నాయో భయం జరుగుతుందో అనే భయాందోళనకు గురవుతున్నారని ఇప్పటికే చిన్న చిన్న పిల్లలను దాదాపుగా 200 మందికి పైగా చనిపోవడం చాలా బాధాకరమని ఇటువంటి తరుణంలో మరింత యుద్ధం చేస్తాము అని హెచ్చరించడం చాలా దుర్మార్గమని అన్నారు దేశాల మధ్య సఖ్యత పెంచుకుంటే ప్రపంచం అభివృద్ధి అవుతుందని అలాకాకుండా ఒక దేశాన్ని నాశనం చేసి మా దేశం బాగుండాలని చూసే అమెరికా ఇజ్రాయిల్ సామ్రాజ్యవాదం ప్రపంచానికి తీవ్ర నష్టం కలిగించే అంశమని ఇప్పటికే పాలస్తీనా పైన వెనుజులా పైన రాబోయే కాలంలో మరిన్ని దేశాల పైన చేస్తామన్న అమెరికా అహంకార ధోరణి మార్చుకోవాలని అన్నారు రాబోయే కాలంలో ప్రపంచమంతా బాగుండాలంటే ప్రజల అభివృద్ధి చెందాలంటే దేశాల మధ్య ఐక్యత పెరగాలని అన్నారు అదేవిధంగా ఇరాన్ దేశ అధ్యక్షుని ఖమేని నీ చంపడం చాలా దారుణమని, ఆ దేశానికి ఎవరు అధ్యక్షునిగా ఎన్నికైన వాళ్లే ప్రధాన టార్గెట్ కచ్చితంగా చంపి తీరుతామని ఇజ్రాయిల్ ప్రకటించడం ఇజ్రాయిల్ అహంకారానికి నిదర్శనమని అన్నారు దేశాల మధ్యన శాంతి చర్చలు జరగాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో అంగన్వాడీల పైన గతంలో చంద్రబాబు ప్రవర్తించిన మాదిరిగానే నిన్న అరెస్టుల దగ్గరికి వెళ్లి బలవంతంగా ఎక్కడికి తీసుకెళ్తున్నారో తెలియని పరిస్థితులలో అంగన్వాడీలను భయాందోళనలకు గురి చేయడము సరైనది కాదని గతంలో చంద్రబాబు నాయుడు గారు అధికారం పదేళ్లపాటు దూరం కావడానికి కారణం అంగన్వాడీలేనని ఎందుకంటే చలో హైదరాబాదు చేపట్టే కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీలంతా హైదరాబాదుకు వెళ్తే అక్కడ నీటి ఫిరంగులను, రబ్బర్ బుల్లెట్లను ఉపయోగించడం, గుర్రాలతో తొక్కించి ఇబ్బందులకు గురి చేయడం వలన సామాన్య ప్రజలు మహిళల పైన ఈ విధమైనటువంటి దాడి చేయడం దుర్మార్గమని ఇటువంటి అహంకారి రాష్ట్రానికి పనికిరాదని 10 ఏళ్లపాటు అధికారాన్ని దూరం చేయడం జరిగిందని మళ్లీ పాత రోజులు గుర్తుకు తెచ్చేలా పాలన సాగుతుందని ప్రజలంతా కలిసి కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అదే విధంగా మార్చి ఏదైనా చలో విజయవాడ చేపట్టే ఆశా కార్యకర్తలను విజయవాడకు వెళ్లకుండా ఎక్కడికక్కడ పోలీస్ స్టేషన్లో అరెస్టు చేసేటువంటి పనిని ఆపాలని శాంతియుతంగా తమకు రావాల్సిన కనీస వేతనాలను అమలు చేయాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పనిపారాన్ని తగ్గించాలని కోరుతున్న వారి న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారం దిశగా చేయాలని అలా కాకుండా ఎక్కడికక్కడ బెదిరించి అరెస్టులు చేయాలని చూస్తే అరెస్టులకు ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, సీఐటీయూలో ఉన్న నాయకులు ఏ మాత్రం బెదిరిపోరని అరెస్టులు కొత్త కాదని ప్రభుత్వాన్ని ఏ విధంగా ఎదుర్కోవాలో ఏ విధంగా పోరాటం చేయాలో ఎర్రజండా పట్టుకున్న ప్రతి కార్యకర్తకు తెలుసునని అన్నారు.

# వాణి బాలసుబ్రమణ్యం శిల్పాశాలను సందర్శించిన మాజీ తెలంగాణ స్పీకర్ మధుసూదనాచారి

**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 4 నంది పత్రిక** రాతి శిల్పకళ ఖండాలకు పుట్టినిల్లు ఆళ్లగడ్డ అని తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభాపతి, తెలంగాణ శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదనాచారి అన్నారు. బుధవారం ఆళ్లగడ్డ పట్టణంలో రాతి శిల్పకళలకు నిలయమైన శ్రీ వాణి బాలసుబ్రమణ్య శిల్పకళ మందిరాన్ని తెలంగాణ మాజీ స్పీకర్ మధుసూదనాచారి సందర్శించి శిల్పి. బాలసుబ్రమణ్యచార్యులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలసుబ్రమణ్యమాచార్యులు తెలంగాణలోని యాదాద్రి నిర్మాణంలో ఎన్నో అద్భుతమైన శిల్ప ఖండాలను చక్కగా తీర్చిదిద్ది దేవతామూర్తుల విగ్రహాలను, దేవాలయ నిర్మాణా నమూనాల శిల్పకళా ఖండాలను అందించి యాదాద్రి నిర్మాణంలో పాలుపంచుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఆళ్లగడ్డలోని తన శిల్పాశాలలో శిల్పకళ నైపుణ్యంతో నిర్విరామంగా శ్రమించి భద్రాద్రి రామయ్య ఆలయా నిర్మాణాన్ని అమెరికాలోని అట్లాంటా నగరంలో త్వరలోనే ప్రతిష్టించేందుకు సన్నాహాలు చేయటం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఆళ్లగడ్డ శిల్పుల ఖ్యాతి కి వాణి బాలసుబ్రమణ్యమాచార్యులు( బాలు )మరింత వన్నె తెచ్చారని ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు. ఆళ్లగడ్డ శిల్పుల ఘనత భారతదేశంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా విస్తరించటంవాణి బాలసుబ్రహ్మణ్యం(బాలు) శిల్పకళ నైపుణ్యానికి నిదర్శనం అన్నారు. దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయమని వాటిని కాపాడుకొని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని, ఆళ్లగడ్డలో శిల్పకళ నైపుణ్యం మహా అద్భుతంగా ఉందని అమెరికా దేశముందు అట్లాంట మహానగరంలో ప్రతిష్టించేందుకు తయారుచేసిన రామాలయ నిర్మాణ శిల్పకళాఖండాల దేవాలయ నమూనాను సందర్శించి బాలు గారిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మధుసూదనాచారి గారిని బాలసుబ్రహ్మణ్యం ఆచార్యుల( బాలు) కుటుంబ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ క్రైమ్ బ్రాంచ్ ఏసిపి కిరణ్ కుమార్, విశ్వకర్మ డాక్టర్ కృష్ణమాచారి, దూరుగడ్డ బాలమురళీఆ చారి, జయ కృష్ణమాచారి యోగేంద్ర ఆచారి జక్కనాచారి స్థానిక విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు



# జిల్లాలో పర్యాటక ప్రాంతాలకు ప్రపంచ స్థాయి గుర్తింపును తెస్తాం



## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప బ్యూరో చీఫ్, మార్చి 4 నంది పత్రిక:** జిల్లాలోని అన్ని పర్యాటక కేంద్రాలకు జాతీయ, ప్రపంచ స్థాయిలో కీర్తిని ప్రతిబింబించేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.

బుధవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో.. జిల్లా టూరిజం కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా టూరిజం కౌన్సిల్ చైర్మన్, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జేసీ డా. నిధి మీనా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వైఎస్ఆర్ కడప జిల్లాలో చారిత్రక, పర్యటక, దర్శనీయ స్థలాలు ఎన్నో ఉన్నాయని.. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు జిల్లా పర్యాటక రంగం ప్రధాన భూమిక పోషించే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. జిల్లాలో ఉన్న చరిత్రక, పర్యాటక ప్రాశస్త్యం ఉన్న సందర్శనీయ స్థలాలు, క్షేత్రాలను గుర్తించి వారి అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గండికోట ప్రాంతాన్ని పర్యాటక హబ్ గా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పర్యాటక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రాల్లో క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ కోసం ప్రత్యేక సహకారం (ాాూజ×) అందించే పథకం ద్వారా.. గండికోట పర్యాటక కేంద్రంలో సుసంపన్నమైన కోట మరియు గార్జ్ అనుభవాన్ని పర్యాటకుల సొంతం చేసే దిశగా.. జిల్లా యంత్రాంగం పర్యాటక శాఖ ద్వారా అభివృద్ధి పనులకు నాంది పలికిందన్నారు. గండికోట పర్యాటక కేంద్రం అభివృద్ధి పథకంలో భగంగా చేపట్టే అన్ని రకాల పనులకు సంబంధించి మ్యాపులను, డిజైన్లను పరిశీలించి పలు సూచనలు, సలహాలను అందించారు. పనుల నాణ్యతతో ఎలాంటి రాజీ లేకుండా.. అన్ని రకాల పర్యటన ప్రాజెక్టులను చేపట్టాలని ఆదేశించారు. ఏపీ టూరిజం కార్పోరేషన్ తో ఏపీలో అమలు చేస్తున్న టూరిజం పాలసీలో భాగంగా పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా కల్పిస్తున్నామన్నారు. అందులో భాగంగానే పర్యాటకులు బస చేసేలా స్టార్ హోటళ్లు, ఇతర ఆకర్షణీయమైన నిర్మాణాలు చేపట్టడం జరుగుతోందన్నారు. టూరిస్టులను ఆకర్షించేలా గండికోట వద్ద వ్యూపాయింట్ తో పాటు, చారిత్రక వైభవాన్ని ప్రతిబింబించేలా శ్రీకృష్ణ దేవరాయలు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. గార్జ్ పరిసరాల్లో ఎకో ఫ్రెండ్లీ టెంట్ సిటీ, బోటింగ్ తో పాటు కోట వద్ద లైటింగ్ తదితర మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. ఈ ప్రాజెక్టు సందర్శించిన వారికి మంచి అనుభూతి కలిగేలా రోప్ వే, గ్లాస్ బాటమ్ వాక్ వే, లైట్ అండ్ సౌండ్ షోలను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై తదితర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు కారావాన్ టూరిజం సర్వీసులు కూడా అందుబాటులోకి రానున్నాయన్నారు. అన్ని రకాల భద్రతా సదుపాయాలైన పోలీసు ఔట్ పోస్టు, ఆరోగ్య రక్షణలో భాగంగా మెడికల్ డిస్పెన్సరీ తదితరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా పర్యాటక ప్రదేశాలకు ప్రపంచ స్థాయి గుర్తింపును సొంతమ చేసుకునేందుకు జిల్లాలోని చరిత్రకారులు, పర్యాటక ప్రియులు, ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో ముందుకు వెళ్లాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం టూరిజం కౌన్సిల్ కమిటీ ప్రతిపాదనలు చేయగా జిల్లా కలెక్టర్ ఆయా అంశాలపై సమీక్షించారు.సింపుల్ వాటర్ స్పోర్ట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్లి ప్రతిపాదన: మైలవరం డ్యామ్ పర్యాటక ప్రాంతంలోని దప్పెర్లా గ్రామంలో తాత్కాలిక ఎకోపాడ్లను ఏర్పాటు చేయడం. ప్రొద్దుటూరు & కడపలిలో పర్యాటక సౌకర్య కేంద్రాల కోసం రెండు టూరిస్ట్ ఎమినిటీ సెంటర్ల ఏర్పాటు. గండికోటలో టెన్సైల్ టెంట్లు, పార్కింగ్ ప్రాంత రక్షణ, టాయిలెట్ బ్లాక్లు మరియు ఇతర సేవలతో క్యాంప్సైట్ అభివృద్ధి పనులు. కడపలిలో ఈక్వెస్ట్రియన్ సౌకర్యాన్ని విస్తరించడం అడ్వాన్స్డ్ హార్స్ రైడింగ్ పాఠాలు, చికిత్సా కార్యక్రమాలు, వీకెండ్ ట్రైల్ ప్యాకేజీలను చేర్చడం. గండికోటలో శ్రీ కృష్ణ దేవరాయల విగ్రహం ఏర్పాటుకు చర్యలు పిడి హౌసింగ్లి ద్వారా గండికోటడలో ₹1.99 లక్షలతో జిల్లా పర్యాటక నిర్వహణ కేంద్రం నిర్మాణం. పిఎడిఎ నిధులతో సిబిఆర్ డ్యామ్, పార్నపల్లి, పులివెందుల & అడపూర్ బుద్ధరామాల్లో నిర్మించిన పర్యాటక గెస్ట్ హౌస్ను లీజుకు ఇవ్వడం వైఎస్ఆర్ కడప జిల్లాలో హోమ్ స్టేస్/బ్రెడ్ & బ్రేక్ ఫాస్ట్ (బి&బి) విధానం అమలు.రాష్ట్ర పురాతత్వ శాఖ ఆధ్వర్యంలో మహావీర్ మ్యూజియం అభివృద్ధి.సిద్ధవటం కోటలిను పర్యాటక డెస్టినేషన్ గా అభివృద్ధి చేయడం. దానవులపాడు జైన దేవాలయంలిను పర్యాటక సర్క్యూట్లో అనుసంధానం చేయడం. లంకమల్ల సఫారి టూరిజంఅభివృద్ధి. హెలీ టూరిజంలి అభివృద్ధి కి సన్నాహకాలు. అడ్వెంచర్ కార్యకలాపాలు(నందలూరు & కడప) గురించి ప్రజెంటేషన్ వివరాలు? గండికోట టూరిజం డెవలప్మెంట్ (+ఙ)లి సిబ్బంది & కొత్త నియామకాల గురించి? పరిపాలన & రెవెన్యూ భాగస్వామ్యం గండికోటలో పారిశుధ్యంలి నిర్వహణలో గ్రామ పంచాయతీ భాగస్వామ్యం. గండికోట టూరిజమ్ అభివృద్ధి లో భాగంగా వాహన పార్కింగ్ రేట్ల సవరణలి తదితర అంశాలపై అధికారులు, కౌన్సిల్ సభ్యులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో కేఎంసి కమిషనర్ రాకేష్ చంద్రం, జిల్లా టూరిజం అధికారి సురేష్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఏడుకొండలు, హౌసింగ్ పీడి రాజారత్నం, ఏపిటిడిసి నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం రాజు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, కన్సల్టెంట్లు, జిఎస్డబ్ల్యు జిల్లా అధికారి మైథిలి, ఇండోన్మెంట్ ఏసీ శంకర్ బాలాజీ, కాంట్రాక్ట్ ప్రతినిధులు, తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# మర్రిపాడు మండలం సింగనపల్లిలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం సింగనపల్లి గ్రామంలో స్వర్గీయ దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి జ్ఞాపకార్థంగా సొంత నిధులతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ను మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిలు బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ, మెట్ట ప్రాంతమైన మర్రిపాడు మండల అభివృద్ధి తమ కుటుంబం వల్లే సాధ్యమైందన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో తాగునీరు, సాగునీటి అవసరాల కోసం సోమశిల హై లెవెల్ కెనాల్ను తమ తండ్రి మేకపాటి రాజమోహన్ రెడ్డి తీసుకువచ్చారని తెలిపారు.ప్రస్తుతం మర్రిపాడులో హై లెవెల్ కెనాల్ విషయంలో భూకేటాయింపులు తారుమారు కావడానికి ఈ ప్రభుత్వమే కారణమని విమర్శించారు.మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి మాట్లాడుతూ, అధికారంలో ఉన్నా లేకపోయినా ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాలను సొంత నిధులతో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం గడిచిన 22 నెలల్లో హై లెవెల్ కెనాల్ పనులు శూన్యమని ఆరోపించారు.నియోజకవర్గం అంతటా ఇసుక మైనింగ్ అక్రమాలు పెరిగిపోయాయని, మర్రిపాడు డంపింగ్లో ఉన్న ఇసుక కొండను మంత్రి కాకముందే మాయం చేశారన్నారు.రాష్ట్ర అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన సేవలను ఆయన గుర్తుచేశారు. 17 మెడికల్ కాలేజీలు, పది ఫిషింగ్ హార్బర్లు తీసుకొచ్చిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డిదేనన్నారు.ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో తమ కుటుంబంపై వేలెత్తి చూపే నాయకులు ఎవరూ లేరని మేకపాటి కుటుంబ నేతలు స్పష్టం చేశారు.



# తాడేపల్లిలో జగన్ను కలిసిన ప్యాపిలి మండల వైసీపీ ఉపాధ్యక్షుడు కొండయ్య





## డోన్ నియోజకవర్గ కార్యకర్తలకు అండగా ఉంటామని హామీ“లి 2029లో మనదే అధికారం.. అందరికీ న్యాయం చేస్తా“

**నందిపత్రిక -ప్యాపిలి** తాడేపల్లి రాజకీయాల్లో ఒడిదుడుకులు సహజమని, నిరంతరం ప్రజల పక్షాన నిలబడే వారికే ప్రజలు పట్టం కడతారని వైఎస్ఆర్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. తాడేపల్లిలోని ఆయన నివాసంలో డోన్ నియోజకవర్గం, ప్యాపిలి మండలానికి చెందిన వైఎస్ఆర్సీపీ నాయకుడు వైసీపీ మండల ఉపాధ్యక్షుడు కొండయ్య జగన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డోన్ నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిని, కార్యకర్తలపై జరుగుతున్న పరిణామాలను కొండయ్య వివరించారు. దీనిపై జగన్ సానుకూలంగా స్పందిస్తూ నేతలకు మరియు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో ఉన్న కార్యకర్తలెవరూ ఆందోళన చెందవద్దని, అందరికీ తాను అండగా ఉంటానని జగన్ మనోధైర్యాన్ని నింపారు. 2029లో మళ్ళీ మన పార్టీ అధికారంలోకి రావడం ఖాయం. ఆ విజయం మన కార్యకర్తల కష్టానికి దక్కే ప్రతిఫలం అవుతుంది“ అని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టకాలంలో నిలబడ్డ ప్రతి ఒక్కరినీ గుర్తుంచుకుంటామని, భవిష్యత్తులో అధికారంలోకి రాగానే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించి న్యాయం చేస్తామని జగన్ హామీ ఇచ్చారు. జగన్ మాటలతో డోన్ నియోజకవర్గ నేతల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. ప్యాపిలి మండల నాయకులు మాట్లాడుతూ.. అధినేత ఇచ్చిన భరోసా తమకు కొండంత అండని, పార్టీ బలోపేతం కోసం డోన్ నియోజకవర్గంలో మరింత గట్టిగా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# ఉపాధి హామీ పథకం కింద పేదలకు పనులు కల్పించాలి

## సిపిఐ మండల కార్యదర్శి శివయ్య



**బనగానపల్లె మార్చి 4నందిపత్రిక** జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనులు లేని కూలీలకు వెంటనే పనులు కల్పించాలని సీపీఐ మండల కార్యదర్శి శివయ్య డిమాండ్ చేశారు. బుధవారం శివయ్య మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గంలో లో ఉన్నటువంటి అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని అలాగే పెండింగ్లో ఉన్నటువంటి బిల్లులను విడుదల చేయాలని అన్నారు. ఇవాళ పల్లెల్లో పనులు లేక పస్తులతో చావలేక జానెడు పొట్ట నింపుకోవడానికి చుట్టుపక్కలకిలో మీటర్ల దూరంలో ఉన్న ఊరు గాని ఊరు దాటి ఎంతో దూరం ప్రయాణం చేస్తూ జీవనం కోసం పోతున్నారు ఇవాళ ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి నిన్నటి రోజున దద్దనాల చెరువు దగ్గర ఆటో ప్రమాదవశాత్తు బోల్తాపడడం జరిగింది ఇలాంటి ప్రమాదాలు ఎన్నో జరుగుతున్నాయి కారణం గ్రామాల్లో ఉపాధి లేక వెళ్తున్నారు ఫిట్నెస్ లేని ఆటోలు పత్రాలు లేని ఆటోలు 18 సంవత్సరాలు నిండకుండానే డ్రైవింగ్ చేస్తున్న యువకుల వల్ల ప్రమాదాలు నెలకొంటున్నాయి. కావున వారికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. కూలీలకు ఉన్న చోటే పని కల్పిస్తే కూలీలకు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. కాబట్టి అధికారులు ఉపాధిహామీ పథకాన్ని వెంటనే అమలు చేసి పెండింగ్లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు సీపీఐ జిల్లా సమితి సభ్యులు సుబ్బారెడ్డి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రి స్వామి మండల అధ్యక్షులు మతేష్ పాల్గొన్నారు

# అమరావతిలో కదం తొక్కిన శిరివెళ్ల జర్నలిస్టులు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేయాలి సల్లెపల్లె మల్లికార్జున రెడ్డి

**అమరావతి శిరివెళ్ల :-(నంది పత్రిక)** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) పిలుపుమేరకు ఆళ్లగడ్డ తాలూకా ప్రధాన కార్యదర్శి సల్లెపల్లె మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో తరలి వెళ్లిన శిరివెళ్ల జర్నలిస్టులు అమరావతిలో కదం తొక్కారు. న్యాయబద్ధమైన డిమాండ్ల సాధన కోసం జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేయాలని ఎస్ మల్లికార్జున రెడ్డి ప్రసంగించారు. ‘జర్నలిస్టుల చలో విజయవాడ’ కార్యక్రమంలో భాగంగా బుధవారం నిర్వహించిన భారీ ర్యాలీలో శిరివెళ్ల జర్నలిస్టులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులంతా ర్యాలీగా ప్రారంభమై విజయవాడలోని రాఘవయ్య పార్కు నుండి బందరులాకులు, పాతబస్టాండ్ మీదుగా తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు భారీ ర్యాలీతో జర్నలిస్టులు కథం తొక్కారు. . జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని, ఆరోగ్య బీమా పథకానికి తోడుగా ప్రతి ఆరు నెలల కొకసారి జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య పరీక్షల సదుపాయం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యా సదుపాయం కల్పించాలని, జర్నలిస్టుల ఉద్యోగ భద్రత, ఇతర సదుపాయాలపై అధ్యయనానికి మీడియా కమిషన్, వృద్ధాశ్రమం ఏర్పాటు చేయాలని కోరారు.

జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు హైపవర్ కమిటీలను, మీడియా అకాడమీకి గవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. పెన్షన్ సౌకర్యం కల్పించాలని, కార్మిక బీమా సదుపాయం వర్తింపజేయాలని, రైల్వే ప్రయాణంలో రాయితీని కొనసాగించాలని కోరారు. ర్యాలీ అనంతరం కళాక్షేత్రంలో నిర్వహించిన బహిరంగ సభలో సల్లెపల్లె మల్లికార్జున రెడ్డి జర్నలిస్టుల్లో చైతన్యం ఉప్పొంగే



ఉద్రూతలూగే ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో సిరివెళ్ల మండల అధ్యక్షుడు నాగమల్లేశ్వర్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ మద్దులేటి స్వామి హుండీల లెక్కింపు.

**78 రోజులకు 52 లక్షల 19 వేల 831 రూపాయలు**

**7 గ్రాముల 210 మిల్లి గ్రాముల బంగారం.**

**651 గ్రాముల 321 మిల్లి గ్రాముల వెండి.**

**నిత్యాన్న దాన హుండీ లెక్కింపులో 49 వేల 145 రూపాయలు.**





**బేతంచెర్ల మార్చి 4 ( నంది పత్రిక )** శ్రీ మద్దులేటి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నందు శ్రీ స్వామి, శ్రీ మహా లక్ష్మమ్మ అమ్మ వార్ల కు భక్తులు సమర్పించిన ముడుపులు, కానుకల హుండీ లెక్కింపు బుధవారం లెక్కించ బడినది. ఉపకమీషనర్ & దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం రామాంజనేయులు, దేవాదాయ ఇన్స్పెక్టర్ డి. రమేష్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింప బడినది. హుండీ లెక్కింపు ద్వారా 16-12-2025 నుండి 03-03-2026 వరకు అంటే 78 రోజులకుగాను 52 లక్షల 19 వేల 831 రూపాయలు నగదు రూపంలో,7 గ్రాముల 210 మిల్లి గ్రాముల బంగారం, 651 గ్రాముల 321 మిల్లి గ్రాముల వెండి వచ్చినది అలాగే నిత్య అన్నదాన సత్రం హుండీ లెక్కింపు ద్వారా 49 వేల 145 రూపాయలు నగదు రూపేణా వచ్చింది. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో, బేతంచెర్ల పట్టణానికి చెందిన బాలాజీ సేవా సమితి సభ్యులు, డోన్ పట్టణానికి చెందిన శ్రీ మద్దులేటి స్వామి సేవా సమితి సభ్యులు మరియు అమ్మవారిశాల సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలి

రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని ముస్తాబాద్ మండల బీజేపీ అధ్యక్షుడు సౌల్ల క్రాంతి ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం బైఠా యించారు. ఈసందర్భంగా సౌల్ల క్రాంతి మాట్లాడుతూ గత రెండు సీజన్ల నుంచి రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు వేయనందుకు ప్రభుత్వం మొండి వైఖరిని మార్చుకోవాలని రెండు పంటల రైతు భరోసాను వెంటనే చెల్లించాలని డిమాం డ్ చేశారు. మండలానికి మల్లన్నసాగర్ 12వ ప్యాకేజీ కెనాల్ ద్వారా నీటిని అందిసూ, పెండింగ్లో ఉన్న కెనాల్ను మరమ్మత్తు చెయాలని వచ్చే మండుటెం డల్లో రైతుల పొలాలు ఎండిపోకుండా ముస్తాబాద్లోని లింగయ్యకుంట ద్వారా సాగునీరు అందించాలని కోరారు. ఈసందర్భంగా తహసీల్దార్కు వినతిపత్రాన్ని అందించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ నక్కదాసరి రవి, బీజేపీ జిల్లా ఉపాధ్య క్షులు మల్లారపు సంతోష్రెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ మెర్గు అంజాగౌడ్, మండ ల ప్రధానకార్యదర్శి ఏదునూరి గోపి, దగ్గు భవిత, నవీన్, శక్తి కేంద్ర ఇన్చార్జిలు మెంగని మహేందర్, వరి వెంకటేశ్, కటకం మహేశ్, చీకోటి మహేశ్, కాసోడి రమేశ్, చిట్నేని శ్రీనివాస్రావు, బాధ నరేశ్, చిగురు వెంకన్న, పొన్నాల సత్యంరెడ్డి, నందం, కనుకయ్య, తిరుపతి పెద్దూరి శ్రావణ్, గుడికందుల మహేందర్రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి





**-జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**

**అక్షర ఆంధ్ర ప్రీ ఫైనల్ పరీక్షా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్**

**ఏలూరు బ్యూరో చీఫ్ మార్చి , 4 నంది పత్రిక :** అక్షర ఆంధ్ర కార్యక్రమం ద్వారా జిల్లాలో నిర్దేశించిన నిరక్షరాస్యులందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. ఏలూరు నగరంలో మూడో డివిజన్ నవాబుపేట అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నందు జరుగుతున్న అక్షర ఆంధ్ర ప్రీ ఫైనల్ పరీక్షను బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 97 వేల 200 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యానికి అనుగుణంగా బుధవారం ఏలూరు జిల్లా వ్యాప్తంగా 9,270 సెంటర్లలో అక్షర ఆంధ్ర ప్రీ ఫైనల్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రీ ఫైనల్ పరీక్షలకు హాజరైన అభ్యాసకులు ఈనెల 15వ తేదీన నిర్వహించే ఫైనల్ పరీక్షలకు అర్హత సాధించాలన్నారు. ఫైనల్ పరీక్షలలో కూడా ఉతీర్ణులు అయ్యేలా ఉత్తమ విద్యా బోధనా చేయాలని, అక్షర ఆంధ్ర కార్యక్రమం ఏలూరు జిల్లాలో పూర్తిస్థాయిలో విజయవంతమయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, మెప్మా పీడీ రాజబాబు, వయోజన విద్యా శాఖ ఉప సంచాలకులు ప్రభాకరరావు, సిఎంఎం ఝాన్సీ రాణి, ప్రభృతులు పాల్గొన్నారు.

# క్రాప్ డైవర్షన్‌కు ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ...రైతుల ఆదాయవృద్ధే లక్ష్యం


**- హార్టికల్చర్ హబ్ దిశగా 15 లక్షల హెక్టార్లలో క్రాప్ డైవర్షన్ ప్రణాళిక**

**- భూగర్భ జలాల పరిరక్షణ...ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహం**

**- విపత్తుల బారిన పడకుండా ఖరీఫ్ రెండు నెలల ముందుకు... రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు**

**- క్రాప్ డైవర్షన్, మద్దతు ధరలు, సేంద్రీయ వ్యవసాయం, కౌలు రైతుల రుణాలపై అసెంబ్లీలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమగ్ర వివరణ**

**అమరావతి బ్యూరో చీఫ్ మార్చి 4: నంది పత్రిక** రాష్ట్రంలో వరి పంట సాగు విస్తీర్ణాన్ని సమతుల్యం చేస్తూ రైతులను లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటల వైపు దారితీసే స్పష్టమైన విధానాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అసెంబ్లీలో తెలిపారు. క్రాప్ డైవర్షన్, మద్దతు ధరలు, సేంద్రీయ వ్యవసాయం, కౌలు రైతుల రుణాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి అచ్చెన్నాయుడు సమాధానమిస్తూ, 202526 క్రాప్ ఇయర్‌కు రాష్ట్రంలో వరి సాగు చేస్తున్న రైతులు మొత్తం 38.97 లక్షల మంది ఉన్నారని, అందులో ఖరీఫ్ 26.94 లక్షలు, రబీ 12.03 లక్షల మంది ఉన్నారని వెల్లడించారు. అధిక వరి సాగు ప్రాంతాల్లో భూగర్భ జలాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనె గింజల వంటి పంటలను ప్రోత్సహించేందుకు అవగాహన కార్యక్రమాలు, నాణ్యమైన విత్తనాల సరఫరా, సాంకేతిక మార్గదర్శకాలు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. 202526 సంవత్సరానికి సర్టిఫైడ్ సీడ్ ఉత్పత్తి ప్రణాళిక అమలు చేస్తున్నామని, ఎన్ జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాల ద్వారా ఆధునిక విత్తనాలను రైతులకు అందిస్తున్నామని తెలిపారు. మారుతున్న ఆహారపు అలవాట్లు, మార్కెట్ అవసరాలు, నీటి లభ్యత నేపథ్యంలో పంటల వైవిధ్యీకరణ అత్యవసరమని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో అనేక ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తయ్యాయని, సాగునీటి లభ్యత పెరిగినప్పటికీ వరిపై అధిక ఆధారపడటం రైతులకు గిట్టుబాటు కాదని తెలిపారు. వరిని పూర్తిగా మానేయాలని ప్రభుత్వం చెప్పడం లేదని, అయితే పాత వంగడాల బదులు నాణ్యమైన, ఎగుమతులకు అనుకూలమైన కొత్త వంగడాలను ప్రోత్సహిస్తున్నామని స్పష్టం చేశారు. మొదటి దశలో రాయలసీమ జిల్లాల నుండి ప్రకాశం జిల్లా వరకు 15 లక్షల హెక్టార్లలో క్రాప్ డైవర్షన్ చేపట్టి హార్టికల్చర్ హబ్‌లుగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా 30,000 కోట్లు, ప్రైవేట్ రంగం ద్వారా 70,000 కోట్లు సమీకరించి హార్టికల్చర్ అభివృద్ధి ప్రణాళిక రూపొందిస్తున్నామని వెల్లడించారు. సంవత్సర కాలంలో రైతులకు వరి పంటలో ఎకరాకు సుమారు ₹6,000 ఆదాయం మాత్రమే వస్తుండగా, కంది పంటకు 26,000, మినుముల పంటకు 21,000, జొన్న పంటకు 16,000, పామాయిల్ పంటకు 1.50 లక్ష రూపాయల లాభం వస్తుందని వివరించారు. డైవర్షన్‌కు ముందుకొచ్చే రైతులకు పామాయిలు ఉచిత మొక్కలు, సాంకేతిక సలహాలు, డ్రిప్, స్ప్రింక్లర్ సదుపాయాలు కల్పించి, పండించిన పంటలను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. మొక్కజొన్నకు ₹2400 మద్దతు ధర ప్రకటించి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ప్రస్తుతం రిజర్వాయర్లలో 90 శాతం నీటి నిల్వలు ఉన్నందున ఖరీఫ్ సాగును రెండు నెలలు ముందుకు తీసుకురావాలని, మే నెలలో ఖరీఫ్ ప్రారంభం అయ్యేలా ప్రతి గ్రామంలో ప్రత్యేక క్యాంపెయిన్లు నిర్వహిస్తున్నామని, ఎమ్మెల్యేలు రైతులకు అవగాహన కల్పించాలని మంత్రి పిలుపునిచ్చారు. కౌలు రైతుల విషయానికి వస్తే, 9.13 లక్షల మందికి సీసీఆర్‌సీ కార్డులు జారీ చేసి ₹4474 కోట్లు రుణాలుగా మంజూరు చేశామని వెల్లడించారు. రైతుల ఆదాయ వృద్ధి, స్థిరమైన వ్యవసాయ అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి అచ్చెన్నాయుడు అసెంబ్లీలో స్పష్టం చేశారు.




# శ్రీవారి భక్తుడిగా ఆవేదన కలుగుతోందన్న మంత్రి అచ్చెన్న

**- శ్రీవారి విశ్వాసాలపై వైసీపీ రాజకీయాలు చేయడం మంచి పద్ధతి కాదు**

**- కల్తీ అంశం నుంచి వైసీపీ తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని మండిపాటు**

**- హిందువులను బాధపెడుతున్న జగన్...వైసీపీ సభ్యులు క్షమాపణ చెప్పాలని డిమాండ్**

**- కల్తీ నెయ్యి అంశంపై మండలిలో ఎన్ని రోజులు అయినా చర్చకు రెడీ అంటూ బహిరంగ సవాల్ విసిరిన మంత్రి అచ్చెన్న**

**అమరావతి, బ్యూరో చీఫ్ మార్చి 4: నంది పత్రిక** కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి విశ్వాసాలపై వైసీపీ రాజకీయాలు చేయడం మంచి పద్ధతి కాదని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మండిలిలో మండిపడ్డారు. కల్తీ నెయ్యి అంశం నుంచి తప్పించుకునేందుకే వైసీపీ పాకులాడుతోందని ఆరోపించారు. గతంలో కల్తీ నెయ్యి వ్యవహారంపై సీఎం నారా చంద్రబాబు నాయుడు చీఈదీ రిపోర్ట్‌లో ఉన్న అంశాలనే సభలో చదివారని స్పష్టం చేశారు. దీనిని వక్రీకరించి ఆరోపణలు చేయడం వైసీపీకి అలవాటైందని మండిపడిన ఆయన, ఇండిపెండెంట్ సభ్యుడు చంద్రశేఖర్ రెడ్డి చేసిన విమర్శలను ఖండిస్తూ, ప్రజలు ఛీ కొడతారని అసలు అంశం నుంచి దృష్టి మళ్లించేందుకే హెరిటేజ్ అంశాన్ని తెరపైకి తెస్తున్నారని ఆరోపించారు. బట్ట కాల్చి మీద వేయడం వైసీపీ నేతలకు కొత్త కాదు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మండలిలో వైసీపీ సభ్యుల ప్రసంగానికి అడ్డుపడుతున్నారన్న తోట త్రిమూర్తులు వ్యాఖ్యలపై కౌంటర్ ఇస్తూ, చర్చను ఇందాపూర్ ప్రస్తావనతో డైవర్ట్ చేస్తున్నది వైసీపీయేనని తెలిపారు. శ్రీవారి భక్తుడిగా తనకు తీవ్ర వేదన కలుగుతోందని పేర్కొంటూ, జగన్‌కు వెంకటేశ్వరస్వామిపై నమ్మకం లేదని, కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇంత కక్ష ఎందుకో వైసీపీ సభ్యులు చెప్పాలని ప్రశ్నించారు. అయితే తన వ్యాఖ్యలపై మండలి చైర్మన్ మోషేన్ రాజు అభ్యంతరం వ్యక్తం చేయడంతో వాటిని ఉపసంహరించుకుని సభకు క్షమాపణ తెలిపారు. తన వివరణతో చైర్మన్ సంతృప్తి చెందినట్లు తెలిపారు. ఎవరి మత విశ్వాసాలు వారివి. నా వ్యాఖ్యల్లో ఏమైనా తప్పుంటే చెప్పండి అని స్పష్టం చేశారు. అదే సమయంలో జగన్ క్రిస్టియన్ అనేందుకు నా వద్ద ఆధారాలు ఉన్నాయి, నా వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నాను అని స్పష్టం చేస్తూ, హిందువులను బాధపెడుతున్న జగన్ తరపున వైసీపీ సభ్యులే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వాయిదా తర్వాత కూడా వైసీపీ సభ్యులు నినాదాలతో సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగించారని విమర్శించిన మంత్రి, తాను ఎన్ని రోజులైనా చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.



# సమస్త జీవులకు నీరే ప్రాణాధారం బ్రహ్మానంద చారి




బనగానపల్లె మండలం దేవ నగర్ ప్రాథమిక పాఠశాల యందు శ్రీ శ్రీ జే కే ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ జె ఎస్ ఎస్ బ్రహ్మానంద చారి ఆధ్వర్యంలో విద్యార్థులకు రాత పుస్తకాలు పెన్నుల పంపిణీ నీటి యొక్క విశిష్టత వేసవిలో విద్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తలపై సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది ముందుగా సదస్సును ఉద్దేశించి బ్రహ్మానంద చారి మాట్లాడుతూ సమస్త జీవులకు నీరే ప్రణాధారమని మనిషి ఆహారం లేకపోయినా కొన్ని రోజులు బ్రతకవచ్చని నీరు లేకపోతే కష్టమని కాబట్టి ప్రతి ఒక్కరు నీటిని పొదుపుగా వాడాలని నీరు వేస్ట్ కాకుండా ఇంకుడు గుంతలు నిర్మించాలని వ్యవసాయదారుడు కూడా బిందు సేద్యన్ని అలవాటు చేసుకోవాలని నీటి యొక్క విశిష్టతను వివరించారు ముఖ్యంగా వేసవికాలంలో తగిన జాగ్రత్తలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వడదెబ్బ నివారణ గురించి వివరించారు అలాగే పక్షులకు జంతువులకు నీటిని అందించాలని కోరారు పాఠశాల హెచ్ఎం కుర్సీద్ బేగం మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులకు రాట పుస్తకాలు పెన్నులు అందించిన బ్రహ్మానందచారికి కృతజ్ఞతలు తెలిపారు నీటి యొక్క విశిష్టత విద్యా విశిష్టత వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు పాఠశాల కమిటీ చైర్మన్ వినోద్ కుమార్ అంగడి వాడి టీచర్లు మేరీ ఆయా మహాలక్ష్మి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు విద్యార్థులకు రాత పుస్తకాలు పెన్నులు బ్రహ్మానందచారి పంపిణీ చేశారు

# ఘర్షణకు దారి తీస్తున్న రీ సర్వేలు



**బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 4:** సర్వే అధికారులు గ్రామాలలో నిర్వహిస్తున్న రీ సర్వేలు ఘర్షణలకు దారితీస్తున్నాయి. బుధవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న లింగాపురం గ్రామంలో జరిగిన సంఘటనే ఇందుకు తార్కానంగా నిలుస్తుంది. గ్రామస్తుల ద్వారా అందిన సమాచారం మేరకు లింగాపురం గ్రామంలోని సర్వే నెంబరు 771 నుండి 781 సర్వేనెంబర్ వరకు భూములకు సంబంధించి సర్వే చేస్తున్నట్లు అధికారులు రైతులకు కబురు పంపడం జరిగింది. సర్వే నంబరు 778లో రామిరెడ్డి అనే రైతు పొలాన్ని సర్వే చేస్తుండగా నాకు కూడా అందులో 22 సెంట్లు పొలం ఉందని గ్రామ సర్వే జాషువాతో రామిరెడ్డి తమ్ముడు గోపాల్ రెడ్డి వాదనకు దిగినట్లుగా తెలుస్తూ ఉంది. ఈ విషయంపై వివాదం చెలరేగి ఇరువురు సోదరులు పొలంలోనే ఘర్షణకు దిగినట్లుగా తెలుస్తోంది. ఇరువురు అన్నదమ్ములు పొలంలోనే కొట్టుకోవడంతో గోపాల్ రెడ్డి అనే రైతుకు తలకు గాయమైందని తెలుస్తోంది. ఈ సంఘటనను వెంటనే సర్వేర్ తాసిల్దార్ పద్మావతమ్మకు సమాచారం అందజేశారు. అయితే ఈ సర్వే నెంబరు వివాదాస్పదమైనదిగా గుర్తించినట్లుగా తెలుస్తోంది.

# చంద్రపల్లిలో వివాహ వేడుకకు హాజరైన టిడిపి నేత లక్ష్మీనారాయణ



**నంది పత్రిక -ప్యాపిలి** ప్యాపిలి మండలం చంద్రపల్లి గ్రామంలోని హరిజన వాడలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు గిడ్డన్న మనవడి వివాహ శుభకార్యానికి మండల టిడిపి సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వధూవరులను ఆశీర్వదించిన అనంతరం లక్ష్మీనారాయణ యాదవ్ మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్త కుటుంబంలో తాము ఒక సభ్యుడిలా ఉంటామని, వారి సుఖదుఃఖాల్లో భాగస్వాములు కావడమే తెలుగుదేశం పార్టీ సంప్రదాయమని పేర్కొన్నారు. గిడ్డన్న కుటుంబంతో పార్టీకి ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు.

# జిల్లాలో పట్టాదారు పాస్ పుస్తకాలు వెరిఫికేషన్ చేసి నిర్ణీత గడువులో రైతులకు పంపించేయడం జరుగుతుంది

**జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి**





**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 4 నంది పత్రిక** రాష్ట్ర ప్రభుత్వం భూ పరిపాలన శాఖ ముఖ్య కమిషనర్ జి.జయలక్ష్మి ఏపీ సచివాలయం నుండి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం ద్వారా సమీక్షిస్తూ పీజీఆర్ఎస్ వినతులు రీ ఓపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి నెలలో నిర్దేశించిన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. భూమికి సంబంధించి గ్రౌండ్ ట్రూత్నింగ్ వెంటనే ఇ కె వై సి చేయించాలన్నారు. రీ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతుల్లో అవగాహన పెంచి నిర్ణయించిన గడువు లోగా రీ సర్వే పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తహసిల్దాలను, సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, ఆర్డీవోలు కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, దాసిరాజు, పాల్గొన్నారు.

# గడ్డివామి దగ్ధం 40 వేల నష్టం



**బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 4** : బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న లింగాపురం గ్రామంలో బుధవారం నాడు జరిగిన ఒక అగ్ని ప్రమాదంలో పశువులకు సంబంధించిన గడ్డివామి పూర్తిగా కాలిపోయింది. లింగాపురం గ్రామానికి చెందిన రేపు శిలువయ్య తన పశువుల కొరకు నిలువ ఉంచుకున్న గడ్డివాము ప్రమాదవశాత్తు పూర్తిగా కాలిపోయింది. తర్వాత గ్రామ ప్రజలు అగ్నిమాపక దళ సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే వారు ఇక్కడికి చేరుకొని మంటలను ఆర్పి వేసే ప్రయత్నం చేశారు. గడ్డివామి కాలిపోవడం వల్ల 40,000 వరకు నష్టం సంభవించిందని రేపు సిలువయ్య ఆందోళన వ్యక్తం చేశాడు

# తాడేపల్లిగూడెం, తణుకు ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో జనరల్ కేటగిరిలో మద్యం బార్లు లాటరీ పద్ధతి ద్వారా కేటాయింపు.







## జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 4 నంది పత్రిక** భీమవరం కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరం నందు బుధవారం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెంలో ఒకటి, తణుకులో ఒకటి మొత్తం రెండు మద్యం బార్లను జనరల్ కేటగిరీలో లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేసి కేటాయించడం జరిగింది. తాడేపల్లిగూడెం మద్యం బార్ కు లాటరీ పద్ధతి ద్వారా తాటికాయల వీరన్న ఎంపిక కాగా, రిజర్వ్ వన్ అండ్ టు అభ్యర్థులుగా జి.అయ్యప్ప, తిరుమల వెంకట నరసింహాచార్యులు ఎంపికకావడం జరిగింది. ఒకవేళ తాటికాయల వీరన్న నిర్ణీత ఫీజు చెల్లింపు చేయని పక్షంలో, వరుస క్రమంలో రిజర్వ్ అభ్యర్థులకు బార్లు కేటాయింపు జరుగుతుంది. తణుకు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఒక మద్యం బార్ కు ఎం.దానారావు ఒక్కరే నాలుగు దరఖాస్తులు వేయడంతో వారిని ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ అధికారి ఆర్.వి ప్రసాద్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్లు కె.బలరామరాజు, కళ్యాణ్ చక్రవర్తి, రమేష్, మణికంఠ రెడ్డి, స్వరాజ్యలక్ష్మి, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లాలో 16 గ్రామాలలో 1983 పట్టాదారు పుస్తకాలు పంపిణీ చేశాము: జిల్లా కలెక్టర్ కే వెట్రీ సెల్వి



**ఏలూరు, బ్యూరో చీఫ్ మార్చి , 4 : నంది పత్రిక** ఏలూరు జిల్లాలోని 16 గ్రామాలలో 1983 పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేశామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రాష్ట్ర ప్రభుత్వ భూపరిపాలన శాఖ ముఖ్య కమీషనర్ జి. జయలక్ష్మి కి తెలియజేసారు. ఏపీ సచివాలయం నుండి బుధవారం పిజిఆర్ఎస్ వినతుల పరిష్కారం, రెవిన్యూ క్లినిక్ లు, మ్యుటేషన్లు, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, రీ సర్వే, డిజిటల్ రెవిన్యూ రిజిస్ట్రీ, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో సిసిఎల్ఏ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ జయలక్ష్మి మాట్లాడుతూ పీజీఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులు రీ ఓపెన్ కాకుండా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, మార్చి నెలలో నిర్దేశించిన పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీకి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ 22ఏ భూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పిజిఆర్ఎస్ వినతులు రీ ఓపెన్ కాకుండా చర్యలు తీసుకుంటున్నామని, రెవిన్యూ క్లినిక్ లు నిర్వహించి రెవిన్యూ శాఖ కు సంబంధించి ప్రజలనుండి అందిన వినతుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, ఆర్డీఓ లు, ప్రభృతులు పాల్గొన్నారు.

# బ్రహ్మంగారి మఠంలో మాదిగ ముద్దుబిడ్డల జంట హత్య

## రిలే నిరాహార దీక్షలో మండల ఎంఆర్పిఎస్ నాయకులు



**అమరాపురం నంది పత్రిక న్యూస్ మార్చి 04:** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ వారి ఆదేశాల మేరకు కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం బ్రహ్మంగారి మఠం మండలంలో జరిగిన ఇద్దరు మాదిగ బిడ్డల జంట హత్యలపై గత 20 రోజుల నుండి ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి ఎం ఈ ఎఫ్ జాతీయ రాష్ట్ర జిల్లా నాయకత్వం బాధిత కుటుంబాలకు అండగా ఉంటూ దోషులన్నీ శిక్షించాలని ఇప్పటికే ఉద్యమ కార్యాచరణ లో భాగంగా వారు చేపట్టిన రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో అమరాపురం మండలం ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు శివకుమార్ మాదిగ తోటి నాయకులతో కలిసి సంఘీభావం తెలిపారు. ఈ రిలే నిరాహార దీక్షకు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర అధ్యక్షులు వై కే విశ్వనాథ్ మాదిగ, ఎంఎస్పి జాతీయ నాయకులు సొట్ట నరేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామకృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎన్ ఆర్ నరసింహప్ప మాదిగ హాజరై నిరాహార దీక్ష కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. అలానే మన మడకశిర నియోజకవర్గం నుండి అగలి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నరసింహమూర్తి, బిమ్ రాజు నువ్వు పాల్గొన్నారని ఆయన తెలిపారు.

# వ్యాపారస్తులు వంట నూనెలు, పప్పులు కృత్రిమ కొరత సృష్టించి, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు.



## రైతు బజార్లో అమ్మే కూరగాయల ధరలు కన్నా బహిరంగ మార్కెట్ లో అత్యధిక ధరలకు అమ్మకాలు జరిపే వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలి జిల్లాలో వంట నూనెలు, నిత్యవసర వస్తువులు నిల్వలు సమృద్ధిగా ఉన్నాయి. జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి.

**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 4 నంది పత్రిక** కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు బుధవారం జిల్లా పౌర సరఫరాలు, జిల్లా ప్రణాళిక శాఖ, మార్కెటింగ్ శాఖ అధికారులు, వంట నూనెలు, పప్పులు హోల్‌సేల్ రిటైల్ వ్యాపారస్తులతో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి వంట నూనెల ధరలు, పప్పులు, కూరగాయల ధరల పెరుగుదలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వివిధ మండలాలలో వంటనూనెలు హోల్ సేల్, రిటైల్ ధరల వ్యత్యాసం, కందిపప్పు, ఎండుమిర్చి హోల్ సేల్ రిటైల్ అమ్మకాలపై వ్యాపారస్తులను అడిగి తెలుసుకున్నారు. గ్రేడ్ వన్ కందిపప్పు కిలో రూ.130 - 132, పామాయిల్ కిలో రూ.115, ఎండుమిర్చి రూ.250 - 260 ధరలకు మించి అమ్మకూడదని ఎక్కడైనా అధిక ధరలకు అమ్మినట్లయితే జిల్లా పౌరసరఫరాల అధికారికి ఫిర్యాదు చేయాలన్నారు. గత సంవత్సరం కన్నా కందిపప్పు, పామాయిల్ ధరలు తక్కువగానే ఉన్నాయని వర్తకులు జాయింట్ కలెక్టర్ కు తెలియజేశారు. వంట నూనెల ప్యాకెట్లు వివిధ కొలమానాలు, వివిధ ధరలతో మార్కెట్లో ఉండడంవల్ల వినియోగదారులకు అర్థం కావడం లేదని వ్యాపారస్తులు జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై తగు పర్యవేక్షణ చేయాలని పౌరసరఫరాల అధికారిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో వంట నూనెలు, పప్పులు సరిపడినన్ని నిల్వలు మార్కెట్లో ఉన్నాయని వినియోగదారులు పెద్ద మొత్తంలో కొనుగోలు చేయనవసరం లేదని జాయింట్ కలెక్టర్ సూచించారు. జిల్లాలో భీమవరం, పాలకొల్లు, నరసాపురం రైతు బజార్లు నిర్వహణలో ఉన్నాయని, ప్రతి నియోజకవర్గంలో ఒక రైతు బజారు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జాయింట్ కలెక్టర్ మార్కెటింగ్ శాఖ అధికారిని ఆదేశించారు. ఈ సందర్భంగా రైతు బజార్లలో కూరగాయల ధరలు గత మాసం కన్నా తక్కువగానే ఉన్నాయని, అన్ని రకాల కూరగాయలు సామాన్యులకు అందుబాటులో ఉన్నాయని మార్కెటింగ్ శాఖ అధికారి జాయింట్ కలెక్టర్ కు తెలిపారు. జిల్లాలో ఎక్కడా కూడా కూరగాయలు అధిక ధరలకు విక్రయాలు జరిగినట్లు తెలిస్తే తనిఖీలు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అలాగే, నిత్యావసర వస్తువుల ధరలపై వినియోగదారుల నుండి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. జిల్లాలో వంటనూనెలు, నిత్యవసర వస్తువుల ధరలపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఎన్.సరోజ, జిల్లా మార్కెటింగ్ శాఖాధికారి కె.సునీల్ కుమార్, సిపిఓ కె.శివ పార్వతి, ఎస్టేట్ అధికారి పి.కళ్యాణ్, వివిధ మండలాల నుండి హోల్ సేల్, రిటైల్ వర్తకులు, తదితరులు పాల్గొన్నారు.



# అనుమానపూరితమైన దళిత యువకుల హత్యలపై న్యాయం కోరుతూ ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన




**బద్వేల్, మార్చి 4)( నంది పత్రిక ):** ఇటీవల వరుసగా చోటుచేసుకుంటున్న దళిత యువకుల ఆత్మహత్యల ఘటనలపై ప్రభుత్వం వెంటనే సంపూర్ణ విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు బద్వేల్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిర్వహించిన దీక్ష కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రచార ప్రధాన కార్యదర్శి ముత్యాల ప్రసాద్ రావు పాల్గొని మాట్లాడుతూ, దళిత యువతను వేధింపులు, అన్యాయాలు ఆత్మహత్యల దిశగా నెట్టుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.బి.కోడూరు మండలం మాల మహానాడు అధ్యక్షులు చాటకొండు విజయరావు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని, బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.ప్రభుత్వం ప్రత్యేక విచారణ కమిటీని ఏర్పాటు చేసి, ప్రతి ఘటన వెనుక ఉన్న కారణాలను బహిర్గతం చేయాలని, బాధిత కుటుంబాలకు తక్షణమే ఆర్థిక సహాయం, న్యాయ పరిరక్షణ కల్పించాలని వారు కోరారు. సమాజంలో సమానత్వం, భద్రత లేకపోతే అభివృద్ధి సాధ్యం కాదని పేర్కొంటూ, దళితులపై జరుగుతున్న దాడులు, వేధింపులపై ప్రభుత్వం సున్నితంగా కాకుండా కఠినంగా స్పందించాల్సిన అవసరం ఉందని నాయకులు హితవు పలికారు. ఈ ఉద్యమం ద్వారా దళిత యువతకు భరోసా కలిగేలా, భవిష్యత్తులో ఇలాంటి విషాద ఘటనలు పునరావృతం కాకుండా న్యాయబద్ధమైన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# డెలివరీ బాయ్ దిలీప్ హత్య మానవ హక్కుల ఉల్లంఘనే నిందితులకు కఠిన శిక్ష విధించాలి

## హ్యూమన్ రైట్స్ సభ్యులు

**పోరుమామిళ్ల / కాశినాయన, మార్చి 4(నంది పత్రిక ):** కాశినాయన మండలం గంగనపల్లి గ్రామానికి చెందిన కందుల దిలీప్ ఫ్లిప్కార్ట్ డెలివరీ బాయ్‌గా పని చేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.దాదాపు రెండు వారాల క్రితం గుర్తుతెలియని దుండగులు దిలీప్‌పై పెట్రోల్ పోసి నిప్పంటించిన దారుణ ఘటన స్థానికంగా కలకలం రేపింది. తీవ్రంగా గాయపడిన దిలీప్‌ను తొలుత పోరుమామిళ్ల ప్రభుత్వాసుపత్రికి, అనంతరం కడప (రిమ్స్) ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో తిరుపతికి తరలించినప్పటికీ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు.మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకురాగానే గ్రామంలో



తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.మార్చి రెండవ తేదీన "దిలీప్‌కు న్యాయం జరగలేదు" అంటూ ఎమ్మార్పీఎస్ నాయకులు, కుటుంబ సభ్యులు పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ ఎదుట శవాన్ని ఉంచి ఆందోళనకు ఇక నిమిషం కూడా తెలిసిందే.ఈ ఘటనపై పోరుమామిళ్ల ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు చీఫ్ గంగన్న, సెక్రటరీ ఫణిరావు, ప్రెస్ సెక్రటరీ ప్రవీణ్ స్పందిస్తూ "ఒక పేద కుటుంబానికి ఆధారమైన యువకుడిని సజీవదహనం చేయడం మానవ హక్కులపై జరిగిన దాడి అన్నారు. ఇది కేవలం హత్య కేసు మాత్రమే కాదుడ సమాజానికి హెచ్చరికగా మారిన ఘటన.నిందితులను వెంటనే అరెస్ట్ చేసి, ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరిపించి కఠిన శిక్ష విధించాలి.చట్టం ముందు ధనికుడు పేదవాడు అనే తేడా ఉండకూడదు. బాధిత కుటుంబానికి ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం, ఉద్యోగ భరోసా కల్పించాలి." అని స్పష్టం చేశారు. దిలీప్ మరణించే ముందు ఇచ్చిన వాగమూలాన్ని బట్టి తన ఫోన్ డేటాలో ఎవరెవరి నంబర్లు ఉన్నాయో డీటెయిల్స్ తీసుకొని, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, నిజమైన నిందితులను బయటకు తీసుకురావాలని, బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం చేయాలని హ్యూమన్ రైట్స్ సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి.

# పంచగ్రామాల సమస్యలను పరిష్కరించండి

సింహాచలం దేవస్థానం పరిసరాల్లోని పంచగ్రామాల సమస్యపై విశాఖపట్నం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అసెంబ్లీలో ప్రశ్నించారు. దశాబ్దాలుగా ఈ సమస్య పెండింగ్‌లో ఉందని అన్నారు. పంచగ్రామాలు ఐదు వేర్వేరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఉన్నాయని తెలిపారు. 1996లో అప్పల సూర్యనారాయణ ఆధ్వర్యంలో హౌస్ కమిటీ ఏర్పాటు చేశారని... ఆ తర్వాత 2000లో 578 జీఓ, 2019లో 229 జీఓలు జారీ చేశారన్నారు. పంచగ్రామాల్లో రైతుల సమస్యలతో పాటు ఇళ్లు నిర్మించుకున్న వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన సభలో తెలిపారు. ఆంధ్రా యూనివర్సిటీలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో 100 రోజుల్లో సమస్య పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. 100 గజాల లోపు స్థలం ఉచితంగా ఇచ్చేలా, అంతకంటే ఎక్కువ ఉంటే డబ్బు చెల్లించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. అయితే కొందరు కోర్టుకు వెళ్లడంతో సమస్య మళ్లీ మొదటికి వచ్చిందని ఆయన తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించకపోతే చరిత్ర క్షమించదన్నారు. రెవెన్యూ, దేవాదాయ శాఖ మంత్రులు కూర్చొని తక్షణం ఈ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఈ ప్రశ్నకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సమాధానమిస్తూ... గతంలో అసెంబ్లీ హౌస్ కమిటీ, మంత్రివర్గ ఉపసంఘాలు నివేదికలు ఇచ్చాయని తెలిపారు. వాటి ఆధారంగా జీఓలు ఇచ్చినా అమలు కాలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించే ఆలోచనలో ఉందని, ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలతో సమగ్ర విధానం రూపొందించిం దని వివరించారు. కొందరి భూములు క్రమబద్ధీకరించిన తర్వాత మళ్లీ కోర్టుకు వెళ్లడంతో సమస్య తలెత్తిందని మంత్రి చెప్పారు.

# ప్రపంచ శాంతి కోసం ప్రతి ఒక్కరూ ప్రార్థించాలి



## నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 4 ( నంది పత్రిక )** నంద్యాల... ప్రపంచంలో శాంతి నెలకొనాలని, యుద్ధాలు ఆగిపోవాలని కోరుకుంటూ ప్రతి ఒక్కరూ ప్రార్థనలు చేయాలని నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పిలుపునిచ్చారు. మంగళవారం నంద్యాలలోని నౌమన్ గ్రౌండ్‌లో అత్యంత వైభవంగా జరిగిన 'యేసుకృప పండుగలు' ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొందని, ప్రపంచ శాంతి కోసం భక్తులందరూ ఐక్యంగా ప్రార్థించాలని కోరారు. మైనారిటీ శాఖ మంత్రిగా తన తండ్రి ఫరూక్ గారు చర్చీలకు, మసీదులకు ఎంతో మేలు చేస్తారని, త్వరలోనే సమాధుల తోట మంజూరు అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న నంద్యాల మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న మాట్లాడుతూ.. నంద్యాల మున్సిపాలిటీని ఒక కుటుంబంగా భావిస్తున్నానని, నగరాభివృద్ధి కోసం అందరూ ప్రార్థించాలని కోరారు.

యేసుకృప మినిస్ట్రీస్ అధినేత అందనం సుధాకర్ ప్రసంగిస్తూ.. దేవుడు విడిపోయిన కుటుంబాలను కలిపే వాడని, ఆధ్యాత్మిక మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని బోధించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కృపాకర్, దేవరపాటి రవికుమార్ , నాగేశ్వరరావు, సాయిరాం మరియు పెద్ద సంఖ్యలో భక్తులు, సేవకులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# కలియుగదైవం శ్రీ వెంకటేశ్వర స్వామి పై టీడీపీ నాయకుల రాజకీయం సిగ్గుచేటు.





**భగవద్గీత ను కించపరిచే విధంగా మాట్లాడిన టిటిడి చైర్మెన్ ను పదవినుంచి తొలగించాలి.**
**బీసీ సింహగర్జన లో డిమాండ్ల పరిష్కారం చేయకపోతే ఏప్రిల్ 10 ఆమరణ నిరాహార దీక్ష చేస్తా.**
**బడ్జెట్లో రాయలసీమ ప్రజక్తులకు ఒక్క పైసా నిధులు ఇవ్వకుండా రైతాంగాన్ని మోసం చేస్తున్నారు.**
**రాయలసీమ ప్రాజెక్టులు ఉన్నా రైతులకు నీరు లేకపోవడం దురదృష్టకరం**
**జిల్లాలో కూటమి నేతలు ఇసుక, మైనింగ్, లిక్కర్ వ్యాపారాల్లో బిజీ-- బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్**

నంద్యాల సిటీ బ్యూరో మార్చి 4 ( నంది పత్రిక ) కలియుగదైవం శ్రీ వెంకటేశ్వర స్వామి పై టీడీపీ నాయకులు చేస్తున్న రాజకీయం సిగ్గుచేటని,భగవద్గీత ను కించపరిచే విధంగా మాట్లాడిన టిటిడి చైర్మెన్ ను పదవినుంచి తొలగించాలి అని,రాయలసీమ ప్రాజెక్టులకు బడ్జెట్ లో పైసా నిధులు విడుదల చేయకుండా రైతులను టీడీపీ ప్రభుత్వం మోసం చేసిందని బిసివై పార్టీ అధినేత బోడే రామచంద్ర యాదవ్ ఆరోపించారు. రాయలసీమ ప్రాంతంలో పెద్ద పెద్ద సాగునీటి ప్రాజెక్టులు ఉన్నప్పటికీ రైతుల పంటలకు సరైన నీరు అందించడంలో టీడీపీ నాయకులు పూర్తిగా విఫలమయ్యారని తీవ్రంగా ఆరోపించారు. నంద్యాల జిల్లాలో అధికార పార్టీ నాయకులు ప్రజా సమస్యలను పక్కన పెట్టి ఇసుక, మైనింగ్, లిక్కర్ వ్యాపారాల్లో బిజీగా ఉన్నారని విమర్శించారు.నంద్యాల జిల్లా పర్యటనలో భాగంగా ఆయన నంద్యాల పట్టణంలోని చాణక్య లాడ్జి సమావేశ భవనంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో కృష్ణా, తుంగభద్ర, కుందూ నదులు ప్రవహిస్తున్నా ఆ నీటిని రైతులకు ఉపయోగపడేలా సంరక్షించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. కేసీ కెనాల్ ఆధునికీకరణ పనులు సక్రమంగా జరగకపోవడంతో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందడం లేదని విమర్శించారు. ప్రతి సంవత్సరం వరదల సమయంలో వేలాది క్యూసెక్కుల నీరు సముద్రంలో కలిసిపోతున్నా, ఆ నీటిని నిల్వ చేసేందుకు లేదా సద్వినియోగం చేసుకునేందుకు ప్రభుత్వాలు శాశ్వత పరిష్కారం చూపలేకపోతున్నాయని అన్నారు. మహా పుణ్యక్షేత్రాలైన శ్రీశైలం, మహానంది వంటి ప్రాంతాల్లో అభివృద్ధి పేరుతో ప్రజాప్రతినిధులు దోపిడీకి పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం సెజ్ కింద నిధులు మంజూరు చేసిన ఓర్వకల్లు ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్పడంలో కూడా టీడీపీ నాయకులు విఫలమయ్యారని పేర్కొన్నారు. నంద్యాల జిల్లా వెనుకబాటుతనానికి కారణం ఎవరో ప్రజలకు బాగా తెలుసని అన్నారు.నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేసిన వ్యవహారాల్లో కూడా కొందరు టీడీపీ నాయకుల పాత్ర ఉందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీవై పార్టీకి అవకాశం ఇస్తే ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు.

అలాగే బీసీ సింహగర్జనలో ప్రకటించిన ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలకు ఎన్నికల హామీ మేరకు బీసీ అట్రాసిటీ చట్టాన్ని అమలు చేయాలని, అమరావతిలో బీసీల అభివృద్ధి కోసం వెయ్యి ఎకరాలు కేటాయించాలని, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు 44 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. బీసీల అభివృద్ధికి వారి జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలని, అందుకోసం జనగణనలో కులగణన చేపట్టాలని అన్నారు. బీసీ హాస్టళ్లలో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మెస్ ఛార్జీలు సరిపోవడం లేదని, వాటిని పెంచాలని, బీసీ కార్పొరేషన్‌కు తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను మార్చి 30వ తేదీలోగా నెరవేర్చాలని ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చినట్లు తెలిపారు.టీడీపీ ప్రభుత్వం 3 లక్షల 32 కోట్లు బడ్జెట్లో ప్రవేశపెట్టినా రాయలసీమ ప్రాజెక్టులకు ఒక్క పైసా నిధులు విడుదల చేయకుండా రైతాంగాన్ని మోసం చేసిందని విమర్శించారు.తెలుగుగంగ మరమత్తులు,అదురికరణ చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని అన్నారు.రాయలసీమ వనరులు దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారన్నారు. బిసివై పార్టీకి ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి ఏమిటో చూపిస్తున్నారు.రాష్ట్ర పరిస్థితి దారుణంగా ఉందని వైసీపీ,టీడీపీ పార్టీలు స్వలాభం చూసుకున్నారు కానీ అభివృద్ధిపై దృష్టి పెట్టలేదన్నారు.టీడీపీ అధికారంలోకి వచ్చి 20 నెలల్లో ఏమిసడించారని ప్రశ్నించారు.పరిశ్రమల పేరుతో భూములు బినామీల దోచిపెడుతున్నారని ఆరోపించారు.రాష్ట్రంలో టీడీపీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు.దేశంలో ఆపద్ధాలు ఆడడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ప్రావీణ్యం ఎవరికి లేదన్నారు.కలియుగదైవం వెంకటేశ్వర స్వామి ప్రసాదం పై ఆరోపణలు చేస్తూ నిచరాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు.రాష్ట్ర సమస్యలపై మాట్లాడకుండా ,తిరుమల వివాదం ముగించకుండా హిందువుల మనోభావాలు దెబ్బ తినే విధంగా రోజుకో ఆరోపణలు చేస్తూ కాలం వెల్లడిస్తున్నారన్నారు.ఇటీవల టిటిడి చైర్మెన్ పై ఆరోపణలు వస్తె నిరూపించుకోకుండా భగవద్గీత పై కించపరిచే విధంగా మాట్లాడిన చైర్మెన్ ను పదవి నుంచి తొలగించి,కేసు నమోదుచేయాలని డిమాండ్ చేశారు.టిటిడి చైర్మెన్ పదవి ప్రధాని,ముఖ్యమంత్రి పదవుల కంటే పవిత్రమైంది అన్నారు.రాష్ట్రంలోని సమస్యలపై ప్రశ్నించేవారిపై రెడ్ బుక్ రాజ్యాంగం అమలుచేస్తున్నారని అన్నారు.బ్రిటిష్ ప్రభుత్వం కంటే ఘోరంగా టీడీపీ పాలన చేస్తుందని దుయ్యబట్టారు.వైసిపి,టీడీపీ రెండు పార్టీల దోపిడీని ప్రశ్నించే పార్టీ బిసివై పార్టీ అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతామన్నారు.వైసిపి,టీడీపీ పార్టీలు బీసీ లను మోసం చేస్తున్నారని ఆరోపించారు.బీసీ సింహ గర్జనలో రాష్ట్ర సమస్యలపై మాట్లాడితే నా పై తప్పుడు ఆరోపణలు చేసిన ఘనత టీడీపీ కి దక్కుతుందన్నారు.నా వెనుక ఏ పార్టీ సపోర్ట్ లేదని స్పష్టం చేశారు.రాజకీయంలో టీడీపీ ప్రభుత్వం 40 ఏళ్లలో రాజకీయం తప్పుడు వాగ్దానాలతో ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుతుందన్నారు.మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామా రావు ను పదవిచుత్యుడిని చేసి ఆపద్ధాలలో పేటెంట్ హక్కు పొందిన నేతగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కె దక్కుతుందని ఆరోపించారు.వంగవీటి మోహన్ రంగా ను కొందరు నేతలు హత్య చేశారని నేను మాట్లాడితే వక్రీకరించి నాపై ఆరోపణలు చేశారన్నారు.వంగవీటి మోహన్ రంగా ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,టీడీపీ పార్టీనే హత్య చేసిందని సంచలన వ్యాఖ్యలు చేశారు.బీసీ ల డిమాండ్స్ టీడీపీ పార్టీ నెరవేర్చే బాధ్యత ఉందని , బీసీల రక్షణ చట్టం,అమరావతిలో బీసీ లకు వెయ్యి ఎకరాలు,44 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.టీడీపీ ప్రభుత్వం కు చెందిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎలాంటి అన్యాయాలు,అక్రమాలు చేయలేదని కాణిపాకం వినాయకునిపై ఒట్టు వేసి చెప్పగలరా,నేను చేస్తాను మీరు చేయగలరా అని సవాల్ విసిరారు.బీసీ సింహగర్జన లో బీసీల అయిదు డిమాండ్ల ఈ నెల 31లోపు పరిష్కరించకుంటే ఏప్రిల్ 10 న ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం అని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీసీవై రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారు నాగేశ్వరరావు యాదవ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమ్మరి ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి ఎస్. రఘురాముడు యాదవ్, గంగవరం యాదవ సంఘ నాయకులు సాంబశివుడు, మహేష్, ఉమ్మడి జిల్లా నాయకులు, విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.





# నంద్యాలలో ఘనంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారి ఇఫ్తార్ విందు





**ముఖ్య అతిథిగా విచ్చేసిన టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్**
**15 ఏళ్లుగా నిరంతరాయంగా కొనసాగుతున్న సేవా సంప్రదాయం**

నంద్యాల సిటీ బ్యూరో మార్చి 04 ( నంది పత్రిక ) రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారి ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులందరూ ఐక్యంగా జరుపుకునే ఈ ఇఫ్తార్ విందును మంత్రి ఫరూక్ గారు గత 15 సంవత్సరాలుగా ఒక సంప్రదాయంగా నిర్వహిస్తూ వస్తున్నారు. బుధవారం (మార్చి 4) రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా మూలాసాగరంలోని మస్జీద్-ఎ-మహ్మదీయ మరియు మస్జీద్-ఎ-కౌసర్లలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ గారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం, ఎన్ఎండి ఫయాజ్ ఇఫ్తార్ విందును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ రంజాన్ మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీక అని, కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఉండాలన్నదే ఈ విందు ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. మంత్రి ఫరూక్ గారు దశాబ్ద కాలానికి పైగా నంద్యాల నియోజకవర్గంలో మత సామరస్యం చాటేలా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తుండటం అభినందనీయమని కొనియాడారు. ఈ విందులో 31వ వార్డు టిడిపి ఇంచార్జి దీపక్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మిద్దె చిన్న ఉసేని, అజ్మీర్,జైలాన్ మరియు స్థానిక ముస్లిం పెద్దలు, మత గురువులు, టిడిపి నాయకులు మరియు భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## సబ్సిడీ విత్తనాల పంపిణీపై నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా పోరుమామిళ్లలో రైతుల ధర్నా 2002 నాటి పోరాట జ్ఞాపకాలు



పోరుమామిళ్ల మార్చి 4 (నంది పత్రిక ): 24-10-2002 తేదీన పోరుమామిళ్ల మండలంలో రైతులకు అందాల్సిన సబ్సిడీ విత్తనాలు సక్రమంగా పంపిణీ కాకపోవడాన్ని నిరసిస్తూ వందలాది రైతులతో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నిరసన జరిగింది. ఈ కార్యక్రమాన్ని అప్పటి పోరుమామిళ్ల మండలాధ్యక్షుడు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి, కమ్యూనిస్టు పార్టీ నాయకులు కీర్తిశేషులు జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు కామ్రేడ్ తిరుపతి రెడ్డి, బద్వేల్ తాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి కీర్తిశేషుడు కామ్రేడ్ అబ్దుల్ ఖాదర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ధర్నా సందర్భంగా నాయకులు అక్కడి నుంచే జిల్లా కలెక్టర్‌కు ఫోన్ ద్వారా రైతుల సమస్యలను వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్, తప్పకుండా రైతులకు సబ్సిడీ విత్తనాలు అందజేస్తామని హామీ ఇవ్వడంతో రైతులకు నచ్చచెప్పి ధర్నాను విరమింపజేశారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీతో పాటు భారత కమ్యూనిస్టు పార్టీ కలిసి అనేక పోరాటాలు చేశామని గుర్తు చేశారు. ముఖ్యంగా విద్యుత్ సమస్యలు, సబ్సిడీ విత్తనాలు, ఇళ్ల పట్టాలు, పెన్షన్లు, భవన నిర్మాణాలు, తెలుగు గంగ సాగునీరుత్రాగునీటి అంశాలపై కమ్యూనిస్టు పార్టీతో కలిసి ఉద్యమాలు సాగించామని తెలిపారు. కీర్తిశేషులు అబ్దుల్ ఖాదర్, తిరుపతి రెడ్డి నిస్వార్థంగా రైతులు, పేదల కోసం పోరాడిన నేతలుగా ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని నాగార్జున రెడ్డి అన్నారు.

## ఆస్తి పన్ను వసూలే మొదటి ప్రాధాన్యత పోరుమామిళ్లలో ప్రత్యేక డ్రైవ్ ప్రారంభం




పోరుమామిళ్ల మార్చి 4 (నంది పత్రిక ):పోరుమామిళ్ల మండలంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను వసూలును మొదటి ప్రాధాన్యతగా తీసుకుని అధికారులు కృషి చేయాలని వెంకట శేషయ్య సూచించారు. బుధవారం శ్రీ శక్తి భవనంలో మండలంలోని పంచాయతీ అభివృద్ధి అధికారులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ ఉద్యోగులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సమీక్షించారు. ఇంటి పన్ను వసూలులో గణనీయమైన ప్రగతి సాధించాలని సూచించిన ఆయన, రంగసముద్రం మరియు పోరుమామిళ్ల ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పన్ను వసూలు కోసం ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నట్లు తెలిపారు. 100 శాతం లక్ష్యం చేరే వరకు ఈ డ్రైవ్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రతిరోజూ రూ.5 లక్షల వరకు పన్ను వసూలు చేయడానికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలనిఅధికారులకు ఆదేశించారు.పంచాయతీల అభివృద్ధికి ఆదాయ వనరులు కీలకమని పేర్కొంటూ, ఈ దిశగా అధికారులు మరింత చొరవ చూపాలని కోరారు. ప్రభుత్వము నిర్దేశించిన సర్వేలు, ఇతర పనులను కూడా లక్ష్యాల ప్రకారం పూర్తి చేయాలని తెలిపారు. ఇంటి పన్ను వసూలు 100 శాతం పూర్తయ్యే వరకు పంచాయతీ రాజ్ శాఖ సిబ్బందికి సెలవులు రద్దు చేసినట్లు వివరించారు. ఇంతకు ముందు రంగసముద్రం పంచాయతీ పరిధిలో వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలకు ఇంటి పన్నుపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డితో పాటు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ మోటర్ వైర్ల దొంగల ముఠా అరెస్ట్

**1.15 లక్షల నగదు,15 కేజీల రాగి స్వాధీనం**



రుద్రవరం ప్రతినిధి మార్చి 4 (నంది పత్రిక) : నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ మరియు ఆళ్లగడ్డ ఎస్డిపిఓ ఆదేశాల మేరకు రుద్రవరం పోలీసులు దొంగల ముఠాను అదుపులోకి తీసుకున్నారు. వివిధ మండలాల్లో రైతుల బోర్ల వద్ద విద్యుత్ వైర్లను కట్ చేసి దొంగిలిస్తున్న ఏడుగురు సభ్యుల ముఠాలో నలుగురిని అరెస్ట్ చేసినట్లు సిరివెళ్ల సీఐ డి. రాము వెల్లడించారు. గత కొంతకాలంగా రుద్రవరం, మహానంది, గోస్పాడు, సిరివెళ్ల, ఆళ్లగడ్డ, దొర్నిపాడు మరియు చాగలమర్రి మండలాల్లోని పొలాల్లో పంప్ సెట్ల వైర్లు దొంగతనానికి గురవుతున్నాయి. దీనివల్ల రైతులకు ఆర్థికంగానే కాకుండా, సాగు నీరు అందక పంట నష్టం కూడా వాటిల్లుతోంది. దీనిపై వచ్చిన ఫిర్యాదుల మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు గాలింపు చేపట్టారు. బుధవారం తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో రుద్రవరం శివారులోని హెచ్.పి పెట్రోల్ బంక్ వద్ద నిందితులు ఉన్నారనే సమాచారంతో ఎస్ఐ జయప్ప, ఏఎస్ఐ భూపాల్ రెడ్డి మరియు వారి బృందం దాడులు నిర్వహించి నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో సిరివెళ్ళకు చెందిన ఇండ్ల నరసింహులు, ఇండ్ల వెంకటేశ్వర్లు,ఇండ్ల రంగయ్య, అహోబిలం కు చెందిన యాట చిన్నయ్య ఉన్నారు. మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి దాదాపు 15 కిలోల రాగి వైర్లు మరియు గతంలో దొంగిలించిన సొత్తును విక్రయించగా వచ్చిన రూ. 1,15,000 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఈ వైర్లను కొనుగోలు చేస్తున్న సిరివెళ్ల మరియు ఆళ్లగడ్డకు చెందిన గుజరీ షాపుల యజమానులైన షేక్ హుస్సేన్ బాషా, షేక్ మాలిక్ బాషా మరియు షేక్ ఖాదర్ బాషాలను కూడా అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు. దొంగలు పగలు పొలాల్లో తిరిగి ఎక్కడెక్కడ మోటార్లు ఉన్నాయో గమనిస్తారని, ఎవరైనా ప్రశ్నిస్తే "పిట్టల కోసం వచ్చాము" అని నమ్మిస్తారని సీఐ హెచ్చరించారు. రైతులు తమ పొలాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమర్థవంతంగా పనిచేసిన ఎస్ఐ జయప్ప మరియు ఇతర పోలీసు సిబ్బందిని ఉన్నత అధికారులు అభినందించినట్లు తెలిపారు.

## మాదిగలకు రాజ్యసభ సీటు ఇవ్వండి

రాజ్యసభ ఎన్నికల్లో మాదిగలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. తెలంగాణలో భర్తీకాబోతున్న రెండు రాజ్యసభ స్థానాల్లో ఓ స్థానం మాదిగలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. గత పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎస్సీ స్థానాలైన పెద్దపల్లి, వరంగల్, నాగర్ కర్నూల్ స్థానాల్లో కూడా మాదిగలకు ఎందుకు అవకాశం ఇవ్వలేదని ప్రశ్నించారు.

# కేసముద్రం కస్తూర్బా గాంధీ విద్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ.





**విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు.**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్.**

**కేసముద్రం, మార్చి 04(నంది పత్రిక):** జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అన్ని విద్యాసంస్థలు, పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలలో హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ లపై క్షేత్రస్థాయిలో పక్కా ప్రణాళికతో ప్రత్యేక అధికారులు, సంబంధిత సిబ్బంది ముందుకు సాగాలని, పిల్లలకు అందించే సౌకర్యాలలో ఎలాంటి నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలోని (కేజీబీవీ) కస్తూరిబా గాంధీ విద్యాలయంను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయంలోని స్టోర్ గది, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, స్టడీ రూమ్, పరిసరాలను పరిశీలించారు. అనంతరం తరగతి గదులలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వారికి అందిస్తున్న సౌకర్యాలు, డైట్ మెనూ, తరగతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రానున్న వార్షిక పరీక్షల నేపథ్యంలో షెడ్యూలు ప్రకారం పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులకు ఏలాంటి మానసిక ఒత్తిడి లేకుండా, వారికి అర్థమయ్యే విధంగా నూతన డిజిటల్ తరగతులు ప్రాక్టికల్స్ ద్వారా విద్యను అందించాలని, పక్కాగా డైట్ మెనూ ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం, స్నాక్స్ అందించాలని, తద్వారా పిల్లలు మంచి వాతావరణంలో విద్యను కొనసాగించి ఉత్తమ ఫలితాలు సాధించుటకు ఉపయోగపడతాయన్నారు. ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు కచ్చితంగా సమయపాలన పాటించి సిలబస్ పూర్తి చేయాలన్నారు. ప్రతి విద్యార్థిని గమనిస్తూ ఉండాలని, విద్యలో వెనుకబడిన పిల్లలను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి ప్రోత్సహించాలన్నారు. ప్రత్యేక అధికారులు ఇప్పటికే వారికి కేటాయించిన విద్యా సంస్థలలో తనిఖీలు నిర్వహించి ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించడం జరుగుతుందని, ప్రతిరోజు ఉదయం సాయంత్రం వసతిగృహాలు, విద్యా సంస్థల నివేదికలు సమర్పించాలని సూచించారు. కేజీబీవీ పాఠశాలలో పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలలో నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపల్, స్పెషల్ అధికారిణి సోమలక్ష్మిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో పని చేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి వారికి కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించాలని, లేనిపక్షంలో శాఖపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, స్థానిక తహశీల్దార్ వివేక్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.







# అహోబిలంలో ముగిసిన రాష్ట్ర స్థాయి వృషభరాజముల బల ప్రదర్శన పోటీలు

**బహుమతులు ప్రధానం చేసిన యువ నేతలు**

**గంగులపణికృష్ణారెడ్డి - గంగుల భరత్ రెడ్డి**



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 4 నంది పత్రిక** ఆళ్లగడ్డ మండలంలోని పుణ్యక్షేత్రమైన అహోబిలంలో అహోబిల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని రెండు రోజులుగా సాగిన ఉభయ తెలుగు రాష్ట్రాల రాష్ట్రస్థాయి వృషభరాజముల బల ప్రదర్శన పోటీలు బుధవారంతో ముగిశాయి. విజేతలకు బహుమతులను యువ నేతలు , గంగులపణికృష్ణారెడ్డి గంగుల భరత్ రెడ్డి లు ప్రధానం చేశారు. బుధవారం నిర్వహించిన న్యూకేటగిరి విభాగంనకు సంబంధించి విజేతల వివరాలను నిర్వాహకులు వెల్లడించారు. గుంటూరు జిల్లా మునుగోడు కు చెందిన... కోప్పూరి శ్రీనివాసరావు వృషభరాజములు 4751.6 అడుగులు లాగి మొదటి స్థానంలో,నాగర్ కర్నూల్ జిల్లా రాయవరం నాకు కు చెందిన అక్షర రెడ్డి వృషభరాజములు 4608.2 లాగి రెండవస్థానంలో నిలిచాయి. నాగర్ కర్నూల్ జిల్లా రాయవరంనకు చెందిన ధనుష్ రెడ్డి వృషభరాజములు.4560 లాగి మూడో స్థానంలో, కడప జిల్లా గొల్లపల్లికి చెందిన చంద్ర ఓబుల రెడ్డి వృషభరాజములు4513.6 లాగి నాలుగో స్థానంలో, నంద్యాల జిల్లా కోట కందుకూరు కు చెందిన గోడ నరసింహారెడ్డి వృషభరాజములు 3937.8 లాగి ఐదవ స్థానంలో, ప్రకాశం జిల్లా పుల్లల చెరువునకు చెందిన నక్క వెంకటేశ్వర్లు నక్క శ్రీనివాసులు సోదరుల వృషభరాజ్యములు 3863. లాగి ఆరో స్థానంలో నిలిచాయి. విజేతలనుగంగుల భరత్ రెడ్డి, గంగులపణికృష్ణారెడ్డిలు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యయప్రయాసలకు ఓర్చి వృషభరాజముల బలప్రదర్శన పోటీలో పాల్గొన్న యజమానులను అభినందించారు. మన సంస్కృతి సంప్రదాయాల పర్యవేక్షణకు కృషి చేస్తున్న వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బ్రహ్మోత్సవాల సమయంలో అహోబిలంలో భక్తులు యాత్రికులు రైతుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిన ఘనత వృషభరాజముల యజమానులకే దక్కుతుందన్నారు. భవిష్యత్తులోనూ ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు శివనాగిరెడ్డి,రాష్ట్ర ఎరుకల సంఘం ఉపాధ్యక్షులు నాసారి వెంకటేశ్వర్లు, ఆళ్లగడ్డ మండల పరిషత్ ఉపాధ్యక్షులు నాసారి నరసింహ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాయిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు : సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి.

**శక్తి టీమ్ ఆధ్వర్యంలో బాలికల సంరక్షణ చట్టాలపై అవగాహన.**



**నందికొట్కూరు మార్చి 4( నంది పత్రిక )** విద్యార్థి దశలోనే బాలికలు తమకు గల సంరక్షణ చట్టాలపై పూర్తి అవగాహన పెంచుకోవాలని , గుడ్ టచ్ బాడ్ టచ్ లపై అమ్మాయిల తల్లిదండ్రులు అవగాహన కల్పించాలని, అవసరమైన సమయంలో చట్టాలను మరియు పోలీసువారి సేవలను వినియోగించుకోవాలని అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి బాలికలకు సూచించారు. అమ్మాయిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. బుధవారం నందికొట్కూరు పట్టణంలోని బాలికల జిల్లా పరిషత్ హై స్కూల్ నందు శక్తి టీం, అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బాలికల సంరక్షణ చట్టాల పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి చట్టం ద్వారా బాలికలకు లభించే రక్షణ చట్టాల పైన, అదేవిధంగా పోక్సో చట్టంపై, బాల్యవివాహాల నిర్మూలన చట్టంపై, సైబర్ మోసాలు వంటి అంశాలపై, డయల్ నెంబర్స్, 100, 112, బ్యాడ్ టచ్ గుడ్ టచ్ వంటి వాటిపై అప్రమత్తమైన అంశాలపై బాలికలకు వివరించారు. విద్యార్థిని దశలోని చట్టాలపై అవగాహన పెంచుకుని, ఉన్నతమైన లక్ష్యాల సాధనలో ఎన్ని ఆటంకాలు నైనా అధిగమించి సాధించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం మహిళ ఏఎస్ఐ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు బాలికలు పాల్గొన్నారు.

# గడ్డివామి దగ్ధం - ఆరు లక్షలకు పైగా నష్టం




**సిరివెళ్ల (నంది పత్రిక)** మండల పరిధిలోని ఇసుకపల్లి గ్రామంలో దూదేకుల నాగరాజు యొక్క గేదెల ఫామ్ కు సంబంధించిన గడ్డివామీ దగ్ధం కావడంతో సుమారు ఆరు లక్షల వరకు నష్టం వాటిలినట్లు బాధిత రైతు విలపించారు. మూగజీవాల పశుగ్రాసం కోసం 600 పశుగ్రాసం కట్టలు వామి వేసుకొని నిలువ చేసుకోగా అగ్నికి ఆహుతి అయినట్లు విలపించారు. శిరివెళ్ల మండలంలోని సరిహద్దు గ్రామం అయినటువంటి ఇసుకపల్లె నుండి అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించగా సకాలంలో రాకపోవడంతో గ్రామంలోని రైతులు తమ తమ వ్యవసాయ బోర్ల ద్వారా నీటిని మళ్లించి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. సుమారు గంట తరువాత అగ్నిమాపక యంత్రం వచ్చి రెండు గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారని గ్రామస్తులు తెలియజేశారు. మూగజీవాల పశుగ్రాసం ఖాళీ బూడిద అయిన కారణంగా బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలని పంటల సాగు చేస్తున్న రైతన్నలు ఓరి జొన్న వంటి పశుగ్రసానికి నిప్పు పెట్టకుండా మూగజీవాల ఆకలి తీర్చే విధంగా మానవతా దృక్పథంతో స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇసుకపల్లి గ్రామస్తులు తెలియజేశారు.

# ఈ యుద్ధంతో ఆర్థిక సంక్షోభం తప్పదా ?

వరుస యుద్ధాలు ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్తను అతలాకుతలం చేస్తున్నాయి. భారత్ లాంటి పేదదేశం మరింత కుంగిపోయేలా చేస్తోంది. కరోనాతో మొదలైన దాడి ఇప్పుడు గల్ఫ్ యుద్ధంతో తారాస్థాయికి చేరుకుంది. ఇరాన్పై ఇజ్రాయిల్, అమెరికాల దాడితో చమురుత సంక్షోభంతో దారుణ పరిస్థితి మొదలు కానుంది. ఇది తరవాత క్రమంగా నిత్యాసవరాలు, కూరగాయలు, మందులపై పడనుంది. అన్నింటికీ మూలం చమురు కనుక ఈ యుద్దంతో చమురు సంక్షోభం తప్పేలా లేదు. ఇరాన్పై అమెరికా, ఇజ్రాయెల్ దాడి భారత ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా ప్రభావితం చేయనుంది. ఈ యుద్ధంతో చమురు ధరలు కొండెక్కి. వాణిజ్య లోటు, ద్రవ్యోల్బణం భారీగా పెరిగే ప్రమాదం ఉందన్న ఆందోళన కలుగుతోంది. భారత ఆర్థిక వ్యవస్థపై ఈ యుద్ధ ప్రభావం తోణమే ప్రారంభమవుతుందని పలువురు నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా ఈ సెగ సామాన్యులకు కూడా త్వరగానే తగలబోతోంది. హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో ఎగుమతులు, దిగుమతులు నిలిచిపోయాయి. హోర్ముజ్ జలసంధిని మూసివేయడం

ద్వారా సరుకు రవాణా ఆగిపోవడం ఖాయం అయ్యింది. ఏతావాతా అది మన జేబులు చల్లుపెట్టడం, ధరలపై ప్రభావం చూపడం తద్వారా మన వంటింటికి కూడా తీవ్ర ఇబ్బందులను కలిగిస్తుందనడంలో సందేహం లేదు. మనకు అవసరమైన సోయా, సన్ ఫ్లవర్ వంటి వంట నూనెలు, పప్పు దినుసులను ఇతర దేశాల నుంచి భారీగా దిగుమతి చేసుకుంటున్నాం. అర్జెంటీనా, బ్రెజిల్, అమెరికా నుంచి సోయా ఆయిల్, ఉక్రెయిన్, రష్యాల నుంచి సన్ ఫ్లవర్ ఆయిల్ దిగుమతవుతున్నాయి .వంట నూనెలను తీసుకొచ్చే నౌకలు సూయజ్ కెనాల్, హోర్ముజ్ జలసంధి మీదగా రావాలి. ఇరాన్ ఇప్పటికే హోర్ముజ్ జలసంధిని మూసి వేసింది. దీంతో వీటిని తీసుకొచ్చే నౌకలు మరింత దూరం ప్రయాణించి మన రేవులకు చేరాలి. దీంతో రవాణా ఖర్చులు భారీగా పెరిగి ధరల పెరుగుదల మీద తీవ్ర ప్రభావం పడనుంది. అలాగే ముడిచమురు దిగుమతుల ప్రభావం వల్ల వంట గ్యాస్ ధరలు కూడా భారీగా పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. మనదేశం ప్రతి ఏటా 5-6 మిలియన్ టన్నుల మేర కందిపప్పు, పెసరపప్పు వంటి పప్పు ధాన్యాలను మయన్మార్, కెనడా, ఆఫ్రికా నుంచి దిగుమతి చేసుకుంటోంది. నిజానికి మనదేశంలో పప్పు దినుసులు విపరీతంగా పండుతున్నా ఎందుకనో దిగుమతులు చేస్తున్నాం. వీటిని దేశీయంగా పండిస్తున్నా ధరలు రావడం లేదు. రైతులను ప్రోత్సహించడం లేదు. కందులు, సోయా అమ్ముకోలేక ఏటా రైతులు నానా యాతన పడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ఈ సందర్భంగా అయినా దేశీయ పంటలను ప్రోత్సహిస్తే మంచిది. పప్పులు, నూనె ధాన్యాలకు మన నేలలు అనుకూలం. ఇకపోతే ఇరాన్ ఆంక్షలతో హోర్ముజ్ జలసంధి స్థంభించిన కారణంగా వీటిని తీసుకొచ్చే నౌకలు కూడా మరో మార్గంలో ఎక్కువ దూరం ప్రయాణించాల్సి ఉంటుంది. ఫలితంగా రవాణా ఖర్చులు, బీమా ఖర్చులు భారీగా పెరిగి వాటి ప్రభావం రిటైల్ కొనుగోలుదారులపై పడుతుంది. అలాగే మనం వాడే జీడిపప్పు, పిస్తా, ఎండు ద్రాక్ష, ఆప్రికాట్ వంటి డ్రైఫ్రూట్స్, నట్స్ ధరలు కూడా భారీగా పెరిగే ప్రమాదముంది. వీటిని ఎక్కువగా ఇరాన్, అఫ్గానిస్థాన్ నుంచే దిగుమతి చేసుకుంటున్నాం. ఇరాన్ యుద్ధంలో తలమునకలై ఉంది. మరోవైపు అఫ్గనిస్థాన్ కూడా పాకిస్థాన్తో తలపడుతోంది. ఈ నేపథ్యంలో వీటి దిగుమతులు కూడా ప్రభావితమవుతాయి. హోర్ముజ్ జలసంధిపై ఆంక్షలు తొలగితే కొంత ఊపిరిపీల్చుకోగలుగుతారు. నిజానికి దేశంలో పంటలు పండుతున్నా దిగుమతులు విపరీతంగా చేసుకుం టున్నాం. దిగుమతులపై ఆంక్షలు విధిస్తే దేశీయంగా మన ఉప్పులు, పప్పులు కొనుగోలు చేసుకోవచ్చు. రైతులను ఈ దిశగా ప్రోత్సహించే చర్యలు కరువయ్యాయి. దిగుమతుల దాడుల కారణంగానే ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలతో పాటు భారత్నూ పేదరికం పట్టి పీడిస్తోంది. 147కోట్ల దేశ జనాభాలో నేటికీ 28 శాతం మంది పేదరికంలోనే మగ్గుతున్నారని ఇటీవలి అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత్ పేద దేశం కాదని, భారతీయులే పేదవారనే అభిప్రాయం ఉంది. పాలకుల దృష్టి లోప కారణంగా మనదేశంలో పేదలు ఎదగడం లేదు. నిత్యావసరాలు వారికి అందడం లేదు. ఔషధాల ధరలు విపరీతంగా పెరిగాయి. విద్య, వైద్యం అందకుండా పోతోంది. వీటి గురించి పాలకులు ఆలోచన చేయడం లేదు. ఇప్పుడు యుద్ధం పుణ్యమా అని అన్న రకాల వస్తువుల ధరలు పెరగడం ఖాయంగా కనిపిస్తోంది. డబ్బున్న పాలకులు ఉండడం వల్ల వారికి పేదరికం అర్థం కావడం లేదు. పేదరికం సామాజిక రుగ్మతగా గుర్తించడం లేదు. ఆకలి, జీవన ఒత్తిళ్లు ఒక కుటుంబాన్ని ఎలా నిస్తేజంగా మార్చుతాయో, నిశ్శబ్దంగా వారి ప్రాణాలనే ఎలా మింగేస్తున్నాయో ఆయా సందర్భాల్లో జరుగుతున్న అనేకానేక ఆత్మహత్యలు ధృవీకరిస్తున్నాయి. బ్రిటిష్ పాలన నాటికంటే ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరిగాయని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. దేశ సంపదలో సగానికి పైగా సంపద కేవలం 10శాతం మంది కుబేరుల దగ్గర పోగయ్యింది. మోడీ పాలనలో రూపాయి విలువ చరిత్రలో కనివిని ఎరుగనంత పతనావస్థకు దిగజారింది. పేదలు మరింత పేదలుగా కావడానికి, మధ్య తరగతి వర్గం పేదరికంలోకి జారిపోవడానికి ప్రధానకారణం వ్యవసాయ క్షీణత, నిరుద్యోగం, విద్య, వైద్యం అత్యంత ఖరీదైనవిగా మారడం అని నిపుణులు చెబుతున్నారు. ఈ దశలో మనం సంస్కరణలకు దిగాలి. ఆహారా ధాన్యాల దిగుమతులను తగ్గించుకోవాలి. దేశీయంగా ప్రోత్సాహకాలు ఇవ్వాలి.

దేశీయ వస్తువులను వాడాలనడం కాదు..దేశీయ ఆహారాలనే వాడలనే నినాదం రావాలి. ఈ యుద్ధంతో అయినా పాలకుల ఆలోచనా తీరు మారాలి. లేకుంటే సంక్షోభంలో కూరుకుపోవడం ఖాయం. అభివృద్ధి చెందుతున్న భారత్ వంటి దేశాల్లో ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, సామాజిక సమస్యలు పేదరికానికి కారణమౌతున్నాయి. ఇవి ఒకదానితో ఒకటి ముడిపడి వుంటాయి. గత కొన్ని దశాబ్దాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనకు అనేక ప్రణాళికలు రూపొందిస్తున్నా వాటి ఫలాలు, ఫలితాలు పేదలకు చేరడంలేదు. కారణం అవి సరిగా లేకపోవడం లేదా, అమలులో లోపాలు ఉండడమే కారణంగా చూడాలి.

ప్రపంచ యుద్దాలతో మనం మారాలి. స్వయం సమృద్ధి దిశగా నడవాలి. సంక్షోభాలను ఎదుర్కొనేలా నిలబడగాలి. అప్పుడే దేశం ఆర్థికంగా నిలబడుతుంది.

# ఇరాన్ నేతగాఖమేనీ కుమారుడు ముజ్తబా?

అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీఖమేనీ మరణించడంతో ఇరాన్ తదుపరి నాయకత్వంపై సందిగ్ధం నెలకొంది. ఎవరు పగ్గాలు అందుకుంటారన్న చర్చలో ఖమేనీ కుమారుడే ముందువరసలో ఉన్నట్లు సమాచరం. ఇప్పుడా పాలనా పగ్గాలను ఖమేనీ కుమారుడు ముజ్తబా హాళస్సేనీ ఖమేనీకి అప్పగించినట్లు వార్తలు వెలువడుతున్నాయి. గతంలో ప్రభుత్వ పదవిని నిర్వహించిన అనుభవమేదీ లేని ముజ్తబా.. త్వరలోనే సుప్రీంలీడర్ గా బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం. ఆయతుల్లా అలీ ఖమేనీ రెండో కుమారుడే ముజ్తబా. 1969లో ఇరాన్లోని మషాద్లో జన్మించారు. ముజ్తబా పదేళ్ల వయసులోనే ఇరాన్ రాజు మహమ్మద్ రెజా పహ్లావీకి వ్యతిరేకంగా 1979లో ఇస్లామిక్ విప్లవం జరిగింది. ఆ సమయంలో ఖమేనీ కుటుంబం రాజకీయంగా ఎదిగింది. ఆ తర్వాత వీరి కుటుంబం టెహ్రాన్లో స్థిరపడింది. కోమ్లోని సెమినరీస్లో మత విద్యను అభ్యసించిన ముజ్తబా ÷-లకెరికల్ ర్యాంక్కు చేరుకున్నారు. కానీ, అత్యున్నత ర్యాంక్ అయిన ఆయతుల్లాను అందుకోలేకపోయారు. అయినా సుప్రీంలీడర్ కార్యాలయంలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తిగా మారారు. 1980ల్లో జరిగిన ఇరాన్-ఇరాక్ యుద్ధంలో ముజ్తబా పాల్గొన్నాడు. ఆ అనుభవమే ఇరాన్ సైన్యానికి ఆయనను దగ్గర చేసింది. ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్జీసీ)తో ఆయనకు బలమైన సంబంధాలు ఉన్నాయి. ముజ్తబాకు సుప్రీం పదవి దక్కడానికి ఇదీ ఓ కారణమై ఉండొచ్చని రాజకీయ విశ్లేషకులు చెబుతుంటారు. సాధారణంగా సుప్రీంలీడర్ నియామకాన్ని చేపట్టేందుకు 88 మంది షియా మత పెద్దలతో కూడిన కమిటీ (అసెంబ్లీ ఆఫ్ ఎక్స్పర్ట్స్) ఉంటుంది. ఇందులో సభ్యులను ప్రత్యక్ష ప్రజా ఓటింగ్ ద్వారా ఎన్నుకుంటారు. వారసత్వ రాజకీయాలను ప్రోత్సహించడం మత సిద్ధాంతాలకు విరుద్ధమని ఈ కమిటీ భావిస్తుంది. ఈ క్రమంలోనే ప్రస్తుతం ముజ్తబా నియామకానికి ఈ కమిటీలోని కొందరు సుముఖంగా లేరని, కానీ ఐఆర్జీసీ ఒత్తిడితోనే ఆయనకు పగ్గాలు అప్పగించేందుకు నిర్ణయం తీసుకున్నారని సమాచారం. ముజ్తబా ఇప్పటివరకు ఇరాన్లో అధికారిక పదవులేవీ చేపట్టలేదు. బహిరంగ ప్రసంగాల్లోనూ అరుదుగా కన్పించేవారు. అయినా రాజకీయ నియామకాలు, పాలనాపరమైన నిర్ణయాల్లో తెర వెనుక కీలక పాత్ర

# విద్యార్థి తల్లిదండ్రులారా మేల్కొందాం..! మన పిల్లల భవిష్యత్తు కోసం గళమెత్తుదాం..!

రాష్ట్రంలోని ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రుల దుస్థితిపై "ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఫాపాఫా)" బహిరంగ లేఖ.

**మన బ్రతుకులు బిచ్చగాళ్ల బ్రతుకు అయింది..** చదువుకుంటే బ్రతుకులు మారుతాయని ఆశపడ్డ తల్లిదండ్రులకు, చదువే ఇప్పుడు ఒక పెద్ద భారంగా, శాపంగా మారుతోంది. డిగ్రీ ఇంజనీరింగ్, ఫార్మసీ, మెడిసిన్ వంటి ఉన్నత విద్య చదివిస్తే మన పిల్లలు ఉన్నత శిఖరాలకు చేరుతారని కలలు కన్నాం. కానీ నేడు ఆ కలలు ప్రైవేట్ కళాశాలల గదుల్లో, మేనేజ్‌మెంట్ల లాకర్లలో బందీ అయి ఉన్నాయి.

**నిలువు దోపిడీ**

**అడ్డగోలు నిబంధనలు** సర్టిఫికెట్ల బందీ: ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తుందనే నమ్మకంతో మేము పిల్లలను చేర్పించాం. కానీ నేడు అనేక కళాశాలలు విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను (1ఠొష్ఠ, ×ఠవతీ) అక్రమంగా ఆపి ఉంచుకుంటున్నాయి. -సర్టిఫికెట్లు లేక మన పిల్లలు ఉద్యోగాలకు వెళ్లలేక, పై చదువులకు దరఖాస్తు చేసుకోలేక, కూలీ పనులకు వెళ్తున్నారు. హాల్ టికెట్లు కూడా ఇవ్వకుండా మానసిక హింస చేస్తున్నారు. నిబంధనల ఉల్లంఘన: ఖ+జ, ౠా×జుజు, చీవీజ నిబంధనల ప్రకారం విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను ఉంచుకోవడం నేరం. అయినా యాజమాన్యాలు ఏ చట్టాన్ని లెక్క చేయడం లేదు.

నిర్ణయించిన ఫీజు కంటే అదనపు ఫీజులు వసూలు చేస్తున్నారు.

**ఫీజుల మాయాజాలం** కొన్ని కళాశాలల్లో రీయింబర్స్‌మెంట్ డబ్బులు ఖాతాల్లో పడినా, చట్ట విరుద్ధంగా మన వద్ద వసూలు చేసిన డబ్బులు తిరిగి విద్యార్థులకు ఇవ్వకుండా వేధిస్తున్నారు.

అప్పులు చేసి ఫీజులు కట్టిన తల్లిదండ్రులకు

ఆ డబ్బులు అందక వీధుల పాలవుతున్న పరిస్థితులు ఉన్నాయి.

**ప్రభుత్వ వైఖరి – ఉత్తుత్తి హెచ్చరికలు:** ప్రభుత్వం "చర్యలు తీసుకుంటాం" అని జీవోలు ఇస్తుంది తప్ప, ఏ ఒక్క కళాశాల మీద కఠినమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. 2017 నుండి పెండింగ్‌లో ఉన్న ఫీజుల విషయంలో పట్టించుకోవడం లేదు.ఫిబ్రవరి 10-11, 2026న ప్రభుత్వం ₹1,200 కోట్లు (సుమారు ₹1,198 కోట్లు) ఫీజు రీయింబర్స్‌మెంట్ & స్కాలర్‌షిప్‌ల కోసం విడుదల చేస్తున్నట్లు ప్రకటించారుఇది 2024-25 అకడమిక్ ఇయర్‌కు సంబంధించినదిలక్షల మంది విద్యార్థులకు ఊరట ఇచ్చింది. ఫాపాఫా దీనికి స్వాగతం పలికింది. 20 రోజులు గడుస్తున్నా(కాలేజీ ఖాతాలో లేదా తల్లుల ఖాతాలో) విడుదల చేయలేదు.. దాని ఊసే లేదు కానీమొత్తం పెండింగ్ మొత్తం ₹7,000 కోట్లకు పైగా ఉంది (ఎఊఎఝ ఙవవఙవఝ & ఝయ్ఫ్ప్రఆ ఙవవఙవఝ స్కీమ్‌ల కింద). ఇంకా అనేక కళాశాలలు సర్టిఫికెట్లను ఆపి ఉంచుతున్నాయి, అదనపు ఫీజులు వసూలు చేస్తున్నాయి.

2004 సంవత్సరం నుండి గత రెండు దశాబ్దాలుగా కొత్త ప్రభుత్వ కళాశాలల ఏర్పాటు నిలిచిపోవడంతో, సామాన్య విద్యార్థులు కార్పొరేట్ సంస్థల దోపిడీకి గురవుతున్నారు. ప్రభుత్వం తక్షణమే ప్రతి నియోజకవర్గంలో అత్యాధునిక వసతులతో కూడిన ప్రభుత్వ డిగ్రీ,వృత్తి విద్యా కళాశాలలను ఏర్పాటు చేయాలి. ప్రైవేట్ అనుమతులపై ఉన్న శ్రద్ధ, ప్రభుత్వ రంగంలో నాణ్యమైన విద్యను అందించడంపై చూపి పేద విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలి.

ప్రభుత్వ కళాశాలలు లేకపోవడంతో ప్రైవేట్ సంస్థలు 'విద్యా వ్యాపారం' చేస్తూ, అటానమస్, డీమ్డ్ యూనివర్సిటీల పేరుతో దోచుకుంటున్నాయి. కనీస వసతులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు లేకున్నా అక్రమంగా పలు రకాలుగా ఫీజులు లక్షల్లో వసూలు చేస్తున్నారు.

**తల్లిదండ్రులారా...**

**భయం వీడండి!**మనం కట్టిన పన్నుల నుండే ప్రభుత్వం మన పిల్లలకు చదువు చెప్పించాలి. ఇది ఎవరి భిక్ష కాదు, మన హక్కు! మన మౌనం కళాశాల యాజమాన్యాలకు పెట్టుబడిగా మారుతోంది. మన పిల్లల బంగారు భవిష్యత్తు అంధకారం కాకముందే మనం ఒక్కటవ్వాలి.ప్రశ్నించే హక్కు మనది న్యాయ పోరాటం మన బాధ్యత"మన డిమాండ్లుమిగిలిన పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను (మొత్తం ₹7,000 కోట్లు+) వెంటనే విడుదల చేయాలి.చట్ట విరుద్ధంగా ఆపి ఉంచిన విద్యార్థుల సర్టిఫికెట్లను వెంటనే అప్పగించాలి.నిబంధనలు ఉల్లంఘిస్తున్న కళాశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.విద్యార్థుల నుండి వసూలు చేసిన అదనపు ఫీజులను వడ్డీతో సహా తిరిగి చెల్లించాలి. న్యాయ పోరాటానికి సిద్ధం కండి! మీ సమస్యలను, ఫిర్యాదులను మా అసోసియేషన్ దృష్టికి తీసుకురండి. మనం కలిసి పోరాడితేనే మన పిల్లల సర్టిఫికెట్లు, భవిష్యత్తు మనకు దక్కుతాయి

# అద్భుతాలకు నిలయం ఛాయా సోమేశ్వరాలయం.

ఈ గుళ్లో ఓ మిస్టరీ దాగి ఉంది. పది శతాబ్దాల పైబడి ఎవరికీ అంతుచిక్కని రహస్యం అది. శివలింగంపై ఒక నీడ పడుతుంది. అది ఎప్పుడూ స్థిరంగానే ఉంటుంది. అది ఎక్కడి నుంచి పడుతుందో కూడా ఎవరికీ తెలియదు. గర్భగుడిలోని ఆ నిగూఢాన్ని ఇప్పుడు ఛేధించాడో ఫిజిక్స్ లెక్చరర్. నల్గొండ పట్టణానికి ఆనుకుని పానగల్ ఉంది. ఆ ఊరి చివరన ఉదయ సముద్రం. దాని ఒడ్డున పచ్చని పొలాల మధ్య ఒక పురాతన దేవాలయం.11వ శతాబ్దపు కుందూరు చోళుల కాలం నాటిది. దీని పేరే ఛాయా సోమేశ్వరాలయం. ఆ పేరులోనే ఉంది దాని మిస్టరీ. మనం ఉదయించే సూర్యునికి ఎదురుగా నిలబడితే మన నీడ ఎక్కడ పడుతుంది? మన వెనకవైపు పడుతుంది కదా. అదే మధ్యాహ్నం నిలబడితే నీడ ముందుకు పడుతుంది. ఈ గుళ్లోని శివలింగంపై పడే నీడ ఉదయం అయినా, మధ్యాహ్నం అయినా ఎప్పుడూ కదలదు. ఇంకో విషయం... ఆ నీడ ఒక స్తంభం నీడలా కనిపిస్తుంది. ఆ గుళ్లో ఎనిమిది స్తంభాలుంటాయి.కానీ ఆ నీడ ఏ స్తంభానిదో ఎవరూ చెప్పలేరు. ఎందుకంటే ఒక స్తంభం నీడ అని మనం అనుకున్నామనుకోండి. దాని నీడపడినప్పుడు దాన్ని ముట్టుకుంటే మన చేయి నీడ కూడా పడాలి కదా? అలా పడదు. అయితే ఈ నీడ మరి ఎక్కడి నుంచి పడుతోంది, రోజంతా స్థిరంగా ఎలా ఉంటోంది?ఈ విషయాలనే ప్రయోగాత్మకంగా నిరూపించాడు సూర్యాపేటకు చెందిన మనోహర్.ఎలా కనిపెట్టాడు?శేషగాని మనోహర్ గౌడ్ సూర్యాపేటలోని శ్రీ వెంకటేశ్వర పిజీ కాలేజ్లో పనిచేస్తున్నారు.ప్రస్తుతం గ్రూప్స్కి ప్రిపేర్ అవుతున్నారు. ఆరేడేళ్ల క్రితం ఒకరోజు కోడి శ్రీనివాస్ అనే స్నేహితుడు ఆయన్ని ఛాయా సోమేశ్వరాలయానికి తీసుకెళ్లాడు. అక్కడి నీడ గురించి చెప్పి 'నీకు ఫిజిక్స్ అంటే ఇష్టం కదా. నువ్వు ఎందుకు ఈ నీడ రహస్యాన్ని తెలుసుకోవడానికి ప్రయత్నించకూడదు' అని ప్రోత్సహించాడు. ఆ రోజు నుంచి ఆ మిస్టరీ మనోహర్ని వెంటాడింది. ఎలాగైనా ఆ రహస్యాన్ని ఛేధించాలని ఒంటరిగా వెళ్లి ఆ గుళ్లో ఎన్నోసార్లు కూర్చునేవాడు. అక్కడి నిర్మాణాన్ని అణువణువు పరిశీలించాడు. కొలతలు తీసుకున్నాడు. ఆ గుడికి దక్షిణం వైపు ప్రధాన ద్వారం ఉంటుంది, తూర్పు, పడమర, ఉత్తరంవైపు మూడు గర్భగుళ్లు ఉంటాయి. పడమర వైపు ఉన్న గర్భగుడిలోని శివలింగంపైనే నీడ పడుతుంది. మిగిలిన రెండు గుళ్లలో అంతా చీకటిగా ఉంటుంది. మధ్యలో నాలుగు స్తంభాలుంటాయి. ప్రధాన ద్వారం వద్ద, మూడు గర్భగుళ్ల ముందు సిమెట్రిక్ సిస్టమ్లో ఎనిమిది స్తంభాలుంటాయి. మధ్యలో నిలబడి ఏ గర్భగుడివైపు చూసినా వాటి నిర్మాణం ఒకేలా ఉంటుంది. ఇదే నమూనాలో ధర్మాకోల్తోగుళ్లను, కొవ్వొత్తులను స్తంభాలుగా ఉపయోగించి ఆలయాన్ని రూపొందించాడు మనోహర్.చీకటి గదిలో టార్చిలైటుని సూర్యునిగా ఉపయోగిస్తూ ఎన్నో ప్రయోగాలు చేశాడు. అలా ఎన్నో రాత్రులు చీకటిలో గడిపి విజయాన్ని సాధించాడు. వందల ఏళ్లుగా గర్భగుడిలో దాగి ఉన్న ఆ రహస్యాన్ని వెలుగులోకి తెచ్చాడు. యురేకా ఛాయా సోమేశ్వరాలయం కాకతీయుల కాలం నాటి నిర్మాణశైలిని కలిగి ఉంటుంది. ఆ కాలంలోనే భౌతిక శాస్త్రం ఆధారంగా కాంతిని దారిమళ్లించి ఒక నీడని గర్భగుడిలో పడేలా చేయడం చూసి ఆశ్చర్యపోయాడు మనోహర్. తను కనుగొన్న విషయాన్ని ఇలా చెప్పుకొచ్చాడు. "ఈ గుడిని పరిక్షేపణ కాంతి ఆధారంగా నిర్మించారు. మనం తెలుసుకోవాలనుకున్నది రెండు విషయాలు... ఒకటి.. నీడ ఏ స్తంభానిది?, రెండు.. ఏ దిశ నుంచి వచ్చే కాంతిది? అని. గుడి నిర్మాణం ఆధారంగా నేను చేసిన ప్రయోగాల్లో అది తేలింది. అలాగే ఆ నీడ ఒకే స్తంభానిది కాదు.. నాలుగు స్తంభాలది. కాంతి కూడా రెండు వైపుల నుంచి వస్తుంది. నీడ పడే గర్భగుడికి ఎదురుగా అంటే తూర్పు గుడి పక్కన రెండు వైపుల నుంచి కాంతి లోపలికి వస్తుంది. ఇది నాలుగు స్తంభాలకు తగిలి పరిక్షేపణం చెందుతుంది. ఆ పరివర్తనం అంతా గర్భగుడిలోని శివ లింగంపై ప్రతిఫలించేలా నిర్మాణం చేశారు. ఇక్కడ మళ్లీ రెండు అనుమానాలు. నిర్మాణం అంతా ఒకేలా ఉన్నప్పుడు, మిగిలిన రెండు గర్భగుళ్లలో కూడా నీడ పడాలి కదా? రెండోది.. సూర్యకాంతి ఆధారంగా వచ్చే నీడ అయితే కదలాలి కదా. మరి స్థిరంగా ఎందుకు ఉంటుంది? సూర్యుడు తూర్పున ఉద యించి పడమటికి కదులుతాడు. దీన్ని సన్ ట్రాక్ అంటారు.

అందుకే పడమర వైపు గుళ్లో మాత్రమే నీడ పడేలా కట్టారు. నీడపడే గుడి పక్కన కాంతి వచ్చే ప్రదేశంలో విగ్రహాలు పెట్టి అడ్డువేశారు. అందుకే తూర్పు గర్భగుడిలో నీడ పడదు. అలాగే ఉత్తరం వైపు గుళ్లో పడకుండా దక్షిణం వైపు ఖాళీగా వదిలేశారు. అటువైపు కూడా కట్టి ఉంటే ఉత్తరం గుళ్లో కూడా నీడపడేది.వాహ్! ఆ కాలంలోనే భౌతికశాస్త్రం ఆధారంగా అద్భుతమైన కట్టడాన్ని నిర్మించిన కుందూరు చోళులకు హ్యాట్సాఫ్. ఇలాంటి కట్టడం ఇప్పుడు శిథిలావస్థలో ఉండడం బాధాకరం.ఇలాంటి అద్భుత కట్టడాలు మన రాష్ట్రంలో ఇంకా ఎన్నో ఉన్నాయి. వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత పురావస్తు శాఖకు ఉంది.ఇది వివిధ బ్లాగులలో... దినపత్రికలో... ఫేస్ బుక్ లో సేకరించిన సమాచారం...నేను స్వంతంగా సృష్టించినది కాదుఈ పరిశోధనకు సంబంధించిన సమాచారాన్ని టివి-9 లో కూడా ప్రసారం చేయడం జరిగింది..అత్యద్భుత కళాసంపదకు నిలయమీ ఆలయం.. నేషనల్ హైవే కు కేవలం పదిహేను కి.మీ. దూరంలో నల్గొండకు ముందుగానే దర్శనమిస్తుందీ ఆలయం... నార్కెట్ పల్లి నుండి నల్గొండకు వెళ్ళే మధ్య దారిలో ఉంటుంది...

# ములుగు జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి.

ములుగు జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టులను ప్రాధాన్యతగా తీసుకుని వేగంగా పూర్తి చేస్తామని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క, వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. భూ సేకరణకు సంబంధించి 15 రోజుల్లో అంచనాలు, ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నష్టపరిహారం వెంటనే చెల్లించి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. సచివాలయంలో ములుగు జిల్లా పరిధిలోని ఇరిగేషన్ ప్రాజెక్టులపై బుధవారం నాడు మంత్రులు సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ములుగు కలెక్టర్ టీఎస్ దివాకర్ తో పాటు, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు, ములుగు జిల్లా ఇరిగేషన్ అధికారులు హాజరయ్యారు. ములుగు జిల్లాలో సాగునీటి పనుల పురోగతి, పెండింగ్ అంశాలు,భూ సేకరణ సమస్యలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ములుగు నియోజకవర్గ పరిధిలో 1,10,632 ఎకరాల ఆయకట్టు లక్ష్యంగా సాగునీటి ప్రాజెక్టులు అమలులో ఉన్నాయని అధికారులు వివరించారు. దేవాదుల, ఎస్సారెస్పీ స్టేజ్×, రామప్ప పాకాల లిఫ్ట్ ఇరిగేషన్, సమ్మక్క సారాలమ్మ ప్రాజెక్టు, పోట్లాపూర్ ఎత్తిపోతల, పాలెం వాగు ప్రాజెక్టు, మోడి కుంట వాగు, ఫ్లడ్ బ్యాంకులు తదితర పనుల స్థితిగతులపై మంత్రులు సమీక్షించారు. ములుగు జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టులను ప్రాధాన్యతగా తీసుకుని వేగంగా పూర్తి చేస్తామని మంత్రులు స్పష్టం చేశారు. భూ సేకరణకు సంబంధించి పక్షం రోజుల్లో అంచనాలు, ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.భూ సేకరణ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం వెంటనే చెల్లించి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. అవసరమైన అనుమతులు త్వరితగతిన మంజూరు చేస్తామని, అన్ని ప్రక్రియలు పూర్తైతే పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.భూములు కోల్పోయే రైతులకు అమోదయోగ్యమైన మంచి ప్యాకేజీ అందించి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. స్వయంగా మంత్రులే రైతుల వద్దకు వెళ్లి భూ సేకరణ ప్రక్రియ చేపడతామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం భూ సేకరణ, పరిహారం అంశాల్లో మొండిగా వ్యవహరించిందని విమర్శిస్తూ, తమ ప్రభుత్వం రైతుల పక్షపాత ప్రభుత్వం అని పేర్కొన్నారు.రామప్ప లక్నవరం ఇంటర్ లింకింగ్ పనులకు అదనపు నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం, ఇరిగేషన్ శాఖలు సమన్వయంతో పనిచేసి ములుగు రైతులకు త్వరితగతిన సాగునీరు అందించాలని ఆదేశించారు. దేవాదుల ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణపై 15 రోజుల్లో మరోసారి ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.సమ్మక్క సారాలమ్మ ప్రాజెక్టు విషయంలో ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం అభ్యంతరాలు వ్యక్తం చేస్తోందని, అక్కడ ముంపు బాధితులకు తగిన పరిహారం చెల్లించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

పెండింగ్ పనుల జాప్యంపై కాంట్రాక్టర్లపై మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పనుల కొనసాగింపులో ఇబ్బందులు ఉంటే వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ములుగు జిల్లాలో సాగునీటి రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రులు స్పష్టం చేశారుములుగు రెండో పంటకూ సాగు నీరు అందించడమే ప్రధాన లక్ష్యం-మంత్రి సీతక్క.అనంతరం మంత్రి సీతక్క తన ఛాంబర్‌లో ములుగు పరిధిలో కొనసాగుతున్న ఇరిగేషన్ ప్రాజెక్టుల పనుల వేగవంతంపై అధికారులతో సమీక్ష నిర్వహించి అవసరమైన దిశానిర్దేశం చేశారు.

సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై ప్రతి వారం నివేదిక సమర్పించాలని ఆమె ఆదేశించారు.గత పాలకుల నిర్లక్ష్యంతో ములుగు తలాపున గోదావరి ప్రవహిస్తున్నప్పటికీ, ఆ నీటిని వినియోగించుకోలేని పరిస్థితి ఏర్పడిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ములుగు జిల్లాలో రెండో పంటకు సాగునీరు అందించడమే లక్ష్యంగా అధికారులు కృషి చేయాలని స్పష్టం చేశారు.ప్రతి వాగులో ఏడాది పొడవునా నీరు నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట చెక్‌డ్యామ్‌లు నిర్మించి సాగు , తాగునీటి అవసరాలు తీర్చాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ములుగు రైతులకు సాగునీరు అందించలేకపోతే భవిష్యత్తులో మరింత కష్టతరమవుతుందని పేర్కొంటూ, ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన సాగునీటి పనులను సమయానికి పూర్తి చేసి ములుగును సస్యశ్యామలం చేస్తామని మంత్రి సీతక్క ప్రకటించారు.

## ఇరాన్ రహస్య భూగర్భ అణు ప్రాజెక్ట్ ధ్వంసం

ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు మరింత తీవ్రతరం చేసింది. ఈ క్రమంలోనే ఇరాన్ రహస్య భూగర్భ అణుప్రాజెక్టును తమ దళాలు ధ్వంసం చేసినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళం ప్రకటించింది. టెహ్రాన్ సరిహద్దుల్లోని మింజాదెహైలో రహస్యంగా ఏర్పాటుచేసిన న్యూక్లియర్ కేంద్రం కాంపౌండ్‌పై దాడి చేసినట్లు ఐడీఎఫ్ అధికార ప్రతినిధి డెఫ్రిన్ తెలిపారు. ఈ కేంద్రంలో శాస్త్రవేత్తలు రహస్యంగా పనిచేస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. 2025లో అమెరికా దాడుల తర్వాత ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని ఇక్కడికి మళ్లించినట్లు పేర్కొన్నారు. గతేడాది జూన్‌లో తాము ఇరాన్‌పై 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో 12 రోజుల పాటు దాడులు చేసిన విషయాన్ని డెఫ్రిన్ ప్రస్తావించారు. ఆ సమయంలో వాడిన మందుగుండు సామగ్రి కంటే ఎక్కువ పేలుడు పదార్థాలను ఈ నాలుగు రోజుల్లో ఇరాన్‌పై ప్రయోగించినట్లు తెలిపారు. గతంలో తాము ఇరాన్ అణుస్థావరాలను ధ్వంసం చేసినప్పటికీ ఆ దేశం అణు కార్యకలాపాలను ఆపకుండా.. అణ్వాయుధాలను అభివృద్ధి చేస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. వాటిని టెహ్రాన్ శివార్లలోని రహస్య భూగర్భ స్థావరంలో భద్రపరిచిందని తమకు కచ్చితమైన సమాచారం రావడంతో ఆ ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకున్నామన్నారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో ఇరాన్‌కు చెందిన 300 క్షిపణి లాంచర్‌లను తాకాయని ఐడీఎఫ్ అధికార ప్రతినిధి వెల్లడించారు. ఆ దేశంలోని బాలిస్టిక్ క్షిపణి శ్రేణులు, వైమానిక రక్షణ వ్యవస్థలపై తమ వైమానిక దళాలు దాడులు కొనసాగిస్తున్నాయన్నారు. ఇజ్రాయెల్ చేపట్టిన తాజా దాడులకు సంబంధించిన దృశ్యాలను ఐడీఎఫ్ సోషల్ మీడియాలో షేర్ చేసింది.

# మోడీ పర్యటనలకు దాడులకు లింకేంటి

### యుంద్ధం అన్నది మా ప్రణాళికలో భాగం

### విమర్శలకు దీటుగా స్పందించిన ఇజ్రాయిల్

ఇరాన్ – ఇజ్రాయెల్ దేశాల మధ్య గత ఐదు రోజుల నుంచి యుద్ధం నడుస్తోంది. ఫిబ్రవరి 28వ తేదీన ఇజ్రాయెల్, అమెరికా దళాలు సంయుక్తంగా ఇరాన్‌పై బాంబు దాడులు చేశాయి. ఇరాన్ నాయకులే లక్ష్యంగా టెహ్రాన్‌లోని 30 చోట్ల బాంబు దాడులు జరిగాయి. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ, ఆయన భార్య, కూతురు, అల్లుడు, మనవడు ప్రాణాలు కోల్పోయారు. శనివారం జరిగిన దాడుల్లో ఖమేనీ చనిపోగా.. మరుసటి రోజు ఈ విషయాన్ని ఇరాన్ అధికారికంగా ప్రకటించింది. ఇజ్రాయెల్, అమెరికాలపై ప్రతి దాడులకు దిగింది. ఖమేనీ మృతి చెందినా ప్రధాని మోడీ స్పందించడం లేదని, ఖండించడం లేదని విపక్ష పార్టీలు నిలదీస్తున్నాయి. మోడీ తీరువల్ల భారత్ పరువు పోయిందని గగ్గోలు పెడుతున్నాయి. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేయడానికి రెండు రోజుల ముందు భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్‌లో పర్యటించారు. ఫిబ్రవరి 25, 26 తేదీల్లో రెండు రోజుల పాటు మోదీ పర్యటన సాగింది. మోదీ పర్యటన ముగిసిన సరిగ్గా రెండు రోజులకు.. ఫిబ్రవరి 28వ తేదీన ఇజ్రాయెల్.. ఇరాన్‌పై దాడి చేసింది. ఈ విషయం ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సోషల్ మీడియాలో పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌లో ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజర్ ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న చర్చ, సోషల్ మీడియా ప్రచారాలపై స్పందించారు. రూవెన్ అజర్ మాట్లాడుతూ.. 'అదొక ఆపరేషనల్ అవకాశం మాత్రమే. ప్రధాని మోదీ వెళ్లిపోయిన తర్వాత ఆ అవకాశం వచ్చింది. మోదీ పర్యటన సందర్భంగా ఆయనతో దేశాభివృద్ధి గురించి మాత్రమే మాట్లాడాము. ఈ విషయం గురించి ఆయనతో చర్చించలేదు. దాడులు చేస్తామని ఆ సమయానికి మాకు కూడా తెలీదు. మోదీ వెళ్లిపోయిన తర్వాత ఇరాన్‌పై దాడి చేయాలా? వద్దా? అన్నదానిపై నిర్ణయం తీసుకోవడానికి రెండు రోజుల సమయం పట్టింది. ఇరాన్‌పై దాడులకు ఫిబ్రవరి 28వ తేదీ ఉదయం సెక్యూరిటీ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆ తర్వాతే దాడులు జరిపాము. దాడులకు చాలా కాలం ముందునుంచే మేము అమెరికాతో సంప్రదింపులు జరుపుతూ ఉన్నాము. సరైన సమయం కోసం ఎదురు చూస్తూ ఉన్నామని చెప్పుకొచ్చారు. మోడీ పర్యటనలో యుద్ధం గురించి ఎందుకు మాట్లాడుతామని అన్నారు.

## హిందూ పండగలంటే చిన్న చూపెందుకు సిఎం రేవంత్‌ను ప్రశ్నించిన రాజాసింగ్

హిందు పండుగలు, ముస్లింల పండుగల మధ్య తెలంగాణ ప్రభుత్వం తేడాలు ఎందుకు చూపిస్తోందని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రశ్నించారు. అలాగే హిందూ పండగలపై చిన్నచూపెందుకని అన్నారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ముస్లింలకు ఇఫ్తార్ ఇచ్చినట్లుగానే హిందువుల కోసం ప్రత్యేక వేడుకలు చేసేలా కాంగ్రెస్ సర్కార్ ప్రకటన చేసేలా చూడాలని కోరారు. రంజాన్ కోసం ఇఫ్తార్ మాదిరిగా హిందువుల కోసం నవరాత్రి వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. ముస్లింల ఓట్ల కోసం ఇఫ్తార్ వేడుకలను చేసే నేతలకు హిందువుల ఓట్లు అవసరం లేదా అని ప్రశ్నించారు. ముస్లింల ఓట్ల గురించి టోపీ పెట్టుకొనే రాజకీయ పార్టీలకు హిందువులు బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే రాజాసింగ్ సూచించారు.

## ఆస్తులను కూడా వదిలేట్టుగా లేరు

### తన పొలం సర్వేకు నోటీసులపై మండిపడ్డ అంబటి

కూటమి ప్రభుత్వం తనపై, తన కుటుంబంపై చేసిన పాశవికమైన దాడి అందరూ చూశారని మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత అంబటి రాంబాబు పేర్కొన్నారు. తనపై దాడి చేసిన వారు మినహా.. రాష్ట్ర ప్రజలు దీనిని దారుణమైన సంఘటనగా పరిగణించారని చెప్పుకొచ్చారు. తన ఆస్తులపై కూడా దాడి చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తనకు సత్తెనపల్లిలో 22 ఎకరాల పొలం ఉందని.. ఆ పొలానికి కూడా సర్వే పేరుతో నోటీసులు ఇచ్చారని ప్రస్తావించారు. బుధవారం గుంటూరులో మీడియాతో అంబటి రాంబాబు మాట్లాడారు. తన పొలాన్ని సర్వే చేయాలని ఎమ్మార్వో కార్యాలయం నుంచి తనకు నోటీసులు ఇచ్చారని చెప్పుకొచ్చారు. రీజినల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ తనిఖీ చేయమని చెప్పారని వారు తనకు చెప్పారన్నారు. తన పొలంలో స్విమ్మింగ్ పూల్, గెస్ట్ హౌస్ ఉందని.. సర్వే చేయాలని అధికారులు చెబుతున్నారని అన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లకు పని ఏమి లేదా అని ప్రశ్నించారు. వారు తన ఆస్తుల మీద పడ్డారని... తాను లీగల్‌గా కొనుకున్న స్థలం అదని చెప్పుకొచ్చారు. తాను వేరే వారి నుంచి పొలం కొనుక్కునే ముందే అందులో చిన్న బావి, పెంకుటిల్లు ఉన్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వానికి అధికారం శాశ్వతం కాదన్నారు. తన దగ్గర దాపరికాలు ఏమి ఉండవుని.. చంద్రబాబు, లోకేశ్ తన పొలం చూస్తాను అంటే రావాలని అన్నారు. తనను బయపెట్టాలని వారు అనుకుంటున్నారని.. రేపు గుంటూరులో తమ ఇంటికి కూడా నోటీసులు ఇస్తారేమోనని అంబటి రాంబాబు పేర్కొన్నారు.

## ఏపీ అసైన్డ్ భూముల సవరణ బిల్లు-2026

ఏపీ శాసనసభ ఆమోదించిన రెండు కీలక బిల్లులకు శాసన మండలి ఆమోదం తెలిపింది. ఏపీ అసైన్డ్ భూముల సవరణ బిల్లు-2026 , ఏపీ గ్రామ వార్డు సచివాలయాల సవరణ బిల్లు 2026కు శాసనమండలిలో ఆమోదం లభించింది. ఈ సందర్భంగా అసైన్డ్ భూముల చట్ట సవరణ బిల్లుపై మంత్రి అనగాని సత్యప్రసాద్ సభలో మాట్లాడారు. అసైన్డ్ భూముల చట్ట సవరణకు శాసన మండలి ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. గత గురువారం శాసనసభలోనూ ఈ బిల్లుకు ఆమోదం లభించిందన్నారు. ఈ చట్ట సవరణ ద్వారా అసైన్డ్ భూములను క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు లీజు ద్వారా కేటాయించే అవకాశం ఉంటుందని మంత్రి వివరించారు. ఎకరాకు ఏడాదికి రూ.31 వేలు లీజు రేటు నిర్ణయించారని.. ప్రతి రెండేళ్లకు 5 శాతం వరకు లీజు మొత్తం పెంచే విధంగా సవరణ చేసినట్లు తెలిపారు. అసైనీ దారులకు ఈ లీజు ద్వారా నికరమైన ఆదాయం లభిస్తుందన్నారు. బంజరు భూములు, చౌడు భూములుగా ఉన్న అసైన్డ్ భూములకు స్థిరమైన ఆదాయం వస్తుందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు క్లీన్ ఎనర్జీ చాలా కీలకమని మంత్రి చెప్పారు. క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటుకు కొన్ని చోట్ల అసైన్డ్ భూములు అవసరమవుతాయని అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. అసైనీదారుల పూర్తి అనుమతితోనే లీజుకు తీసుకుంటామని వెల్లడించారు. ట్రై-పార్టీ అగ్రిమెంట్ ద్వారా వారికి పూర్తి స్థాయి రక్షణ కల్పిస్తామని అన్నారు. ఈ చట్ట సవరణతో రూ.10 లక్షల కోట్ల విలువైన క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటుకు అవకాశం ఉంటుందని.. తద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 7.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు వస్తాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com